

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం  fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-1-2025 శనివారం సంపుటి: 30 సంచిక: 357 పేజీలు: 8+16 వెల: 6.50


**అమెరికాలో 500 మంది అక్రమ వలసదారుల అరెస్టు**

**అక్కడ.. సంతల్లో అద్దెకు మహిళలు** 5

# 'మూసీ'కి రూ. 10వేల కోట్లు




శుక్రవారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమైన సిఎం రేవంత్, డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి పొంగులేటి

## కేటాయించాలని కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కోరిన సిఎం రేవంత్ రెడ్డి

### పిఎంఎవై కింద 20 లక్షల ఇళ్లు మంజూరు చేయండి

### మెట్రో రెండో దశను జాయింట్‌గా చేపట్టాలి

### హైదరాబాద్-వరంగల్ డ్రైనేజి స్కీంలకు నిధులివ్వండి: ఖట్టర్‌కు సిఎం రేవంత్ వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో 8 శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని కేంద్ర మంత్రికి సిఎం తెలియజేశారు. పిఎంఎవై (యూ)... పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖలపై కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. పిఎంఎవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని... ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్ -2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్‌కు సిఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఇందులో కారిడార్-4: నాగోల్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజిబిఎస్ చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్ పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్ -8: ఎల్‌బినగర్ హయత్‌నగర్ (7.1 కి.మీ), కారిడార్-9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని తెలిపారు. ఇందులో మొదటి అయిదు కారిడార్లకు సంబంధించి (76.4 కి.మీ.) డిపిఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి దృష్టికి సిఎం తెలియజేశారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డిపిఆర్లు ఆమోదించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త భాగస్వామ్యం (జెవి) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు.

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూత నివ్వాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55కి.మీ.(మొత్తంగా 110కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. >>2



## మూడేళ్లు ఒకే ఫీజులుండాలి

### ఫీజుల కట్టడికి చట్టబద్ధ కమిషన్

### ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో తెలంగాణ విద్యా కమిషన్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణలో మోయలేకపోతున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ ఫీజులపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో.. తెలంగాణ విద్యా కమిషన్ ఫీజుల నియంత్రణపై ప్రభుత్వానికి తన నివేదికను సమర్పించింది. రాష్ట్రంలో ఫీజుల నియంత్రణకు చట్టబద్ధమైన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని.. అలాగే కనీసం మూడేళ్లపాటు ఒకేరకమైన ట్యూషన్ ఫీజును అమలు చేసేలా చూడాలని విద్యా కమిషన్ ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. విద్యా కమిషన్ రూపొందించిన ప్రతిపాదనలను శుక్రవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాకు సమర్పించారు. విద్యా కమిషన్ ఛైర్మన్‌తో పాటు సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వే >>2



రిపబ్లిక్‌డే వేడుకల కోసం పోలీసులు జరిపిన రిహార్సల్‌ను సిమ్లాలో అద్దంలో బంధించిన దృశ్యం. దేశంలోని అన్ని ప్రాంతాలలో శుక్రవారం ఇటువంటి రిహార్సల్స్ ముమ్మరంగా జరిగాయి. రేపటి గణతంత్ర దినోత్సవాలకు అన్ని రాష్ట్రాలలో రంగం సిద్ధమైంది.



శుక్రవారం నాగ్‌పూర్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు దృశ్యం

## ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

### 8 మంది మృతి, మరో ఏడుగురురికి గాయాలు

**ముంబయి, జనవరి 24:** మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఉన్న ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు మృతిచెందగా మరో ఏడుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. మహారాష్ట్రలోని భండారా జిల్లాలో ఈ ఫ్యాక్టరీ ఉంది. సంఘటన తర్వాత కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఈ ప్రమాదం సమాచారం వెల్లడించారు. పేలుడు శబ్దం సుమారు ఐదు కిలోమీటర్ల వరకూ >>2

## కోటి ఇళ్లు నిర్మిస్తాం

### ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు..

### కరీంనగర్ డంప్ యార్డ్ తొలగిస్తాం

### దేశంలోనే సుసంపన్నమైన రాష్ట్రం తెలంగాణ

### కరీంనగర్‌లో కేంద్రమంత్రి ఖట్టర్



శుక్రవారం కరీంనగర్ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి ఖట్టర్

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** దేశంలోనే సుసంపన్నమైన రాష్ట్రం తెలంగాణ అని కేంద్ర పట్టణాభివృద్ధి, విద్యుత్,గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు.. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించ బోతున్నామని అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లాకేంద్రంలో ఆయన పర్యటించారు. వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఆయన ప్రారంభించి, అనంతరం కరీంనగర్ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.. నా ప్రియతమ కరీంనగర్ పౌరులారా నమస్తే...అంటూ తెలుగులో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మొదట ప్రసంగాన్ని ప్రారంభించారు. నా చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే అవకాశం కల్పించినందుకు బండి సంజయ్‌కు ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ఎన్నో పోరాటాలకు.. నిత్య చైతన్యాలకు.. ఎందరో త్యాగాలకు పురిటి గడ్డ ఈ కరీంనగర్ నేల అని తెలిపారు. పవిత్రమైన గోదావరి ప్రవహించే నేల ఉన్న కరీంనగర్ అని అన్నారు. పవిత్రమైన ఆలయాలున్న ఆధ్యాత్మికమైన భూమి కరీంనగర్ అని తెలిపారు. గొప్ప సంస్కృతి, చరిత్ర కలిగిన జిల్లా, దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ ఉమ్మడిజిల్లాలోనే ఉండటం గొప్ప విషయమన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటాకంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.

**కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తామన్నారు..**

అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందన్నారు. విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ భూమి యొక్క ధైర్యవంతుల పుత్రుల సహకారం ప్రశంసనీయమన్నారు. కరీంనగర్ అంటేనే ధైర్యం పరాక్రమం అన్నారు. ఈ మట్టిలో ఏముందో నాకు తెలియదు కానీ సాధారణంగా ప్రజలు చాలా ఉత్సాహంగా ఉంటారన్నారు. చాలా నిర్మాణాత్మకమైన, అర్థవంతమైన ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కరీంనగర్‌కు చెందిన ఎంపి బండి సంజయ్ కుమార్‌ను అభినందిస్తున్నానని అన్నారు. కరీంనగర్‌కు చాలా ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయని నేను విన్నాను, పవిత్రమైన గోదావరి నది ప్రవహించే నేల ఇది, ఈ భూమి సారవంతమైన పొలాలకు నిలయమన్నారు. ఆధ్యాత్మిక భూమి ఇక్కడ ఉందన్నారు. ఈ భూమి యొక్క సంస్కృతి వారసత్వంపట్ల దేశం గర్విస్తుందన్నారు. నేను హర్యానా ముఖ్యమంత్రిగా ఉన్న గత దశాబ్దంలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ బంధనంలో ముడిపడిఉన్నామన్నారు.

కురుక్షేత్రంలోని కర్మభూమి నుండి వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న పవిత్ర భూమికి రావడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్‌లోని ఐదు డివిజన్లలో శుక్రవారం నుండి 2,660 ఇళ్లల్లో 24 గంటల >>2

## నీటెదగాలో నిలువునా ముంచిన బిఆర్‌ఎస్

### గోదావరి నుంచి బనకచర్లకు ఒక్కచుక్క పారలేదు..

### నాసిరకం కాళేశ్వరంతో పెరిగిపోయిన అప్పులు

### కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సిఆర్ పాటిల్‌కు మంత్రి ఉత్తమ్ లేఖలు

**హైదరాబాద్, జనవరి24 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగిన కాలం కంటే ఎక్కువ భారత రాష్ట్ర సమితి పాలనలోనే నీటిపారుదల రంగంలో తెలంగాణ దగాపడ్డదని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. బిఆర్ అంబెద్కర్ సచివాలయంలో శుక్రవారం రాత్రి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 80వేల కోట్ల అప్పులు తెచ్చి నాసిరకం మెటిరియల్‌తో కాళేశ్వరం ప్రాజెక్టునునిర్మించి, వారిహయాంలో శిథిలం అవడానికి కారణమైనరాని, మరోవైపు కృష్ణాజలాలలో 512 టిఎంసిలు అవశేష ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసి 299టిఎంసిల నీటివాటాను ఒప్పొకొని తెలంగాణ ప్రజలకు అన్యాయం చేశారని దుయ్యబట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు శిథిలమైనందుకు కనీసం తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకుండా అవాస్తవాలతో ప్రజలను ఇంకా తప్పుదారి పట్టించాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గోదావరి నుంచి ఒక్క చుక్క కూడా బనకచర్లకు



శుక్రవారం మీడియాతో మంత్ర ఉత్తమ్

పోలేదని మాజీమంత్రి హరీష్‌రావు 200 టిఎంసిల నీరు తరలించుకుపోయినట్లు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. నిజానికి కృష్ణాజలాలలో అత్యధిక భాగం 70శాతం తెలంగాణ >>2

## రాజకీయాల నుంచి తప్పుకొంటున్నా..

### ఎపి ఎంపి విజయసాయి రెడ్డి సంచలన నిర్ణయం

### రాజ్యసభకు నేడు రాజీనామా



**విశాఖపట్నం, జనవరి 24, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు విజయసాయి రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఆయన రాజకీ యాలనుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అంతేకాకుండా తన రాజ్యసభ సభ్యత్వానికి ఈ నెల 25వ తేదీ న రాజీనామా చేస్తున్నట్టు కూడా ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విధులుచేశారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్దదిక్కుగా నిలిచిన విజయసాయిరెడ్డి అకస్మాత్తుగా రాజకీయాల నుంచి తప్పుకోవడం ఆ పార్టీ నేతలకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. తాను ఏ రాజకీయపార్టీలోను చేరడంలేదు. వేరే పదవులో, ప్రయోజనాలో లేక డబ్బులో ఆశించి రాజీనామా చేరడంలేదని వివరించారు. ఇది తనవ్యక్తిగత నిర్ణయమని చెప్పారు. ఈ నిర్ణయం వెనుక >>2

## రేవంత్‌కు మాటలెక్కువ, పని తక్కువ

### గ్రామ సభల్లో నాయకులను నిలదీస్తున్న ప్రజలు: కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 24, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డైలాగ్‌లు కొట్టడం వచ్చుని పని చేయడం రాదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. మున్సిపల్ పాలకవర్గాల పదవికాలం ముగియనుండడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవనంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులను కెటిఆర్ ఘనంగా సన్మానించారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ డైలాగ్‌లు చాల చెప్పొచ్చుని ప్రభుత్వాన్ని నడపడం అంటే ఎంత కష్టమో మోసే వాడికి తెలుస్తుందన్నారు. రేవంత్ రెడ్డికి ఎంతసేపు కేసులు పెట్టడం, జైలుకు ఎలా పంపాలో చూస్తున్నాడని విమర్శించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందని సమస్యలపై ప్రజలు నిలదీస్తున్నారని తెలిపారు. గ్రామ సభలకు మంత్రులు హాజరైతే ప్రజలు తరిమికొట్టే పరిస్థితి కనిపిస్తుందని తెలిపారు.

పల్లెలు...పట్టణాలు అని తేడా లేకుండ కెసిఆర్ ఆద్వర్యంలో అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి చూపించామని కెటిఆర్ తెలిపారు. గతంలో బల్దియా అంటే ఏంపనులు కావనే భావన ప్రజల్లో ఉండేదని తెలంగాణ వచ్చినంక కెసిఆర్ నాయకత్వంలో ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. నిధులు సమకూర్చి మున్సిపాలిటీలను అభివృద్ధి చేయడంతో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అనేక అవార్డులను ఇచ్చిందన్నారు. మూడు శాతం తక్కువ కంటే జనాభా ఉన్న తెలంగాణకు 30 శాతం అవార్డులు రావడమే నిదర్శమని తెలిపారు.



అందరి సమిష్టి కృషితోనే అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టామని తెలిపారు. 2014 కంటే ముందు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల పరిస్థితి ఎలా ఉందో..ఆ తరువాత 2023 వరకు ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. తమ పరిపాలనలో తాము సంకుచిత రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు.

## రైతు భరోసా రేపే విడుదల

### రూ.8,900 కోట్లు అంచనా

### 1.40 కోట్ల ఎకరాలకు పెట్టుబడి సాయం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** రైతు భరోసా పథకం అమలుకు ముహూర్తం దగ్గర పడింది. రేవంత్ సర్కార్ ఈ నెల 26 ముహూర్తం ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎకరాకు రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం ఆదివారం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. రైతు భరోసా అమలు నిమిత్తం 8,900 కోట్ల రూపాయల మేర నిధులు అవసరం అవుతాయని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. ఈ మేరకు అవసరమైన నిధులను సిద్ధం చేసింది. దీని నిమిత్తం వర్షా కాలంలో సాగైన భూమి వివరాలను వ్యవసాయ శాఖ నుంచి ఇప్పటికే ప్రభుత్వం తెప్పించుకుంది. దాదాపు 1.49 కోట్ల ఎకరాల్లో పంటలు సాగైనట్లుగా వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదికను అందజేశారు. ఆ శాఖ గణాంకాలను ప్రామాణికంగా తీసుకుని రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేయాలని భావించిన అందుకు అవసరమైన నిధులను సిద్ధం చేసింది. అయితే, సాగుకు యోగ్యమైన భూమి కూడా ఇంతకు మించి ఉండే అవకాశం లేదని అంచనా వేసిన ప్రభుత్వం 1.40 కోట్ల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చేందుకు సన్నద్ధమవుతోంది. దాదాపు 3 లక్షల ఎకరాలకు >>2

## ఆర్థిక ఆరోగ్యంలో తెలంగాణ 8వ స్థానం

### నీతి ఆయోగ్ నివేదిక

**విజయవాడ,జనవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా వెనుకబడిందని, ఆరోగ్యం అత్యంత దయనీయంగా ఉందని నీతి ఆయోగ్ పేర్కొంది. ఈ మేరకు 2022- 23 ఆర్థిక ఆరోగ్య డేటాను నీతి ఆయోగ్ విడుదల చేసింది. 2022- 23 ఆర్థిక ఏడాదిలో 17వ స్థానంలో నిలిచినట్లు డేటాలో నీతి ఆయోగ్ పేర్కొంది. ఆ ఏడాది ఆర్థిక ఆరోగ్యంలో ఒడిశా అద్భుతంగా ఉందని, తర్వాత స్థానంలో ఛత్తీస్‌గఢ్ ఉండగా...8వస్థానంలో తెలంగాణ నిలిచిందని చెప్పింది. ఆంధ్రప్రదేశ్ కంటే పంజాబ్ మినహా... మిగిలిన అన్ని రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య స్థితి బావుందని నివేదికలో నీతి ఆయోగ్ పొందుపరిచింది. నీతి ఆయోగ్ నివేదికను 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగడియా విడుదల చేశారు.

## ప్రభుత్వ ఉదాసీనతవల్లే మేడిగడ్డ కుంగుబాటు

### 2019లోనే డ్యామేజిని గుర్తించాం

### పిసి ఘోష్ ముందు ఎల్ అండ్ టి ప్రతినిధుల వాంగ్మూలం

### డామ్ నిర్మాణంలో లోపాలు ఉన్నట్లు వెల్లడి

**హైదరాబాద్,జనవరి 24,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఉదాసీనత కారణంగానే మేడిగడ్డ కుంగుబాటు జరిగిందని డిజైన్‌లో లోపాలు లేవని ఎల్‌అండ్‌టి ప్రతినిధులు పిసిఘోష్ ముందు శుక్రవారం వాగ్మూలం ఇచ్చారు. మేడిగడ్డ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయడానికి మూడువేల మంది కార్మికులను ఉపయోగించాల్సిన ప్రాజెక్టు ఏరియాలో సుమారు ఆరువేల మందిని ఉపయోగించామని వేగంగా నాణ్యతా ప్రమాణాలకు ఏలాంటి తిలోదకాలు ఇవ్వకుండా నిర్మించామని కేవలం ఆపరేషన్ అండ్‌మేంటనెన్స్ లోపం, వర్షాకాలం ఆరంభంలో బ్యారేజి ఖాళీ చేయకపోవడం, దీనికి తగ్గట్లు అత్యధిక వరదలు రావడంవల్ల బ్యారేజి దెబ్బతిన్నదని ఎల్ అండ్ టి ప్రతినిధులు తెలిపారు. కాఫర్ డ్యామ్‌కి సంబంధించి ఎలాంటి అనదపుడబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఆనకట్ట పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా ఇచ్చారని.. డిఫెక్ట్ లయబిలిటీ గడువు కూడా పూర్తి అయ్యిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు తెలిపారు కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలపై శుక్రవారం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో పిసిఘోష్ కమీషన్ చేపట్టిన బహిరంగ విచారణకు ఎల్ అండ్ టీ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ రాజు, టన్నెల్స్ వైస్‌చైర్మన్ హెడ్ సురేష్, సంస్థ మాజీ డిజిఎం రజినీష్ హాజరయ్యారు. విచారణకు హాజరైన ఎల్ అండ్ టీ ప్రతినిధులు మేడిగడ్డ డిజైన్ >>2



## అలకనంద ఆస్పత్రి సీజ్ యజమాని అరెస్టు

### కిడ్నీ రాకెట్ కేసుపై మంత్రి దామోదర సమీక్ష

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని అలకనంద హాస్పిటల్‌లో జరిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ వ్యవహారంపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డాక్టర్ల కమిటీ ఇచ్చిన ప్రిలిమినరీ రిపోర్ట్‌ను మంత్రి పరిశీలించారు. అలకనంద హాస్పిటల్‌లో ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా సర్జరీలు జరిగాయని అధికారులు మంత్రికి వివరించారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వ్యక్తులకు ఈ >>2



రిపబ్లిక్‌డే వేడుకల కోసం శుక్రవారం బెంగళూరులో విద్యార్థులు త్రివర్ణపతాకాలతో జరిపిన ప్రదర్శన

# 'మూసీ'కి రూ. 10 వేల కోట్లు

>> ఇందుకోసం రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సిఎస్ఎంపి) తయారు చేశామని కేంద్ర మంత్రికి సిఎం వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను నోటిఫై చేసిందని కేంద్ర మంత్రికి సిఎం తెలియజేశారు. వరంగల్ నగరంలో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యుజిడి) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు.

**పిఎం కుసుమ్ కింద లక్ష సోలార్ పంపులు కేటాయించండి**

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులకు నిరంతరం సాగు నీరు అందించేందుకు వీలుగా పిఎం కుసుమ్ కింద లక్ష సోలార్ పంపులు కేటాయించాలని సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రానికి కుసుమ్ సిఎఫ్ఏ కాంపోనెంట్ కింద 2,500 మెగావాట్లను కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. విద్యుత్ సరఫరా, నెట్‌వర్క్ బలోపేతానికి రూ.488 కోట్ల అంచనా వ్యయంతో 9 ప్రాజెక్టు నివేదికలను కేంద్రానికి సమర్పించామని, వాటిని వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం, డిప్యూటీ సిఎం కోరారు. రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టర్ స్కీం (ఆర్‌డిఎస్ఎస్)లో తెలంగాణ డిస్కమ్‌లను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పిఎఫ్‌సి), గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్ఈసి) ఇచ్చిన రుణాలకు సంబంధించిన వడ్డీ రేట్లను తగ్గించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కొత్త పునరుత్పత్తి విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి రెండు సంవత్సరాలు పైగా సమయం పడుతుందని.. అందువల్ల ఆర్‌పిఓ లక్ష్యాలను చేరుకోలేకపోయినందుకు విధించే జరిమానాలు మాఫీ చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పునరుత్పత్తి విద్యుత్ నిర్వహణ కేంద్రాల అప్‌గ్రేడేషన్‌కు అవసరమయ్యే నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సిఎం కోరారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, ప్రజాసంబంధాలు) హర్కారా వేణుగోపాల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పౌరిక వసతులు) శ్రీనివాస రాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి అభినందనలు...**

తెలంగాణ రాష్ట్రానికి రూ.1.78 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అభినందనలు తెలిపారు. ప్రధానమంత్రి దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలంటున్నారని, అందులో తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి... కేంద్ర మంత్రికి తెలిపారు.



రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో శుక్రవారం విదేశాంగమంత్రి జైశంకర్ భేటీ దృశ్యం

# మేడిగడ్డ కుంగుబాటు

>> లలో నిర్మాణంలలో ఏ లోపాలు లేవని కేవలం డ్యామ్ నిర్వహణలోనే లోపాలు ఉన్నాయని ఎన్‌డిఎస్‌ఏ ఇతర నిపుణుల సంస్థలు సూచించన చర్యలు చేపడితో ముప్పు ఉండేది కాదని వివరించారు. మొదట హాజరైన ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామకృష్ణ రాజు 2019 లోనే లోపాలను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదని ఘోష్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఏడవ బ్లాకు కుంగుబాటుపై ఆరా తీస్తూ కమిషన్ నిర్మాణంలో నాణ్యత పాటించారా? అని అడుగగా నిర్ధేశిత ప్రమాణాలతో మెటీరియల్ ఉపయోగించామని తెలిపారు. కమిషన్‌నిర్మాణం లో నాణ్యత పాటిస్తే బ్లాక్ సెవెన్ ఎలా కుంగిందని, కుంగడానికి కారణాలు ఏంటిదనిపిసిఘోష్ అడుగగా అత్యధిక వరదలు కొద్దిగంటల్లోనే ప్రవహించడం వల్ల జరిగి ఉందని తెలిపారు. డిజైన్స్ అండ్ డ్రాయింగ్‌తో పాటు ఎక్కువ వరదలు కారణమని బ్యారేజ్ వద్ద నీళ్లని సంవత్సరాల తరబడి ఐదు సీజన్లు నిల్వ చేయడం వల్ల కుంగిందన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ రామకృష్ణ రాజుతెలిపారు. సబ్ కాంట్రాక్టర్లకు ఏమైనా ఇచ్చారా? కమిషన్‌ఇతర రాష్ట్రాల నుంచి లేబర్స్ సహాయం తీసుకున్నాము. సబ్ కాంట్రాక్టర్లు లేరు. ఎవరికి ఇవ్వలేదని, ప్రాజెక్ట్ కుంగడానికి డానికి కారణాలపై మేము కూడా రీసెర్చ్ చేయడమే కాకకుండా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని వెల్లడించారు. కాపర్‌డ్యామ్ కారణంగా కూడా నీటి ఒత్తిడితో రాఫ్ట్ కొట్టుకొని పోయాని జస్టిస్ ప్రశ్నించారు.కాఫర్ డ్యాం కాంట్రాక్ట్ పరిధిలోకి వస్తుందా అడిషనల్ వర్క్ కిందకి వస్తుందా కమిషన్ ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణంలో సీకెంట్‌పైలింగ్ విధానంలోని లోటుపాటు, నాణ్యత, బ్లాక్ సెవెన్ కుంగుబాటుపై నిర్మాణంలో నాణ్యత పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశామని ఎల్ అండ్ టి ప్రతినిధులు సమాధానమిచ్చారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించామన్నారు. డిజైన్‌లో అంచనా వేసిన ప్రవాహ వేగం కంటే ఎక్కువగా ఉన్నందునే ఆనకట్ట దిగువన అప్రాన్, సీసీ బ్లాకులు దెబ్బతిన్నాయని ప్రతినిధులు తెలిపారు. ఇక మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో ఎలాంటి సబ్ కాంట్రాక్టులు ఇవ్వలేదని ఎల్ అండ్ టీ ప్రతినిధి సురేష్‌కుమార్ కాళేశ్వరం కమిషన్‌కు తెలిపారు. మేడిగడ్డ పునరుద్దరణలో చోటు చేసుకున్న జాప్యం కారణంగా ప్రస్తుతం ఉన్న ఏడవబ్లాక్ స్థానంలో కొత్తది నిర్మించాల్సిందే అని ఘోష్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ అన్నారు. మేడిగడ్డ బ్లాక్ 7కు రిపేర్లు చేయలేమని, కొత్తగా కట్టాలని డీజీఎం రజనీశ్ చౌహాన్ చెప్పారు. రిపేర్లు చేసుకొని వాడుకోవచ్చన్న ప్రాజెక్ట్ డైరెక్టర్ రామకృష్ణరాజు అన్నారు. వైస్‌ప్రెసిడెంట్ సురేశ్ కుమార్‌డిజైన్ లోపాలున్నాయని ఐఐటీ రూర్కీ స్టడీలో తేలిందన్న రామకృష్ణరాజు, సురేశ్ కుమార్ తెలిపారు. మేము కేవలం ఎన్‌డీఎస్‌ఏ సిఫార్సుల మేరకు తాత్కాలిక చర్యలే చేపట్టామని వెల్లడించారు,నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించామన్న ప్రతినిధులు భూమిని దశల వారీగా అప్పగించారని, అందుకు అనుగుణంగా పనులు చేశామని చెప్పారు.

# అలకనంద ఆస్పత్రి సీజ్

>> అక్రమ వ్యవహారంతో సంబంధం ఉన్నట్టు అధికారుల విచారణలో వెల్లడయింది. అమాయకులు, అత్యంత నిరుపేదల ఆర్థిక దుస్థితిని ఆసరాగా తీసుకుని, వారిని మభ్యపెట్టి కిడ్నీల డొనేషన్‌కు ఒప్పిస్తున్నారన్నారు. అలకనంద హాస్పిటల్‌లో తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల నుంచి కిడ్నీలు తీసుకుని, కర్ణాటకకు చెందిన వారికి అమర్చారని అధికారులు తెలిపారు. అలకనంద హాస్పిటల్‌ను సీజ్ చేశామని, హాస్పిటల్ ఓనర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని మంత్రికి వివరించారు. ఈ కేసులో లో1తైన విచారణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను సహించేది లేదన్నారు.కేసుతో సంబంధం ఉన్నవాళ్లందరిని కఠినంగా శిక్షించాలని, ఇందుకు అవసరమైన అన్ని ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. పూర్తిస్థాయి విచారణ కోసం కేసును సీఐడీకి అప్పగించాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తుకు మంత్రి సూచించారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ వ్యవహారం గురించిన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు.గతంలో ఇటువంటి కేసు కేరళలో నమోదైన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గతంలో జరిగిన వ్యవహారాలకు, ప్రస్తుత కేసుకు ఏమైనా సంబంధం ఉందా అన్నది ఆరా తీయాలన్నారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ అక్రమాలలో ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్ల పాత్ర ఉన్నట్టు గతంలో వచ్చిన ఆరోపణలను గుర్తు చేసిన మంత్రి, ఆ దిశగా కూడా ఎంక్వైరీ నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణుల వివరాలను నమోదు చేస్తున్నట్టుగానే, ఇతర సర్జరీలకు సంబంధించిన వివరాలను నమోదుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్పిటళ్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసేటప్పుడు అన్ని వివరాలను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. అనుమతుల జారీలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మూడేళ్లు ఒకే ఫీజులుండాలి

>> శ్వరరావు తదితరులు ఉన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్ వసూలు చేస్తున్న ఫీజులు, వారు కల్పిస్తున్న సౌకర్యాలపై కమిషన్ వివరాలను సేకరించింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల పెంపుదల కోసం తల్లిదండ్రుల బృందం ఏటా పెంచుతున్న ఫీజులకు స్వస్తి పలకాలని, కనీసం మూడేళ్లపాటు ట్యూషన్ ఫీజు ఒదే విధంగా ఉండాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలు ట్యూషన్ ఫీజును 10 నుండి 15 శాతం పెంచుతుండగా.. మరికొన్ని కార్పొరేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం 25 నుండి 30 శాతం పెంచుతున్నట్టు కమిషన్ దృష్టికి వచ్చింది. 10 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంపును ప్రతిపాదిస్తే యాజమాన్యాలు ఎందుకోసం పెంచుతున్నారో స్పష్టమైన వివరాలను అందించాలని తల్లిదండ్రులు పట్టుబట్టారు. దాంతోపాటు ఫీజుల విధానంలో కూడా ఏకరూపత ఉండాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి తమ ఫిర్యాదులను తెలియజేయడానికి ఫిర్యాదుల పరిష్కార సెల్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. పుస్తకాలు, యూనిఫాంలు, స్టేషనరీ తదితర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని.. కొన్ని పాఠశాలలు వసూలు చేస్తున్న అధిక బస్సు ఫీజులను అరికట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎక్కువ పాఠశాలలకు ఆటస్థలాలు లేవని, తమ పిల్లలకు శారీరక శ్రమ లేకుండా పోతుందని తల్లిదండ్రులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశాలన్నిటినీ పరిగణనలోకి తీసుకొని ఫీజులను నిర్ణయించేలా చూడాలని కమిషన్‌ను తల్లిదండ్రులు కోరారు. ఈ నేపథ్యంలోనే కమిషన్ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని విద్యా కమిషన్ తమ ప్రతిపాదనలను సమర్పించింది.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

>> వినిపించిందని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. భండారా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం జరిగిందని ఎనిమిది మంది చనిపోగా ఏడుగురికి గాయాలని ఇది ప్రాథమిక సమాచారం మాత్రమే అని మంత్రి ట్వీట్‌చేసారు. మృతులకు సంతాపసూచకంగా ఒక నిమిషం మౌనం పాటించాలని గడ్కరీ ప్రజలకు పిలుపునిచ్చారు. ఫ్యాక్టరీలోని ఎల్టీపీ సెక్షన్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని జిల్లా కలెక్టర్ సంజయ్ కోల్టే అన్నారు. అగ్నిమాపక సిబ్బంది, వైద్యసిబ్బంది ప్రమాదస్థలిలో ఉన్నారని మంటలు అదుపుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈపేలుడుతో పైకప్పు కూలిపోయి డజనుకుపైగా కార్మికులు అందులో చిక్కుకుపోయారు. వీరిలో ముగ్గురిని వెలికి తీసారు. ఒకరు చనిపోయారు. ఇందుకోసం ఇక ఎక్స్‌కవేటర్‌ను వినియోగించి శిథిలాలను తొలగిస్తున్నారని సీనియర్ అధికారులు తెలిపారు. భారీ శబ్దంతో ఈ విస్ఫోటనం జరిగిందని,పేలుడుధ్వని ఐదు కిలోమీటర్లదూరం వరకూ వినిపించడంతోపాటు దట్టమైన పొగ ఆ ప్రాంతం మొత్తం కమ్మేసిందని అధికారులు చెపుతున్నారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఇప్పటికే పేలుడు స్థలం వద్ద ఉన్నారని, నాగ్‌పూర్‌నుంచి సహాయక బృందాలు ఆప్రాంతానికి చేరుకున్నాయన్నారు. వైద్యబృందాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు సిఎం వెల్లడించారు.

# కోటి ఇళ్లు నిర్మిస్తాం

>> పాటు నిరంతరాయంగా తాగునీటిని సరఫరా అందించడం అనేది ఒక చారిత్రాత్మకమైన విజయమన్నారు.దేశ ప్రధాని మోడీ కలలు కన్న ప్రగతి ఫలాలు ఇలా ఒక్కొక్కటి సాకారం అవుతుండడంతో గర్వకారణంగా ఉందన్నారు. ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగించే పార్కును ప్రారంభించడం, యువతకు క్రీడలకు సౌకర్యాలను కల్పించేందుకు దోహదపడే స్పోర్ట్ కాంప్లెక్స్‌ను ప్రారంభించడం అదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే డిజిటల్ స్మార్ట్ క్లాస్‌లను ప్రారంభించడం మరిచిపోలేని మంచి అనుభూతిని మిగిల్చిందన్నారు. కరీంనగర్ ఎంపీ,స్థానిక ప్రజా ప్రతినిధులు,మేయర్‌కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఒక ఆశయం పుట్టడం వేరు దాన్ని నెరవేర్చడం వేరన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఇలా, ప్రణాళికాయుతమైన అభివృద్ధిని నెరవేర్చడంతోనే ప్రజల నుంచి రాజకీయ నాయకుడికి మనిషి గుర్తింపు లభిస్తుందన్నారు.సేవకుడిగా మంచి పేరు అందుతుందన్నారు.

నగరాల్లో జీవన నాణ్యతను మెరుపరిచేందుకు మోడీ కృషి చేస్తున్నారన్నారు.. మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోడీ దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పాన్ని పెట్టుకున్నారన్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా దేశంలోని 74 గృహాలకు స్వచ్ఛమైన అందుబాటులోకి వచ్చిందన్నారు. దీంతో దేశవ్యాప్తంగా డయేరియా సంబంధిత మరణాలు మూడు లక్షలకు తగ్గాయన్నారు.సమీప భవిష్యత్తులోనూ ఆ మరణాల సంఖ్య తగ్గిపోతుందన్నారు. జల్ జీవన్ మిషన్ కింద దేశవ్యాప్తంగా 12 కోట్ల ఇండ్లకు నల్లా కనెక్షన్లు మంజూరు చేశామన్నారు.తెలంగాణలో 38 లక్షల 30 వేల ఇండ్లకు నల్లా కనెక్షన్లు అందించినమని చెప్పారు.తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు అన్ని కుటుంబాలకు నల్లా కనెక్షన్లు ఉన్నాయంటే అది జల్ జీవన్ మిషన్ వల్లే, కానీ మిషన్ భగీరథ పేరుతో మా ఘనతేనని బిఆర్ఎస్ ప్రచారం చేసుకుందన్నారు. 'హర్ ఘర్ నల్ సే జల్' పథకం కింద 2023 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా మూడు కోట్ల కనెక్షన్ ఇచ్చామన్నారు.

**ప్రతి ఇంటికి నీటిని అందిస్తాం:**

మరో నాలుగేళ్లల్లో దేశంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కుళాయి ద్వారా అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. పెరుగుతున్న జనాభా ప్రజావసరాల దృష్ట్యా నేను నీటి నాణ్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు డివిజన్లో 4,055 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని అందించాలనే ఆశయం నెరవేరడానికి అంకురార్పణ చేయడం జరిగిందన్నారు. ప్రారంభంలో భాగంగా 2,200 ఇళ్లకు 24 గంటల పాటు తాగునీటిని ప్రారంభించామన్నారు.మిగతావి త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. రూ.18కోట్ల వ్యయంతో ఇలా ప్రజలకు మేలు చేయడం సంతోషదాయకమన్నారు. దేశంలో ఎక్కువ ఇళ్లకు 365 రోజులపాటు తాగునీటిని అందించిన కరీంనగర్ కార్పొరేషన్‌కు దక్కుతుందన్నారు.

స్వచ్ఛ భారత్ కింద 11 కోట్ల 78 కోట్ల మరుగుదొడ్లు నిర్మించినమని చెప్పరు. తెలంగాణలో 31 లక్షల 27 వేల టాయిలెట్లు నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించినట్లు తెలిపారు. ఉజ్వలయోజన కింద 10కోట్ల 33 లక్షల కుటుంబాలకు ఎల్‌పిజి కనెక్షన్లు అందించినట్లు వివరించారు. తెలంగాణ విషయానికొస్తే 11 లక్షల 85వేల కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి ఆడపడచులకు కట్టెల పొయ్యి బాధ లేకుండా చేశమన్నారు. తెలంగాణ ఆడపడచులకు ఒక మాట చెప్పదల్చుకున్నా మోడీ పాలనకు ముందువరకు ఆడపిల్ల పుడితే భారంగా భావించేవారుకానీ మహిళా: పురుష నిష్పత్తితో చాలా తేడా వచ్చిందన్నారు. మోడీ వచ్చాక మహిళలకు ఎనలేని ప్రాధాన్యతనిచ్చారన్నారు.హర్యానా వేదికగా బేటీ బచావో -బేటీ పడావో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.దీంతోపాటు మాతృ వందన యోజన, సుకన్య సమృద్ధి యోజన, మిషన్ ఇంద్రధనస్సు వరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కరీంనగర్ ప్రజలను తీవ్రంగా వేధిస్తున్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. అందుకోసం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నా, నన్ను విద్యుత్ గురించి ఎవరూ అడగలేదు కానీ విద్యుత్ మంత్రిగా చెబుతున్నా తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సమస్య రానీయనని తెలిపారు.ఈ విషయంలో ఏదైనా సాయం కావాలంటే చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు..

# కెసిఆర్ సోదరి సకలమ్మ కన్నుమూత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24:** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుటుంబంలో విషాదం నెలకొంది. కెసిఆర్ 5వ సోదరి చీటి సకలమ్మ శుక్రవారం రాత్రి కన్నుమూశారు.

# అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వేర్వేరు జిల్లాల్లో ఇరువురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పుల బాధ భరించ లేక ఆదిలాబాద్ జిల్లాలో ఒక రైతు, జాతీయ రహదారి విషయంలో భూమిని కోల్పోయినా పరిహారం అందక మనస్తాపంతో హనుమకొండ జిల్లాలో మరో రైతు బలవన్మరణాలకు పాల్పడ్డారు.

# రాజకీయాల నుంచి తప్పుకొంటున్నా..

>> ఎలాంటి ఒత్తిళ్లు లేవని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. నాలుగు దశాబ్దాలుగా, మూడు తరాలుగా తనను నమ్మి ఆదరించిన వైయస్ కుటుంబానికి రుణపడి ఉంటానన్నారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన జగన్‌కి, నన్ను ఇంతటిస్థాయికి తీసుకెళ్లిన భారతమ్మకి సదా కృతజ్ఞుడినని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పార్లమెంటరీ పార్టీనాయకుడిగా, రాజ్యసభలో ఫ్లోర్ లీడర్‌గా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేశా. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య వారధిలా పనిచేశానని చెప్పారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలు ప్రోత్సహించి కొండంత బలాన్ని, మనోధైర్యాన్నిచ్చి తెలుగురాష్ట్రాల్లో గుర్తింపునిచ్చిన ప్రధాని మోడీకి, హోం మంత్రి అమిత్ షాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.టిడిపితో రాజకీయంగా విభేదించినప్పటికీ చంద్రబాబు కుటుంబంతో వ్యక్తి గతంగా విభేదాలు లేవు. పవన్ కళ్యాణ్‌తో చిరకాల స్నేహం ఉంది అని ఆయన చెప్పారు.

# రేపే విడుదల

>> పైగా భూములు సాగుకు యోగ్యం కావని తేల్చిన అధికారులు వాటి సర్వే నెంబర్లను కూడా బ్లాక్ చేశారు. ఇందుకు గాను అర్హుల నిర్ధారణకు శాటిలైట్ సర్వేను ప్రామాణికంగా తీసుకోవాలని తొలుత భావించినా, దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో మండలానికో గ్రామం చొప్పున పంటల నమోదు ప్రక్రియ చేపట్టి దాన్ని పూర్తి చేసింది.

వాటి వివరాలను యాప్‌లో నమోదు చేసి శాటిలైట్ సర్వేతో సరిపోల్చింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో మొత్తం 44 గ్రామాల్లోని 42 వేల ఎకరాల్లో అధికారులు సర్వే చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 25-01-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి రా. 8.33
అనూరాధ ఉ.7.07
వర్జ్యం : మ.1.01-2.42
దు.ఉ.6.49-8.22
శుభసమయం: ఉ.8.15-9.00
మ.3.30-4.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** శుభకార్యాలలో పాల్గొంటారు. తక్కువ పెట్టుబడితో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం:** మీకు అండగా నిలబడతారు అని ఆశించిన ఓ వర్గంవారు సకాలంలో అందుబాటులో వుండరు.

**మిథునం:** మీలో మొండితనం, పట్టుదల అధికమవుతున్నట్లుగా భావిస్తారు. సోదరులనుండి శుభవార్తలు.

**కర్కాటకం:** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. కోర్టు కేసులలో అనుకూలమైన తీర్పు

**సింహం:** నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. ఓర్పు, సహనాల విలువ తెలిసి వస్తుంది.

**కన్య :** గృహ నిర్మాణము, భూమి, కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి.

**తుల :** విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం:** సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు.

**ధనుస్సు:** సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడుతారు. ఉద్యోగాలలో బదిలీ.

**మకరం:** గృహ సంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి.

**కుంభం:** ఇరుగు పొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగినవి కాకపోయినా కొంత అసౌకర్యాన్ని కలుగ చేస్తాయి.

**మీనం :** సాంకేతిక వైద్య రంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నిలువునా ముంచిన బిఆర్ఎస్

>> వాటా పొందాల్సి ఉండాల్సింది. కరుపీడితప్రాంతాలపరంగా చూసినా, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా సాంద్రత ప్రమాణాలతోతూచినా 500 టిఎంసిలు తెలంగాణకు దక్కాల్సి ఉండగా సాక్షాత్తు తెలంగాణ హక్కుల సాధన కోసం పుట్టినట్లు ప్రచారం చేసుకొనే కెసిఆర్ కేంద్రజలశక్తి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన రెండో అత్యున్నత స్థాయి కమిటి సమావేశంలో పాల్గొని కృష్ణాజలాలను ఆంధ్రప్రదేశ్‌కు తాకట్టుపెట్టి ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్లగొండ,ఉమ్మడి ఖమ్మంజిల్లాలకు,రంగారెడ్డి జిల్లాలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన చెందారు. బచావత్ ట్రిబ్యునల్,బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఏదైనా కూడా గంపగుత్తగా అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిల నీరును కేటాయించిందని ఎక్కడ కూడా ప్రాజెక్టులవారిగా నీటిని పంపిణీ చేయలేదని ఆయన తెలిపారు. అవశేష ఆంధ్రప్రదేశ్‌కు ప్రాజెక్టులవారిగా నీటిని కేటాయించుకోవడానికి ఆనాటి సాగునీటి మంత్రి హరీష్‌రావు అసమర్థతతో అవగాహన రాహిత్యమో మరి ఇంకా ఏమనాలో అహంభావంతోనో కానీ 2016 జూన్ 21, 22 తేదిలలో జరిగిన తొలి అపెక్స్‌కమిటీలోనే కృష్ణాజలాల నుంచి అతితక్కువ నీటిని ఒప్పుకొని వచ్చారని దుయ్యబట్టారు. పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు నుంచి 11వేల క్యూసెక్కుల నుంచి 44వేల క్యూసెక్కులకు తరలించుకొని పోతున్నప్పుడు కూడా మౌనంగా ఉన్నారని ఆరోజు కాంగ్రెస్‌పార్టీ వారమైనా మేం వైఎస్ఆర్ తీరును వ్యతిరేకించామని ఆయనగుర్తుచేశారు. పోతిరెడ్డి పాడునుంచి 99600 క్యూసెక్కుల నీరు తరలించడానికి బిఆర్ఎస్ హయాంలో ఆనాటి మాజీ మంత్రి జగన్‌రెడ్డి బీజంవేస్తే అడ్డుకోలేదని రోజుకు మూడు టిఎంసిల నీరు తరలించుకు పోతుంటే కళ్లప్పగించి చూశారని ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ టెండర్లు సజావుగా సాగేందుకు అపెక్స్ కమిటీ సమావేశం కూడా ఉద్దేశ్యపూర్వకంగా వాయిదావేయించారని ఆరోపించారు. ముచ్చుమర్రి నుంచి 4850 క్యూసెక్కుల డ్రా చేసుకొనే స్లూయిజ్‌ను 34772 క్యూసెక్కులకు సామర్థ్యం పెంచారని, అదేవిధంగా పోతిరెడ్డిపాడు 92600 క్యూసెక్కులకు సామర్థ్యం పెంచి కృష్ణానదిని పెన్నా బేసిన్‌కు తరలించుకుపోతుంటే ఎందుకు బిఆర్ఎస్ నాయకులు మౌనంగా ఉన్నారనిప్రశ్నించారు. తెలంగాణ ప్రయోజనాలు బిఆర్ఎస్ అదినేత కెసిఆర్,హరీష్‌రావులు వైఎస్‌జగన్‌కు తాకట్టు పెట్టి తెలంగాణ ప్రజలభవిష్యత్‌తో చలగాటమాడినారని ఆవేదన చెందారు. రెండువందల టిఎంసిలు తరలించుకోపోతున్నారని చెప్పడం పచ్చి అబద్ధమని ఆయన తెలిపారు. బనకచర్లకు ఏలాంటి నిధులు మంజూరు చేయకూడదని ఏలాంటి అనుమతులు ఇవ్వకూడదని కేంద్రజలశక్తి మంత్రి సిఆర్‌పాటిల్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు లేఖలు రాశామని తెలిపారు. కనీసం డిపిఆర్ లేని కాగితాల్లో ప్రతిపాదల్లో ఉన్న ప్రాజెక్టు నుంచి 200టిఎంసిలు తరలిస్తున్నారని పచ్చి అబద్దాలు చెప్పి తెలంగాణ ప్రజలను అయోమయం చేయడానికి హరీష్‌రావు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కెడబ్ల్యుడిటి-2 ముందు నేను ఇరిగేషన్ శాఖ మంత్రిగా హాజరై హరీష్‌రావు,కెసిఆర్ చేసిన తప్పులను సరిదిద్దడానికి పూనుకొన్నానని ఏ మంత్రి కూడా ఇలా ట్రిబ్యునల్‌కు స్వయంగా హాజరైన చరిత్రలేదని స్వోత్కర్షలు చెప్పుకున్నారు.

తెలంగాణ నీటిపారుదలశాఖ సలహాదారుగా ఆదిత్యనాథ్ దాస్‌ను నియమించుకోవడం కూడా వివాదస్పదంగా చేయడం తగదని ఐఎఎస్‌లు ఎక్కడ ఉంటే అక్కడి బాధ్యతలు నిర్వహిస్తారని వారికి రాజకీయాలు అంటగట్టవద్దని ఉత్తమ్ హితవుచెప్పారు. పాలమూరు రంగారెడ్డి, సీతారామసాగర్, సమ్మక్క బ్యారేజికి నీటికేటాయింపులు కూడా చేయించుకోలేని బిఆర్ఎస్ ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు.అబద్దాలు ప్రచారంచేస్తూ అఖిల పక్షం అంటూ సన్నాయి నొక్కులు నొక్కడం హరీష్‌రావు చాతుర్యమని ఎకసెక్కాలు చేశారు. సీతారామ ప్రాజెక్టుకు 60టిఎంసి నీటిని కేటాయింపులు వచ్చాయనిమిగితా వాటికికూడా వస్తాయని ఆయన తెలిపారు.హరీష్‌రావు నాయకత్వంలో లక్షలకోట్లు అప్పులు అత్యధికవడ్డికి తెచ్చి ఫాల్టీ డిజైన్,ఫాల్టీ కన్‌స్ట్రక్షన్, ఫాల్టీ మెయింటనెన్స్‌తో కాళేశ్వరం కట్టి అదికూలిపోయి మీపాలనకు చిహ్నంగా మారినా ఇంకా దగుల్బాజి మాటలు మాట్లాడటం తగదని హితవు చెపుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌కు చేరుకున్న సిఎం రేవంత్

## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యేలు, నేతలు



శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి24:** దావోస్ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం లభించింది. విదేశీ పర్యటన ముగించుకుని సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైజింగ్ తెలంగాణ బృందం శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్దకు రాగానే ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూల వర్షం కురిపిస్తూ.. జయ జయహే తెలంగాణ అంటూ కార్యకర్తలు నినదించారు. ఊహించని రీతిలో తెలంగాణకు పెట్టుబడులు సాధించడమే కాక, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడంలో సిఎం రేవంత్ రెడ్డి సఫలీకృతులయ్యారు. సింగపూర్,దావోస్‌లలో మొత్తం ఎనిమిది రోజుల పాటు సాగిన సిఎం పర్యటన, రాష్ట్రానికి ఎన్నడూ ఊహించని రీతిలో పెట్టుబడులు సాధించింది. దావోస్‌లో సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ సత్తా చాటారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఇంత భారీగా పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. రైజింగ్ తెలంగాణ బృందంతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పర్యటనలో 20 సంస్థలతో ఒప్పందాలు చేసుకోగా, గత ఏడాదితో పోలిస్తే మూడింతలు మించిన పెట్టుబడులు రావడం ఆనందంగా ఉందని కాంగ్రెస్ నాయకులు తెలుపుతున్నారు. అది కూడ ఇప్పటివరకు రూ. రూ.1,78,950 కోట్ల పెట్టుబడులు వెల్లువలా రాగా, కొత్త ఒప్పందాలతో దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌస్‌అరెస్టు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జనవరి 24, ప్రభాతవార్త:** హైదరా బాద్‌లోని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన హౌసింగ్ బోర్డ్ వేలంపై నిరసన వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. హౌసింగ్ బోర్డ్ ఇప్పటికే 24 ప్లాట్లను వేలం వేయ నున్నట్లు ప్రకటించింది. ఇందులో రెండు ప్లాట్లు 2008 సంవత్సరంలో హెచ్‌ఎండిఏ 200 ఫీట్ల రోడ్డుగా నిర్ధారించారని తెలిపారు. కానీ, ఇప్పుడు హౌసింగ్ బోర్డ్ అధికారులు ఆ రోడ్డును 80 ఫీట్ల రోడ్డుగా చూపించి, వేలం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, వేలం వేయడాన్ని నిరసించారు. ఆయన వారితో ఆ ప్లాట్లను కొనుగోలు చేసినవారు రోడ్డు విస్తరణ కారణంగా నష్టపోతారని పేర్కొన్నారు. ఈ ప్లాట్లను వేలం వేయడం కేవలం ప్రజల అన్యాయమే అని పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు వేలం నిర్వహించాలని నిర్ణయించగా, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలు, కార్యకర్తలు వ్యతిరేకంగా వేలాన్ని జరపకుండా తమ నిరసన వ్యక్తం చేశారు. కాగా, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిసిపి శ్రీని వాస్ రావుకు పిర్యాదు చేసి, వేలంవేసే అధికారులపై చర్యలు తీసుకో వాలని కోరారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ పాలనపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఇప్పటివరకు ఏం కూడా జరగ లేదు. ఇప్పుడు గజం జాగ కూడా అమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఘటనతో కూకట్ పల్లి నియోజకవర్గంలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది.


### టాలీవుడ్ ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాల్లో

# ఇంకా సాగుతున్న ఐటి దాడులు

### మైత్రీ మూవీస్, దిల్ రాజు సినిమాలపై అధికారుల దృష్టి

### ఆయనను శ్రీనగర్‌లోని కార్యాలయానికి తీసుకువెళ్లిన అధికారులు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** టాలీవుడ్‌లోని ప్రముఖుల ఇళ్లు, కార్యాలయాలలో వరుసగా నాలుగో రోజు కూడా ఐటి దాడులు కొనసాగాయి. మంగళవారం నాడు ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు. మ్యాంగో మీడియా, మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ సహా మరికొందరి ఇ ళ్లు కార్యాలయాలలో ఐటి అధికారులు దాడులు చేయడం తెలిసిందే. మంగళవారం రాత్రి పొద్దుపోయే వరకు దాడులు చేసిన ఐటి అధికారులు తిరిగి బుధవారం, గురు వారాల్లోనూ యధావిధిగా దాడులు చేశారు. ఇక శుక్రవారం నాడు మైత్రి మూవీస్, మ్యాంగో మీడియా సంస్థలతో పాటు దిల్ రాజు సహా పలువురు ప్రముఖుల ఇళ్లు కార్యాలయాలపై దాడు లు చేసిన ఐటి అధికా రులు సాగర్ సొసైటీ లోని దిల్ రాజు ఇంట్లో కూడా సోదాలు నిర్వహించారు. దిల్ రాజుతో పాటు మైత్రీ మూవీస్ ఇటీవల భారీ బడ్జెట్‌లతో పలు భాషల్లో సినిమాలు నిర్మించడం తెలిసిందే. దిల్ రాజు సినిమాలను నిర్మించడంతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా చేస్తుండడం తెలిసిం దే. ఆయన రియల్ ఎస్టేట్ కార్యాలయాలతో పాటు సినిమాలకు సంబంధించిన కార్యాలయాలలోనూ ఐటి అధికారులు సోదాలు చేశారు. దిల్ రాజుతో పాటు మూత్రీ మూవీస్ సంస్థ నిర్మించిన సినిమాల తాలూకు వచ్చిన కలెక్షన్లను, దీనికి సంబంధించి ఐటికి చెల్లించిన పనుల్లో భారీ తేడాలు వున్నట్లు ఈ సందర్భంగా ఐటి అధికారులు గుర్తించారు. ముఖ్యంగా పుష్ప 2 సినిమా 1800 కోట్ల రూపాయల కలెక్షన్ వచ్చినట్లు నిర్మాతలు ప్రకటించడం తెలిసిందే. ఇంత మేర కలెక్షన్‌కు సం బంధించి ఐటి చెల్లించారా? అనే దానిపై ఐటి అధికారులు లెక్కలు తీసి అందులో భారీ తేడాలున్నట్లు గుర్తించారు. టాలీవుడ్ నిర్మాతలు సిని మాలను రూపొందించిన సమయంలో వ్యాపార లావాదేవీలు ఎలా జరిగాయి? ఇదే సమయంలో వచ్చిన లాభాలకు సంబంధించి పలువురు నిర్మాతలు ఐటి సవ్యంగా చెల్లించడం లేదని వచ్చిన అభియోగాలతో ఐటి అధికారులు ఈ దాడులు చేసినట్లు తెలిసింది. గురువారంతో ఐటి సోదాలు ముగిశాయని తెలిసింది. ఐటి అధికారులు ప్రధానంగా దిల్ రాజుతో పాటు మైత్రీ మూ వీస్ అధినేత రవిని టార్గెట్ చేసినట్లుగా తెలిసింది. గురువారం నాడు ఐటి అధికారులు శ్రీనగర్‌లోని దిల్ రాజు కార్యాలయం వున్న శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు ఆయ నను ఐటి అధికారులు తరలించారు. గడచిన రెండేళ్ల కాలంలో ఆయన నిర్మించిన సినిమాలు, వచ్చిన లాభాలు, కట్టిన ఐటి గురించి ఆరాతీశారు. దీంతో పాటు సంక్రా ంతికి వచ్చిన సినిమాల పైనా ఐటి అధికారులు దృష్టి సారించారు. దిల్‌రాజు నివాసంతోపాటు శ్రీవెంక టేశ్వ క్రియేషన్స్ కార్యాలయం నుంచి కీలక పత్రాలను ఐటి అ ధికారులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా 18 ప్రదేశాలలో 55 బృందాల చేత ఐటి అధికారులు సోదాలు నిర్వహించారు. టాలీవుడ్‌లో ఐటి అధికారులు ఈ తరహాలో ఇన్ని రోజుల పాటు సోదాలు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఐటి సోదాల సమయంలో బయటి వ్యక్తులను లోపలికి రానివ్వలేదు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



# గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారీ భద్రత

### శంషాబాద్ విమానాశ్రయంలో 30వ తేదీ వరకు సందర్శకులకు అనుమతి రద్దు

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఆదివారం జరగనున్న గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్రంలో కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఈ విషయమై కేంద్రం జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో భద్రతను ముమ్మరం చేశారు. భారత్‌లో ప్రము ఖులను టార్గెట్ చేస్తూ డ్రోన్లతో దాడులకు పాల్పడేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఐఎస్‌ఐతోపాటు మరికొన్ని ఉ గ్రవాద సంస్థలు ప్రయత్ని స్తున్నట్లు నిఘా వర్గాలు ఇంతకుముందే హెచ్చరించడం తెలిసిందే. జమ్మూ కాశ్మీర్, పంజాబ్‌లలో పలుచోట్ల కొన్ని నెలలుగా డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులు దాడులకు యత్నించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో గణతంత్ర దినోత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కేంద్రం కోరింది. గణతంత్ర దినోత్సవాల సమయంలో ప్రము ఖులు పాల్గొనే కార్యక్రమాల వద్ద భద్రత కట్టుదిట్టం చేయాలని ఐబి ఆదేశించింది. బస్‌స్టేషన్లతో పాటు రైల్వేస్టేషన్లు, విమానాశ్రయాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, జన సమ్మర్ధం వున్న అన్ని ప్రాంతాల్లో ముందస్తు తనిఖీలు చేబట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి. గణతంత్ర వేడుకలు ముగిశాక కూడా రెండు మూడు రోజులపాటు భద్రతా ఏర్పా ట్లను కొనసాగించాలని, అపరిచితులను, గతంలో ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగివున్న వారిని ఓ కంట కనిపెట్టాలని కేంద్ర హోం శాఖ పేర్కొంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జరిగే అధికారిక వే డుకలకు కూడా భద్రతను పెంచారు. మరోవైపు గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని విమానాశ్రయాలలో కూడా బందోబస్తును పెంచారు. హైదరాబాద్‌లో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో తనిఖీలను పెంచారు. ఉగ్రవాదుల హెచ్చరికల నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో ఈ నెల 30వ తేదీ వరకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు.

#### మావోయిస్టుల బ్లాక్ డే సందర్భంగా సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం

ఇదిలా ఉండగా గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని మావో యిస్టులు బ్లాక్ డే పాటించడం తెలిసిందే. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్లలో 45 మంది నక్సలైట్లు మరణించడంతో వారు ప్రతీకార చర్యలకు పాల్పడే వీలుందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సరిహద్దుల్లో నక్సలైట్ల ప్రాబల్యం వున్న గ్రామాల్లో పోలీసు శాఖ భద్రతను కట్టుదిట్టం చేసింది.



ఘటనా స్థలంలో విచారిస్తున్న పోలీసులు

## యువతి దారుణ హత్య

### పెట్రోల్ పోసి తగులబెట్టిన దుండగులు

**మేడ్చల్, జనవరి 24, ప్రభాతవార్త:** మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువతి దారుణహత్యకు గురైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా పరిధి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని మునీ రాబాద్ శివారులో గల ఔటర్‌రింగ్‌రోడ్డు బైపాస్ బ్రిడ్జి కింద గుర్తుతెలియని ఓ యువతిని దుండగులు బండరాళ్లతో కొట్టి చంపి, మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. గుర్తు పట్టలేని స్థితిలో మృతదేహం కాలి పోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి వివరాలు తెలియ రాలేదు. ఈ బ్రిడ్జి నుండి రాకపోకలు లేకపో వడంతో ఆ యువతిని అక్కడ హత్యాచారం చేసి చంపారా? లేదా మరెక్కడో చంపి శవాన్ని తీసుకొచ్చి ఇక్కడ కాల్చి వేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దుండగులు ఆమెపై అఘా యిత్యంచేసి అనంతరం పెట్రోల్‌తో తగులబెట్టారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. యువతి కుడిచేతిపై తెలుగులో శ్రీకాంత్ అని, ఇంగ్లీష్‌లో రోహిత్ అనే ట్యాటు వేసి ఉంది. అదేవిధంగా ఎడమచేతిపై ఇంగ్లీష్‌లో నరేంద్ర అని పేరుతో ట్యాటు ఉంది, కాగా మృతురాలి వయస్సు 25 నుండి 30 సంవత్సరాల మధ్య ఉం టుందని పోలీసులు నిర్ధారించారు. పోలీసులు క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. లభిం చిన ఆధారాలను క్షుణ్ణంగా పరిశీ లిస్తున్నామని ఎసిపి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసుకుని మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వేసవిలో విద్యుత్ ప్రణాళిక

### 27 నుండి విస్తృత సమావేశాలు

### డిప్యూటీ సిఎం విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రానున్న వేసవిలో విద్యుత్ సరఫరా సక్రమంగా జరిగేందుకు అవసరమైన ప్రణాళికను అమలు చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. వేసవిలో విద్యుత్ డిమాండ్ పెరగనున్న దృష్ట్యా సరఫరాలో అవాంతరాలు లేకుండా, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూరానున్న వేసవిలో నిరాటంకంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరాకు గాను సీఎండీలు మొదలుకొని ఎస్సీ స్థాయి అధికారులు వెంటనే రాష్ట్రవ్యాప్తంగా క్షేత్ర పర్యటనలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. వేసవి విద్యుత్ ప్రణాళికపై ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 4 వరకు క్షేత్రస్థాయిలో విస్తృత సమావేశాలు నిర్వహించాలన్నారు. గత వేసవిలో ఎదురైన ఇబ్బందులు వాటిని దృష్టిలో పెట్టుకొని సమర్థవంతంగా విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఈ సమావేశంలో వివరించాలని సూచించారు. అదే సందర్భంలో రైతులు, వినియోగదారుల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని ఆదేశించారు. నోడల్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలకు సంబంధించి షెడ్యూల్‌ను వెల్లడించి విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు. తదుపరి 29న నోడల్ అధికారులు, ట్రాన్స్కో ఉన్నతాధికారులతో కలిసి జిల్లా, సబ్ డివిజన్ స్థాయిలో వేసవి కార్యాచరణ పై సమీక్ష సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే ఫిబ్రవరి 4న ఎస్సీలు డివిజన్ స్థాయిలో పూర్తి సిబ్బందితో కలిసి సమర్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం నిర్వహించి ఇందులో సబ్‌స్టేషన్లలో ఓవర్ లోడ్ ఫీడర్లు, డిటిఆర్‌లలో గత మూడు సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలు, వాటిని ఎలా ఎదుర్కోబోతున్నారో క్షేత్రస్థాయి సమావేశాల్లో వివరించాలని పేర్కొన్నారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తూ నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం వంటి అంశాలను ఈ సమావేశాల్లో చర్చించాలన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్‌లోని 17 పట్టణాల్లో మద్య నిషేధం

### కేబినెట్ ఆమోదం

**భోపాల్, జనవరి 24:** మధ్య ప్రదేశ్‌లో 17 ఆధ్యాత్మిక పట్టణా ల్లో మద్యం వినియోగం, విక్ర యంపై పూర్తిగా నిషేధం విధిస్తు న్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ 17 పట్టణాల్లోను ఉన్న మద్యం షాపులను వెంటనే మూసివేయిం చేందుకు కూడా కసరత్తులు చేస్తోంది. ఖర్గోన్‌లో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్య మంత్రి మోహన్ యాదవ్ తెలి పారు. సంస్కృతి, సంప్రదా యాలు, భక్తిప్రపత్తులు మెండుగా ఉన్న ఈ 17 నగరాలు, పట్టణాల్లో ఈ మద్యం నిషేధం అమ లులోకి తీసుకువస్తామన్నారు. మొదటి దశలో మద్యం షాపులను మూసి వేయిస్తామని, నగరపాలికలు, నగర పరిషత్‌లు, నగర పంచాయ తీల్లో అమలవుతుంది. 17 నగరాలు, పట్టణాల్లో ముందు ప్రయోగాత్మక అమలు చేస్తామ న్నారు. ఈ షాపులను మరెక్కడికీ బదలాయించడం కూడా ఉండదని శాశ్వతంగా వీటిని మూసి వేయాల్సిందేనని సిఎం అన్నారు. మతవిశ్వాసాలు, ఆధ్యాత్మిక భక్తి ప్రపత్తులకు ఈ నగరాల్లో ఎక్కువ ప్రాధాన్యం ఉందని అందువల్లనే ఈ కీలక నిర్ణయం తీసుకుం టున్నట్లు తెలిపారు.

# రైతుల స్వయంసమృద్ధికి 'సహకారం' బలోపేతం

### సేంద్రీయ రైతులకోసం భారత్ ఆర్గానిక్స్ కోఆపరేటివ్ సంస్థ

### లాభాలన్నీ నేరుగా రైతుల ఖాతాల్లోకే జమ

### సహకార ఉత్సవాల్లో కేంద్ర సహకార మంత్రి అమిత్‌షా



**నాసిక్, జనవరి 24:** భారత్‌లోసేంద్రీయ వ్యవసాయానికి మంచి భవిష్యత్తు ఉన్నదని ఆదిశగానే రైతులను మరింతప్రోత్స హించేందుకువీలుగా ప్రధానిమోడీ నాయకత్వంలోనే భారత్ ఆర్గానిక్స్ కోఆపరేటివ్ లిమిటెడ్ సంస్థను ఏర్పాటుచేసినట్లు కేంద్ర హోం,సహకార శాఖలమంత్రి అమిత్‌షా వెల్లడించారు. సహకార్‌సే సమృద్ధి మంత్రంతోనే సహకారరంగంలో రైతులను మరింత ఆర్థికపరిపుష్టికల్పించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. స్వయంసమృద్ధికి సహకార సంస్థలు నిదర్శనమని రైతులు కూడా మరింత అభివృద్ధిచెందడంతోపాటు స్వయంసమృద్ధిని సాధిస్తారన్నారు. కేంద్రం ఏర్పాటుచేసిన నేషనల్ కోఆపరేటివ్ ఆర్గానిక్స్ సంస్థ రైతుల ఉత్పత్తులను నేరుగా సేకరించి వారికి గిట్టుబాటుధరలు కల్పిస్తుందని, లాభాలను కూడా నేరుగా రైతుల ఖాతాల్లోకి జమచేయడంజరుగుతుందన్నారు. బహుళరాష్ట్రాల సహకార సొసైటీలు మూడు పనిచేస్తున్నాయని, అవి రైతుల ఆదాయవనరులను మరింతగాపెంచి గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం అవుతున్నట్లు తెలిపారు. సహకార చక్కెర మిల్లులకు సంబంధించి 15 వేల కోట్ల రూపాయల ఆదాయపు పన్ను వివాదం ఉందని మహారాష్ట్రలోని ఈ మిల్లుల వివాదాన్ని మోడీ ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేసారు. చక్కెరమిల్లులకు మోడీ ప్రభుత్వం ఆదాయపు పన్నును తగ్గించిందని, ఇథనాల్ బ్లెండింగ్ పథకం అమలుచేసిందని, దీనివల్ల అటురైతులు, ఇటు చక్కెరమిల్లులకు ఆర్థిక శక్తిని పెంచగలుగుతుందని అన్నారు. మహారాష్ట్రలో ఉన్న వెంకటేశ్వర సహకార సొసైటీ ఈదిశగానే పనిచేసి వేలాది రైతుల ఆదాయాన్ని పెంచిందని, జీడిపప్పు సాగును ప్రోత్స హించి భారత్ ఆర్గానిక్స్‌బ్రాండ్‌పై విక్రయించి రైతులకు ఎంతో లాభంచేకూర్చిందని అమిత్‌షా ప్రశంసించారు. నాసిక్‌లో అదునాతన భూసారపరీక్షాకేంద్రాన్ని ఏర్పాటుచేసామని దీనివల్ల స్థానిక రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. నాసిక్‌లోజరిగిన సహకార ఉత్సవాల్లో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతోపాటు పాల్గొన్న కేంద్ర మంత్రి ఈసందర్భంగా 18వేల మందిరైతులకు ఉపకరించే కాష్యూ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని బేలాగాంవ్‌లో ఏర్పాటుచేసారు. ఈకంపెనీ రోజుకు 24 టన్నుల జీడిపప్పును శుద్ధిచేస్తుందని, అలాగే 1500 గిరి ఆవులను కూడా సొసైటీలద్వారా పరిచయంచేసామని, ఆర్గానిక్ సేద్యంతోపాటు ఆవుపేడ, గోమూత్రం విక్రయాలు కూడాచేపట్టేందుకు ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. ఇపుడుజీడిపప్పుతోపాటే దానిమ్మ, ద్రాక్ష, పసుపు, ఉల్లి, ఆముదం, యాపిల్, కుంకుమపువ్వు, మామిడి వంటివికూడా రైతులు సహకారరంగంప్రోత్సా హంతో సాగుచేస్తున్నారరని, రానున్న రోజుల్లో వారి ఉత్పత్తులకు గిట్టుబాటుధరలు లభిస్తాయన్నారు.


## OFFICE OF THE DEPUTY COLLECTOR AND COMPETENT AUTHORITY (NSEL)

3rd FLOOR, MPID BRANCH, Old Custom House, Mumbai 400 001

### NOTICE OF SALE

Pursuant to the attachment before the SUPREME COURT COMMITTEE comprising JUSTICE (RETD) PRADEEP NANDRAJOG constituted by the order dated 04.05.2022 by the **HON'BLE SUPREME COURT of INDIA** IN W.P.(C) NO. 995/2019 dated 14.12.2024, under the directions of the Supreme Court Committee (hereinafter referred to as "SCC") has engaged **Quikr Realty Pvt Ltd** (hereinafter referred to as "the Agency") to assist in the sale of the properties attached and made absolute through e-auction on **"as is where is and whatever there is basis".**

Subsequently, The SCC vide order dated 14.12.2024 directed that the process of sale may be started by The Competent Authority-NSEL (hereinafter referred to as CA) through E-auction. As per the directions of the SCC, Quikr Realty have been engaged by CA to assist in the sale of the properties.

As per the directions of the SCC, "CA" hereby invites bids from the intending bidders along with a bid deposit as mentioned in the table below as Earnest Money for each of the properties to be paid through NEFT/RTGS for sale of properties:

**Short description of the property:**

**Telangana**

| S. No. | Location | Address | Area | EMD Deposit (in INR) | Last Date of submission of EMD | Date of Auction | Bid Increase Amount (In INR) | Reserve Price (in INR) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Telangana | House No bearing 6-2-30/B,Flat No.203, 2nd Floor, Empress Court, Khairatabad,Hyderabad, Telangana, India-500004 | 1350 sq ft | 16,20,000/- | 24th February 2025 up to 5:00pm | 27th February 2025, 11.00 am to 12.00 pm | 1,00,000/- | 1,62,00,000/- |

The complete description of properties along with, EMD & remittance, Date of inspection, time of auction, orders of relevant courts, etc. are available on the Quikr Realty's website www.quikrrealty.com

1.The intending bidders are advised to refer to the detailed terms and conditions displayed on Quikr Realty's website www.quikrrealty.com

2.The interested bidders who require assistance may contact Quikr Realty Private Limited via e-mail ID: **auctions@quikrrealty.com** or contact no. **+91 9176197676.**

**Place: Mumbai**
**Date: 25th January 2025**

**Deputy Collector and Competent Authority (NSEL) Mumbai**



వార్త

వయసు పెరుగుతున్న కొద్దీ జీవితంలో కొత్త స్నేహాలకు అవకాశం ఉండదు. ఎందుకంటే వయసు పెరుగుతున్న కొద్దీ మనిషిని ఒంటరితనం కమ్ముకుంటుంది.

-రోచ్ ఫోకాల్డ్

# పెట్టుబడులు వెల్లువాయె!

అంతర్జాతీయ సంస్థల నుంచి వెల్లువలా వస్తున్న పెట్టుబడులు తెలుగు రాష్ట్రాల ప్రగతికి శుభ సూచకం. దావోస్‌లో మూడు రోజుల పాటు జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీ అయి వారిని ఆకట్టుకోవడంలో కృతకృతులయ్యారు. గతానికి ఇప్పటికీ తేడా ఏమిటంటే రెండు రాష్ట్రాలలో పారిశ్రామిక ప్రగతికి ఉన్న అనుకూల అంశాలను ఏకరువు పెట్టడంలో ప్రభుత్వ బృందాలు కూడా ఒక అడుగు ముందుకేశాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు విభజిత రాష్ట్రంలోఆంధ్ర ప్రదేశ్ వనరులు, వసతుల ప్రాధాన్యతలను తనదైన శైలిలో వివరించారు. అనూహ్యంగా పెట్టుబడుల సమీక రణలో మనసుపెట్టి సింగపూర్, దావోస్ పర్యటనలను విజయవంతంగా పూర్తి చేసుకొని వచ్చిన రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ రైజింగ్ విజన్‌ను వారికి స్పష్టంచేశారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,రీజినల్ రింగ్‌రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కాముక నిర్ణయాలే దావోస్ పెట్టుబడుల ఆకర్షణకు దోహదపడ్డాయి.ఒకప్పుడు కోస్తాతీరం, హైదరాబాద్, విశాఖ పట్టణం పోర్టు వంటి అంశాల ప్రాతిపదికన బిజినెస్ ప్రమోషన్ చేస్తే ఇప్పుడు ప్రాంత హంగులు మారి,కొత్త రంగులద్దుకోవడంతో అంతే స్థాయిలో ప్రమోషన్ చేయాల్సి వచ్చిందనే చెప్పాలి. తెలంగాణ రైజింగ్ విజన్‌తో కొన్ని రోజులక్రితం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీపాదరావుల బృందం సింగపూర్‌లో పెట్టుబడుల సమీకరణకు వెళ్లి మంచి మంచి ప్రతిపాదనలతో అదే స్ఫూర్తితో దావోస్‌కు వెళ్లారు.ఎవరెవరు ఏ రాష్ట్రానికి సంబంధించి ఎన్నెన్ని ప్రతిపాదనలు చేసి ఆకట్టుకున్నా పలువురు పారిశ్రామిక దిగ్గజ కంపెనీలు మన ప్రాంతానికి రావడానికి ఆసక్తి చూపడమే తొలిఅడుగు. దావోస్‌లో పెట్టుబడుల ప్రతిపాదనలు ఆయా రాష్ట్రాలనుస్వర్గధామం చేయగలవు. అందుకే తెలుగు రాష్ట్రాల బృందాలు ఎంతో పటిష్టమైన సూచనలు, సలహాలు, ఆకర్షించే అంశాలతో తరలివెళ్లాయి. ప్రపంచ ఆర్థికసదస్సులో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులిద్దరూ ఏపి బ్రాండ్ ఇమేజి విజన్ 2047 లక్ష్యం ఒకరిదైతే, తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్ యోచనతో మరొకరు ముందుకు సాగారు. వారు కలవని కంపెనీ అధినేతలేరు. కలవని పారిశ్రామిక దిగ్గజాలు లేరు. ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే తాజాగా కోస్తా తీరం పొడవు పెరగడం సానుకూలాంశం. గతంలో 976 కి.మీ ఉండేది. ఇప్పుడది 1024కి పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజా వినియోగ వస్తువుల తయారీలో అందె వేసిన సంస్థ హిందూస్థాన్ యూనిలీవర్ సంస్థకి ఉత్పత్తులు ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ,హోమ్‌కేర్ తయారీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోవచ్చే వ్యవసాయోత్పత్తులను వినియోగించుకోవచ్చునని ఆంధ్రా సిఎం చంద్రబాబుప్రమోట్ చేశారు. ఏపిలో రూ.330కోట్లతో ఏర్పాటు చేయాలనుకున్నపామాయిల్ ఫ్యాక్టరీని ఆంధ్రప్రదేశ్ అనువైనదిగా భావిస్తోంది.తెలంగాణలో కూడా ఈ ప్రతిపాదన ఉంది.అయితే విశాఖ పట్టణంలో బ్యూటీ పోర్ట్‌ఫోలియోకి సంబంధించిన టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమని నిర్దేశించారు. వివిధదేశాలకు చెందిన 15మంది ప్రపంచఅత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై తమ రాష్ట్రాలలో పరిశ్రమలుస్థాపిస్తే ఒనగూరే సదుపాయాలు,ప్రయోజనాలు, గురించి వివరిస్తూనే వారి దృష్టిని మనవైపు మళ్లించగలిగారు.ఎవరి ప్రయత్నం వారిది.మార్బ్ నుంచి మైక్రోసాఫ్ట్ దాకా ప్రపంచ శ్రేణి సంస్థల పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాలు చేశారు. ఈసారి దావోస్ సమావేశాల్లో భారత్ నుంచి ఎన్నిరాష్ట్రాలు ఏయే ప్రతిపాదనలతో వచ్చినా భారత్ అజెండా ఒకటేనని స్పష్టంచేశారు. ప్రపంచానికే భారతదేశం టెక్నాలజీ అందిస్తోందని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ వెలుగొందుతోందని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబునాయుడు వేదిక సమావేశాల్లో వివరించారు. దావోస్ నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు దేశంలోని అన్నిరాష్ట్రాలు పోటీపడుతున్నా టీమ్ ఇండియా స్ఫూర్తి తమలో ఉందని ఈసారి నిర్ద్వంద్వంగా తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ సాధించిన ప్రగతిని, కృషిని పారిశ్రామికవేత్తలకు చాటి చెప్పడం విశేషం. పెట్టుబడుల సమీకరణలో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మనుపెన్నడూ లేని విధంగా 1లక్షా 78వేల 950 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజపారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. గత యేడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆనాటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లమేరకు ప్రతిపాదనలు వచ్చాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న కంపెనీలు విప్రో,ఇన్ఫోసిస్, అమెజాన్ వంటి సంస్థలు తమ విస్తరణ చేపడితే ఎన్నోవేల మందికి ఉద్యోగకల్పన జరుగుతుంది.దావోస్‌ఒప్పందాలన్నీ ఫలవంతమై యూనిట్ల స్థాపనజరిగితే ఒక్క హైదరాబాద్ లోనే 49,500ఉద్యోగాలు వస్తాయి.ఎన్ని సంస్థలువచ్చినా స్వీకరించేందుకు, వారికి భూ కేటాయింపులు చేసేందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాలు సిద్ధంగానే ఉన్నాయి. ఆర్టిఫిషియల్ డేటాసెంటర్‌ల హబ్‌గానూ, సాఫ్ట్‌వేర్ ఐటి కంపెనీల విస్తరణ ప్రణాళికలకు అనుగుణంగా నిర్ణయం తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రథమ ప్రయారిటీనిస్తోంది. ఇవన్నీవస్తే కనుక ఏమాత్రం అవస్థలు లేకుండా తక్షణమే నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది. ఆయా రాష్ట్రాలలో వనరులు, వసతులు రీత్యా రెండు రాష్ట్రాలు తమ ఎంపికలకు ప్రాధాన్యమిస్తున్నాయి. పెట్టుబడుల సంఖ్య కన్నా సమృద్ధతే ముఖ్యంగా ముందుకు సాగితే లభించేవన్నీ సత్ఫలితాలే.

పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమిసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.



నానీ పాల్కీవాలా

మనస్సును ఆరోగ్యకరమైన ఆలోచనలతో నింపండి. అవే జీవితాన్ని సుఖమయం చేస్తాయి.



విల్‌కిన్స్

## ప్రజావాక్కు



### సామాన్యులకు అందని సినీ వినోదం

ఒకప్పుడు పండుగ వస్తే కుటుంబ సమేతంగా అందరూ కలిసి సినిమాలకి వెళ్ళేవారు కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. రాష్ట్ర ప్రభుత్వతప్పిదాలు కారణంగా ప్రస్తుతం సామాన్యుడికి ఇప్పుడా సినీ వినోదం లభించడం లేదు. కుటుంబ సమేతంగా ఒక సినిమాకి వెళ్ళాలి అంటే దాదాపు 1800 నుండి 2000రూపాయల వరకూ ఖర్చుఅవుతుంది. ప్రతీ సినిమా టికెట్ ధర రూ.250 పైనే వుంటుంది. అందుకే సినీవినోదం అనేఆలోచనకు సామాన్యులు పూర్తిగా దూరమైపోయారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని సినీ థియేటర్ లీజు యాజమాన్యాలు అవకాశం వచ్చింది దోచేయ్ అన్న చందంగా తయారయ్యారు.టికెట్లను అధికరేట్లకు అమ్ముకోవచ్చని ప్రభుత్వం ఇచ్చిన చిన్న అవకాశాన్ని వారు పెద్ద అవకాశంగా చేసుకుంటున్నారు. టికెట్లను అధిక రేట్లకు విక్రయించే థియేటర్ల పై చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### సెల్ఫ్ డిక్లరేషన్ మంచిదే

స్కూల్, కాలేజీ అడ్మిషన్ కోసం దరఖాస్తు ఏదైనా ఉద్యోగం పొందాలంటే దానికోసం దరఖాస్తులతోనే తీసుకోవాలంటే దరఖాస్తు ఇలా ప్రతీ దానికి దరఖాస్తు తీసుకుంటున్నారు. అలాగే రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుంటోంది. ఈ దరఖాస్తుల్లో రైతులకి సంబంధించిన వివరాలు ఉంటాయి. కాబట్టి అటు ప్రభుత్వం రైతులు మోసపోయే అవకాశం ఉండదు. పేద రైతులు లబ్ధిపొందుతారు.గతబి.ఆర్.ఎస్‌ప్రభుత్వ హయాంలో నియమ నిబంధనలు లేకపోవడంతో అనర్హులు, ఎవరు పడితేవారు ఈపథకాన్నిఅందుకుని ప్రయోజనం పొందారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### మరో డీ.ఎస్సీపై భారీ ఆశలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అనేక ఉద్యమాల ఫలితంగా2017లో 8792పోస్టులకు డీ.ఎస్సీ( టిఆర్టి) నోటిఫికేషన్ జారీ అయింది. మళ్ళీ 6 సంవత్సరాల తర్వాత అభ్యర్థుల పోరాటాల ఒత్తిడి ద్వారానే మరో నోటిఫికేషన్ 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు 15 వేల ఖాళీలు అప్పట్లో ఉన్నప్పటికీ కేవలం 5వేల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. కొన్ని జిల్లాల్లో అభ్యర్థులు జాయిన్ కాకుండా కొన్ని పోస్టులు మిగిలినాయి.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### కల్లు దుకాణాలు బంద్ చేయాలి

చంద్రబాబు హయాంలో బ్రాంది, విస్కీ అమ్మకాలు జోరుగా సాగాయి.వాటితోపాటుకల్లుకూడా ఎక్కడపడితే అక్కడదొరికేది. ఇది చాలా చౌక కావడంతో పేదలు, నిరుపేదలు దాన్ని బాగా లాగేసేవారు. రోగాలబారినపడ్డారు. ఎంతోమంది అర్థాంతరంగ చనిపోయారు.తనహయాంలో ఇలాంటివి జరగకూడదనే ఆలోచనతో వై.యస్ రాజశేఖర్‌రెడ్డికల్లు దుకాణాలను మూయించేసారు. కల్తీ కల్లు అమ్మకాలను నిరోధించారు. అయితే 2014లో కె.సి.ఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే కల్లు దుకాణాలను తెరిపించారు. దీంతోకథ మొదటికొచ్చింది. రోగాలు, మరణాలు మళ్లీ మొదలయ్యాయి. ఈ పరిస్థితికి కె.సి.ఆరే కారణం.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల అభివృద్ధి కమిటీలు అవసరం

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ గురుకులాల విద్య, వైద్యం, మౌలిక వసతులు ఉత్తీర్ణత శాతం వంటి అంశాలలో అభివృద్ధి సాధించడానికిగాను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నుండి జూన్ 13నుండి ప్రతిజిల్లాలో అభివృద్ధి కమిటీలు నియమించాలి. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకులాలలో అభివృద్ధి కమిటీలను టీచర్స్ లెక్చరర్స్ నుండి కొంతమందిని ఎంపిక చేసి గురుకుల అభివృద్ధి కమిటీలుగా నియమించాలి.ప్రతివారం ప్రతి నెల మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, ప్రతి గురుకులం సందర్శించే విధంగా సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించే విధంగా అభివృద్ధి కమిటీలు పనిచేస్తాయి. అభివృద్ధి కమిటీలలో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు మహిళలు సామాజిక వర్గాలనుండి ప్రతికమిటీలో ప్రాధాన్యత కల్పించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అహంకారం కూడదు

రాజకీయ నాయకులు పదవుల్లో ఉన్నన్నాళ్లు అహంకారంతో విర్రవీగుతారు. అహంకారంలో కళ్లు మూసుకుపోయి తప్పులు చేస్తారు.వాటిపై విచారణలు,దర్యాప్తులు మొదలుకాగానే తాము ఏ తప్పు చేయలేదని ప్రత్యర్థులు తమపై కుట్రలు పన్నులూ రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారని అహంకారంగా సమాధానం ఇస్తారు. అణువణువునా అహంకారం పదవులు పోయినా వారిలో ఉన్న అహంకారం మాత్రం ఎక్కడికి పోదు. అందుకే కొత్త చట్టాలు కూడావారిపై జాలి,దయచూపడం లేదు.వారి అహంకారానికి తగ్గ తీర్పులు ఇస్తున్నాయి.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు

**రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కోరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ, ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలం గడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ఇతరత్ర ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకు కావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.**

దామెర్ల సాయిబాబ

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటడం లేదంటారు. వ్యవసాయం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమం కోసం మరెన్నో కార్యక్రమాలు చేపడుతున్నా అన్నదాతల జీవన విధానంలో ఆశించిన మార్పులు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంత చేశామని చెప్పుకున్నా దేశంలోని రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా, కారణాలు ఏమైనా రైతు ఎంతోకాలంగా బలైపోతూనే ఉన్నాడు. తోటి మనుషులు చేస్తున్న దగాతోపాటు ప్రకృతి ఎందుకో ఏమో కానీ రైతులపై పగబట్టి పంతం పూని దెబ్బమీద దెబ్బ కొడుతున్నది. అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరి కొన్ని చుక్కనీటి కోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలు అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణ దేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కూడా కటకటలాడాల్సిన దురదృష్టపు పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఈసారి కూడా దేశవ్యాప్తంగా దాదాపు నాలుగైదు వందల జిల్లాల్లో కరవు ఛాయలు కన్పిస్తున్నట్లు చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఏ రైతు ఎవరి దయాదాక్షిణ్యాల మీద బతకాలని కోరుకోవడం లేదు. కోరుకోడు కూడా. వారికి న్యాయబద్ధంగా రావాల్సింది వారికి సకాలంలో అందిస్తే చాలు. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇప్పిస్తే చాలు. నాసిరకం, నకిలీల ఎరువులు, విత్తనాలతో దగా చేయకుండా ఉంటేచాలు. కానీ ఆ బాధ్యతలను నిర్వహించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఆ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలు కావడానికికారణం అవుతున్నాయి. ఈ విషయాలన్నీ విస్మరించి ఏదో చేస్తామని ప్రకటించడం ఎంతవరకు న్యాయమో ఆలోచించాలి. దేశంలో రాయితీల పేరుతోనో, సబ్సిడీల పేరుతోనో కోట్లాది రూపాయలు రైతుల కోసం ఖర్చుపెడుతున్నారు. ఎన్ని పథకాలు ప్రకటించినా, సబ్సిడీలు ఇస్తున్నా, పెట్టుబడిసహాయం అందిస్తున్నా వ్యవసాయరంగం కోలుకోలేకపోతున్నది. తెలంగాణలో సైతం రోజూ రైతులు, అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. ఈ ఆత్మహత్యలపై అధ్యయనం చేసేందుకు మాజీ వ్యవసాయశాఖా మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేశారు. అన్నదాతల ఆత్మహత్యలకు కారణాలు, కారకుల గురించి పరిశోధించి, పరిశీలించి అధ్యయనం చేయాల్సిన అవసరం లేదు. వారు ఎందుకు బలవన్మరణాలకు పాల్పడుతున్నారో అందరికి తెలిసిందే. మొత్తం వ్యవసాయరంగానికి మూలం విత్తనాలు. ఎరువులు, గిట్టుబాటు ధర. అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు. మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత కీలకమైనవి. నాణ్యమైనవిత్తనాలు, సరసమైన ధరలకు సకాలంలో రైతులకు అందించాలి. ఆ కోణంలో ప్రయత్నం చేస్తున్నట్లు గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చెబుతూనే ఉన్నారు. కానీ వాస్తవ పరి

ఒక్క మాట

స్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి. నాసిరకం, నకిలీ విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్య రానురాను తీవ్రరూపం దాలుస్తున్నది. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి మొత్తం పెట్టుబడి పెట్టి శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకానివో, లేక నకిలీవో అని తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు. మళ్లీ పెట్టుబడికి అప్పుతెచ్చే మార్గంలేక మరో తోవలేక ఆత్మాభిమానం చంపుకొనిఅప్పుల వారి ముందు తలవంచుకొనలేక అన్నదాతలు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఒకరుకాదు, ఇద్దరుకాదు దేశవ్యాప్తంగా వేలాదిమంది నేల తల్లిని నమ్ముకున్న హాలికులు అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు. ఇదేదో ఈ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలు కాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూ వస్తున్నదే తప్ప తగ్గడం లేదు. మొన్న పొగాకు రైతులు, నిన్న పత్తిరైతులు, మిర్చి రైతులు పండ్లతోటల రైతులు ఇలా ఒక్కరేమిటి అన్ని పంటలు పండించేరైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఉన్నారు. వ్యవసాయరంగాన్ని ఇంత సంక్షోభంలోకి నెడుతున్న ప్రధాన కారణాల్లో ఒక్కటైన ఈ నకిలీ, నాసిరకం విత్తనాలను నిర్మూలించేందుకు గత రెండు మూడు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతున్నా, కేసులు పెడుతున్నా అవి ఆగడంలేదు. చట్టంలోనే లోపముంది. విత్తన చట్టం అన్నదాతలకంటే దళారులకే ప్రయోజనకరంగా ఉందనే ఆరోపణలను కొట్టివేయలేం. వాస్తవంగా ఆయారాష్ట్రాల వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలు సేకరించి పరీక్షిస్తే తప్ప ఈవిత్తనాల నకిలీ అక్రమ వ్యాపారం గురించి బయటపడే అవకాశం లేదు. ఇందుకు అవసరం మేరకు ప్రయోగశాలలు లేకపోవడం, అవినీతి చోటు చేసుకోవడంతో క్షేత్రస్థాయిలో సమస్యలు పీడిస్తున్నాయి. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ,నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారకమందులు సరఫరా చేసేవారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఇకపోతే అన్నింటి కంటే ముఖ్యమైంది, మూలమైంది గిట్టుబాటు ధర. వ్యవసాయరంగంలో పెట్టుబడికి అవసరమైన ఎరువులు, క్రిమి సంహారక మందుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. కేంద్ర పెద్దలు పెంచిన డీజిల్‌ధర వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.గతంలో గంటకు ట్రాక్టర్ దుక్కులు దున్నేందుకు ఆరువందలుఉండగా ఇప్పుడు ప్రస్తుతం అది పద్నాలుగు వందలకుచేరింది. కూలీలరేట్లు అందుకోలేనంతగా పెరిగిపోయాయి.గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏ మేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగాన్ని మాత్రం కోలుకోలేకుండా చేస్తున్నది. దీంతో ఎంతో కష్టపడి వ్యయప్రయాసలకులోనై సాగుచేసినా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అమ్మినా ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు. సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనలతో అసలు వ్యవసాయానికే మంగళం పాడుతున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ వాస్తవాలు నేతలకు తెలియంది కాదు. అయినా ఏమీ చేయలేని పరిస్థితి అంతెందుకు విత్తన చట్టాన్ని మరింత పటిష్టం చేస్తామని ప్రకటనలు ఇచ్చిన పెద్దలే ఆచట్టం పార్లమెంటులో ఆమోదం పొందకుండా మోకాలొడ్డుతున్నారంటే ఏమనుకోవాలి? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెపుతున్న మాటలకు అధికారంలోకి వచ్చిన తరువాతస్వరం మారిపోతున్నది. ఇలాఅన్నదాతల జీవితాలతో ఆటలాడు కోవడం ఏనాటి నుండో ప్రారంభమైంది. ఇలా రైతు బతుకులతో రాజకీయాలు ఆడడంఏమాత్రం సమంజసం కాదు. ఏదిఏమైనా రాజకీయాలకు అతీతంగా ఆశ్రిత పక్షపాతం లేకుండా కోరడా ఝుళిపించగలిగితేనే వీటికి అడ్డుకట్టవేయగలుగుతారు. అంతేకానీ తమది రైతుల ప్రభుత్వం, తాము అన్నదాతల పక్షమంటూ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామంటూ వాచావాత్సల్యంతో కాలంగడిపితే రైతులకు న్యాయం జరగదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తనచట్టాన్ని బయటకు తీయాలి. రైతుల ప్రయోజనాలు కాపాడేవిధంగా ఆ చట్టాన్ని రూపొందించాలి. ఇతరత్రా ఎంత అభివృద్ధి చేసినా మనిషి జీవనానికి ఆహారం తప్పనిసరనే విషయాన్ని విస్మరించరాదు. ఇంతపెద్ద జనాభాకుకావాల్సిన పంటలు ఆ రైతుల 'చెమట' పుణ్యమేనని గుర్తుంచుకోవాలి. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏకోణంలోచూసినా దేశానికి క్షేమం కాదు. వారికున్న ఒక్క ఉపాధి వారిపాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ●

# పర్యాటక పరిశ్రమకు అపూర్వ ఆదరణ!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో 5వ అతి పెద్ద పర్యాటక మార్కెట్ కలిగిన దేశంగా భారత్ నిలుస్తూ 2027 నాటికి 3వ అతి పెద్ద పరిశ్రమగా పర్యాటకాన్ని నిలపడానికి జోరుగా పథక రచనలు అమలు జరుగుతుండడం హర్షదాయకం. భారత పర్యాటక రంగంలో సాంస్కృతిక, సాహస, పర్యావరణ లేదా ఎకో,వైద్య, వంట, క్రీడ, గ్రామీణ, ఆధ్యాత్మిక, వ్యాపార పర్యాటక విభాగాలు దేశ వైవిధ్యత, వారసత్వ సంపద, సమాజ అందాలను పర్యాటకులకు కనులవిందు చేస్తున్నాయి. దేశ ఆర్థికాభివృద్ధి, పర్యాటక కేంద్రాల అభివృద్ధి, స్థానిక ఆర్థికపరిపుష్టి, ఉద్యోగ కల్పన, జిడిపీలో వృద్ధి, ప్రాంతీయ అభివృద్ధి, సాంస్కృతుల సంరక్షణ, విదేశీ మారక ద్రవ్యం, సాంస్కృతిక వినిమయం, మౌలిక వనరుల కల్పన లాంటి ప్రయోజనాలతో పర్యాటకం దేశ అభ్యున్నతికి తనవంతు బాధ్యతను నిర్వహిస్తున్నది.2024 ట్రావెల్‌టూరిజం అభివృద్ధి సూచిక ప్రకారం 119 దేశాల జాబితాలో భారత్‌కు 39వ స్థానం కల్పించబడింది. ఇదే జాబితాలో 2021లో భారతదేశ స్థానం 54గా నమోదు అయ్యింది. పర్యాట పరిశ్రమ ప్రాధాన్యాన్ని గుర్తించి ఆ రంగాన్ని దిన దినం సమగ్రాభివృద్ధి చేయడం, దేశ ఆర్థికానికి ఊపిరులూదడం, సంస్కృతి వారసత్వ సంపదలను కాపాడడం, దేశ విదేశీ పర్యాటకులను ప్రోత్సహించడం లాంటి అంశాలను అవగాహన కల్పించడానికి ప్రతి ఏటా 25 జనవరి రోజున జాతీయ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తారు.స్వతంత్ర భారతంలో ఇంక్రెడిబుల్ ఇండియా లేదా అపురూప భారతం అనే నినాదంతో పర్యాటక రంగానికి పెద్ద పీట వేయాలని భావించి1948లో జాతీయ పర్యాటక దినంప్రారంభించారు. జాతీయ పర్యాటక దినం2025 ఇతివృత్తంగా సమ్మిళిత అభివృద్ధిలో పర్యాటకం అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పర్యాటక పరిశ్రమ విస్తరణతో ఆయా ప్రాంతాల అన్నివర్గాల ప్రజలు లాభపడడంతో సమ్మిళిత అభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. 2019లో భారతంలో పర్యాటక ద్రవ్య వినియోగం 127బిలియన్ డాలర్లు ఉండగా, 2023లో 174 బిలియన్ డాలర్లకు పెరిగింది.పర్యాటక పరిశ్రమతో దేశ ఆర్థికాభివృద్ధి ఎంతగానో జరుగుతున్నది. దేశ పర్యాటక పరిశ్రమ గత ఏడాది 21 ట్రిలియన్ల జిడిపికి జమకాగా, 43 మిలియన్ల ఉద్యోగాలు కల్పించబడి, 2023-24లో 2.3 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం లభించడం విశేషంగా చెప్పుకోవాలి. భారత పర్యాటకంలో 65శాతం వరకు తమిళనాడు, యూపీ, మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ అనే ఐదు రాష్ట్రాలు మాత్రమే నమోదు చేసుకుంటున్నాయి.కుంభమేళా లాంటివి కూడా విశేషంగా దేశ విదేశ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రయాగ్ రాజ్‌లో నిర్వహిస్తున్న 45 రోజులమహా కుంభమేళాకు దాదాపు 40 కోట్ల భక్తులు హాజరవుతారని అంచనా వేశారు. ఆర్థికాభివృద్ధితో పాటు ఉద్యోగ కల్పన, స్థానిక ప్రదేశాల అభివృద్ధి, మౌలిక వసతుల పెంపు, లాంటివి పర్యాటక పరిశ్రమతో సుసాధ్యం కావడం వల్ల ఆ రంగాన్ని మరింత విస్తరించడానికి ప్రభుత్వాలతో పాటు సాధారణ పౌర సమాజం కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించాలి. ●

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటువాక్కు

సుంకవల్లి సత్తిరాజు

భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలక భూమిక వహిస్తున్నాయి. ఓటరు ప్రజాస్వామ్యానికి ఊపిరి. 'ఓటు హక్కు' ప్రజాస్వామ్యంలో ప్రజలకు దక్కిన వరం. ఈ వరాన్ని సద్వినియోగపరుచుకుని తమ జీవితాలను తీర్చుదిద్దుకోవడంలోనే ఓటరు విజ్ఞత ఆధారపడి ఉంది. బాధ్యత మరచి, ఓటరు డబ్బుకు అమ్ముడుపోతే, ప్రజాజీవితాలు తల్లక్రిందులవుతాయి. ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది. ప్రభుత్వాలను,ప్రజా ప్రతినిధులను ప్రశ్నించే హక్కు కోల్పోతే ప్రజాసమస్యలు ఎలా పరిష్కారమవుతాయి.ప్రజాస్వామ్యవ్యవస్థ మాత్రమే భారత్‌కు అన్నివిధాలా శ్రేయస్కరం. ప్రజాస్వామ్యానికి ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్న దృష్ట్యా, ఎన్నికలు సజావుగా జరిగితేనేప్రజాస్వామ్యం మనగలుగుతుంది. ఎన్నికలు సక్రమంగా జరగకపోతే, ప్రజలకు ప్రజాస్వామ్యం దూరమవుతుంది. ప్రజా ప్రతినిధులపై ప్రజలకు పట్టుకోల్పోతుంది. నియంతృత్వం ప్రబలుతుంది. కేవలం 5 సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికైన ప్రభుత్వాలు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడడం గత కొన్ని దశాబ్దాలుగా చూస్తున్నాం. ప్రజలను కూడా బెదిరించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ ధోరణి ప్రజాస్వామ్యానికిఅత్యంత ప్రమాదకరం. కేంద్రం,రాష్ట్రాల మధ్య రాజకీయ విబేధాలతో వర్తమాన రాజకీయాలు రావణకాష్టంగా రగులుతున్నాయి. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలుగుతున్నది. ఎన్నికల్లోఎవరు గెలిచినా,ఎవరు ఓడినా క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలి. కక్షసాధింపు చర్యలను అన్ని రాజకీయ పార్టీలు వదలిపెట్టాలి. దేశ శ్రేయస్సు, రాష్ట్రాల భవిష్యత్తు, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని, రాజకీయ నాయకులు విశాల దృక్పథంతో మెలగాలి. ఓటరును ప్రలోభపెట్టి, ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించడం ప్రజల దీర్ఘకాల ప్రయోజనాలకు ప్రమాదకరం. వర్తమాన రాజకీయాల్లో డబ్బు,మద్యం లేకపోతే ఎన్నికల్లో గెలిచే పరిస్థితులు లేవన్నమాట వాస్తవం. రాజకీయాలు అవినీతి మయమైపోతున్నాయి. రాజకీయాలను అక్రమ సంపాదనకు దగ్గర మార్గంగా ఎంపిక చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డబ్బు పంచకుండా నిజమైన మేధావులు, దార్శనికులు,నిజాయితీపరులు, సేవా దృక్పథం గల వ్యక్తులు ఎన్నికల్లో పాల్గొని గెలిచే అవకాశాలుకలగాలి. ఇందుకు ఎన్నికల యంత్రాంగం పటిష్టంగా రూపుదిద్దుకోవాలి.రాజకీయాలకు అతీతంగా పూర్తిస్థాయి స్వతంత్ర వ్యవస్థగా ఎన్నికల సంఘం రూపాంతరం చెందాలి. ఎన్నికల వ్యవస్థలోను, ఎన్నికల అధికారుల విషయంలోను, ఎన్నికల నిర్వహణ విషయంలోను ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. నీతి, నిజాయితీ,సచ్చీలత,పారదర్శకత కల వారిని ఎన్నికల సంఘంలో నియమించాలి. ఎన్నికల ప్రధానాధికారి, ఇతర సభ్యుల నియామకంలో వినూత్న మార్పులు జరగాల్సిన అవసరం ఉంది. ఎన్నికల సంఘం నిష్పాక్షికతనుబట్టే ఎన్నికల సక్రమ నిర్వహణ ఆధారపడి ఉంటుంది. ఓటర్లు విజ్ఞత ప్రదర్శించకుండా కేవలం ఉచిత పథకాలకు ఆకర్షితులై, అభివృద్ధికి దూరమవుతున్నారు. ప్రజలు తమకు కావలసిన మౌలిక అవసరాలను పొందలేకపోతున్నారు.విద్య వైద్యం,పరిశుభ్రమైన త్రాగునీరు ప్రజలకు ఉచితంగా అందించాలి.రోడ్లను నిర్లక్ష్యం చేయకూడదు. ఓటరు ప్రథమ ప్రాధాన్యత అభివృద్ధి కావాలి.ఉపాధి అవకాశాలు పెరగాలి. సంక్షే




మ పథకాలు పరిమితంగా ఉండాలి. అవి కూడా నిజమైన అర్హులకే లభించాలి. ఉచిత పథకాలకు బదులు నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలకు అందుబాటులోకి రావాలి. ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ లభించాలి. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకపోతే భవిష్యత్తులో ఆహార భద్రత ప్రశ్నార్థకమవుతుంది. ఓట్లు వేసే ముందు ప్రజలు అన్ని విషయాలపై కూలంకషమైన అవగాహనకు రావాలి.సంక్షేమ పథకాల పేరుతో చేసే అప్పులు, వాటిపై చెల్లించే వడ్డీలు రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు భరించరు. ప్రభుత్వాలు చేసే అప్పుల భారం ప్రజల నెత్తిపైనే పడుతుంది.ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు,ఆయా పార్టీల అభ్యర్థులు ఓటర్లకు ఖర్చు పెట్టే డబ్బంతా అంతిమంగా ప్రజలేభరించాలి.ఈ విషయాన్ని ఓటర్లు గమనించాలి. డబ్బుకు అమ్ముడుపోకుండా ఓటు విలువ గుర్తించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. ప్రజాస్వామ్యం స్వేచ్ఛకు ప్రతిరూపం. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధం.ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రభువులు కారు. కేవలం ప్రజా సేవకులే అన్నభావం గుర్తుంచుకోవాలి. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. రాజకీయ వైరుధ్యాలు ప్రజాజీవనానికి ప్రతిబంధకం కారాదు. ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ప్రజాభిప్రాయానికి ప్రతిబింబం. ప్రజల అభిప్రాయాలుఆయా ప్రభుత్వాల పరిపాలనా విధానాలను బట్టి తారుమారు కావడం సహజం. ఈ సత్యాన్ని అన్ని రాజకీయ పక్షాలు గమనించాలి. ప్రజలు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.143 కోట్ల జనాభాతో భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా అవతరించింది. భిన్న మతాలతో, విభిన్న కులాలతో, సంస్కృతులతో ప్రత్యేకతను సంతరించుకున్న భారతావనికి నియంతృత్వం,అధ్యక్షతరహా పాలనా సరికాదని ఆనాడే మన పెద్దలు భావించారు. ప్రజాస్వామ్య పద్ధతే శ్రేయస్కరమని, ప్రజాస్వామ్య వ్యవస్థలోనే అన్నివర్గాల ప్రజలకూ సమన్యాయం జరుగుతుందని భావించారు.ప్రజాభీష్టం ప్రకారమే పాలన జరగాలని, ప్రజలెన్నుకున్న ప్రతినిధుల ద్వారానే పాలన జరగాలనేది ప్రజాస్వామ్య మూలసిద్ధాంతం. భారత దేశ ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఎలాంటి వివక్షత లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.యువత ఆలోచనలు, పెద్దల అనుభవాలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఓటుహక్కు అందుకు మార్గం సుగమం చేస్తుంది. ప్రజాస్వామ్యం పదికాలాలు వర్ధిల్లడానికి ఓటు హక్కు ఒక మహత్తర అవకాశం.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలుప్రధానమైనవి. అలాంటి ఎన్నికలను ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సజావుగా నిర్వహించడానికి ఓటర్ల హక్కులను కాపాడడానికి ఒక స్వతంత్ర చట్టబద్ధమైన ఎన్నికల సంఘం 1950వ సంవత్సరం, జనవరి 25 వ తేదీన ఏర్పడింది. ఎన్నికల సంఘం ఏర్పడిన జనవరి 25 వ తేదీని జాతీయ ఓటరు దినోత్సవం"గా 2011 వ సంవత్సరం నుండి అధికారికంగా నిర్వహిస్తున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు విజ్ఞతమీదే దేశ, రాష్ట్రాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఓటుహక్కు ప్రజల జీవితాలను ప్రభావితంచేస్తుంది. భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటుహక్కును దుర్వినియోగం చేసుకోరాదు.అయితే నేటి మన ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్యంపై ప్రజలకున్న నమ్మకాన్ని వమ్ముచేస్తున్నాయి. ఎన్నికల్లో ధనం, మద్యం ప్రజాస్వామ్యాన్ని శాసించడం దురదృష్టకరం. ఎన్నికలలో గెలవడానికి రాజకీయ పక్షాలన్నీ అడ్డదార్లు త్రొక్కుతున్నాయి. ప్రజాస్వామ్యస్ఫూర్తిని పరిహాసప్రాయం చేస్తున్నాయి. యథాశక్తి ఓటరు కూడా ధనప్రభావానికి లోనౌతున్నాడు. డబ్బుకు అమ్ముడు పోయిన వ్యక్తులు ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కును కోల్పోయినట్టే. ఓటు విలువ గుర్తిస్తేనే ప్రజా ప్రయోజనాలు కాపాడబడతాయి. విద్యావంతులు, పట్టణ ప్రాంత ప్రజలు ఎన్నికల్లో ఓట్లు వేయడానికి నిరాసక్తత చూపిస్తూ, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం హాస్యాస్పదం. ఈ విధానం మారాలి. ●

## వక్ఫ్ జెపిసి సమావేశంలో నిరసన

# పదిమంది విపక్ష ఎంపిల సస్పెన్షన్



**న్యూఢిల్లీ, జనవరి 24:** వక్ఫ్‌బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ ప్యానెల్‌లో పది మంది విపక్ష ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. వీరిలో మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ కూడా ఉన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు అనేక సవరణలు సూచిస్తోందని, వక్ఫ్‌బోర్డుల పనితీరును కూడా మార్చివేస్తోందని, ముస్లిమేతర వ్యక్తులు, కనీసం ఇద్దరు మహిళాసభ్యులను నియమించాలన్న అంశంపై మైనార్టీ ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకించారు. టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ, మజ్లిస్ నేత అసదుద్దీన్ ఒవైసి, డిఎంకె ఎ రాజాలను జెపిసి కమిటీనుంచి ఒకరోజు సస్పెండ్‌చేస్తుననట్లు కమిటీ ఛైర్మన్ ఆదేశించారు. 1955 నాటి వక్ఫ్ చట్టంలోని 44 సెక్షన్లకు అనేక మార్పులను ప్రతిపాదించడాన్ని వీరు వ్యతిరేకించడంతో సస్పెండ్‌చేసారు. జెపిసి శుక్రవారం విచారణ సమయంలో ప్యానెల్ సభ్యులమధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విపక్ష ఎంపిలు సమావేశం ప్రొసీడింగ్స్‌పై తీవ్రనిరసన వ్యక్తం చేస్తూ నినాదాలుచేసారు. తమకు ఈ బిల్లు అధ్యయనం చేసేందుకు తగినంత సమయం ఇవ్వలేదని వాదించారు. జమ్ముకాశ్మీర్ మతపెద్ద మీర్వాయిజ్ ఉమర్‌ఫరూక్ తన వాదనలు వినిపిస్తున్న సమయంలోనే జెపిసి ముందు ఈనిరసనలు జరిగాయి. అధికారంలో ఉన్న బిజెపి సభ్యుల వైఖరి పట్ల విపక్ష ఎంపిలు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ వారిపై ఆరోపణలుచేసారు. హడావిడిగా ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి కారణం వచ్చేనెలలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు ఉండటమేనని విపక్ష ఎంపిలు వాదించారు. కొద్దిసేపు వాయిదాపడిన తర్వాత కూడా మళ్లీ అదేపరిస్థితి కొనసాగింది. మీర్వాయిజ్ ఆధ్వర్యంలోని ప్రతినిది బృందంమళ్లీ ప్యానెల్‌ముందుకు వచ్చింది. అయినా కూడా నిరసనలు ఆగలేదు. టిఎంసి బెనర్జీతోపాటు కాంగ్రెస్‌కు చెందిన నసీర్ హుస్సేన్ కమిటీముందు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. కమిటీ విచారణమొత్తం ఒక ఫార్సు అని అన్నారు. బిజెపికి చెందిన నిషికాంత్‌దూబే అభ్యంతరం చెపుతూ పార్లమెంటరీ సాంప్రదాయాలకు వ్యతిరేకంగా వారి వైఖరి ఉన్నదని మెజార్టీ వాణిని తొక్కిపెట్టేప్రయత్నంచేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బిల్లుకు సవరణలకు తాను మద్దతివ్వలేనని మతపరమైన అంశాల్లోప్రభుత్వ జోక్యం పెరుగుతున్నదని అన్నారు. మా సలహాలు సిఫారసులు పరిగణనలోనికి తీసుకుంటారనే ఆశిస్తున్నామని, ముస్లిం ప్రజానీకాన్ని అణిచివేసే ప్రయత్నాలుచేయరని, మైనార్టీలకు అధికారం లేకుండాచేస్తారని భావించడం లేదన్నారు. కమిటీలో ముస్లిమేతర సభ్యులుండాలని, కనీసం ఇద్దరు మహిళలు ఉండాలన్న సెక్షన్‌ను వ్యతిరేకిస్తున్నారు. ఇక కేంద్ర వక్ఫ్ మండలిలో అయితే ముగ్గురు ఎంపిలు, ఒక కేంద్ర మంత్రి ఉండాలని, ఇద్దరు మాజీ న్యాయమూర్తులు, జాతీయస్థాయిలో ప్రతిష్టకలిగిన నలుగురు వ్యక్తులను, సీనియర్ ప్రభుత్వ అధికారులను నియమించాలని వారు కూడా ఇస్లామిక్ విశ్వాసం ఉన్నవారుగా ఉండకూడదని నిర్దేశించారు. అలాగే వక్ఫ్‌మండలి భూమి తమదేనని చెప్పకూడదని నిర్దేశిస్తోంది. ముస్లింలనుంచి విరాళాలను కూడా కట్టడిచేయాలని మరో సవరణ స్పష్టంచేస్తోంది. కాంగ్రెస్‌కు చెందిన కేసి వేణుగోపాల్‌మాట్లాడుతూ ఈ బిల్లు మతవిశ్వాసాలపై దాడిచేస్తున్నదని ఆరోపించారు. ఒవైసీ, డిఎంకె కణిమొజిలు మాట్లాడుతూ రాజ్యాంగంలోని 15వ అధికరణం, 30వ అధికరణం నేరుగా ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. ఈ కమిటీ వాస్తవానికి నవంబరు 29కల్లా నివేదిక అందించాలని నిర్దేశించినా దడువును పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసే చివరిరోజువరకూ పొడిగించారు. ఈ పొడిగింపును అటు అధికార బిజెపి ఎంపిలు, ఇటు విపక్ష ఎంపిలు కూడా కోరారు.

## అమెరికాలో 500 మందికిపైగా

# అక్రమ వలసదారుల అరెస్టు



**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ వచ్చీ రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపారు. దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని నిర్బంధించే బిల్లుకు ఇప్పటికే అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. తాగాజా ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికిపైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్టు చేశారు. వందల మందిని దేశం నుంచి పంపించేశారు. ఈ వివరాలను శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కరోలిన్ లీవిట్ వెల్లడించారు.
'ట్రంప్ యంత్రాంగం ఇప్పటివరకూ 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేసింది. వీరంతా ఉగ్రవాదం, మాదకద్రవ్యాల రవాణా, లైంగిక నేరాల వంటి కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ఇక, అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. సైనిక విమానాల్లో వందల మంది అక్రమ వలసదారులను దేశం నుంచి బయటకు పంపించేశాం. ఎన్నికల్లో ట్రంప్ ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నారు' అని కరోలిన్ వివరించారు.
జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడి ప్రమాణస్వీకారం చేయగానే.. అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 'గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం' అని ట్రంప్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.
మరోవైపు, ట్రంప్ ఆదేశాలతో దక్షిణ సరిహద్దు రక్షణకు 1,500 మంది తమ సిబ్బందిని పంపుతున్నామని పెంటగాన్ ఇటీవల వెల్లడించింది. ఇదిలా ఉండగా అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తున్న నేపథ్యంలో మెక్సికో తన సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. టెక్సాస్‌లోని ఎల్‌పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది.

# సంతల్లో అద్దెకు మహిళలు!

## మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో దురాచారం



**న్యూఢిల్లీ, జనవరి 24:** సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే అంశం. ఆధునికత పెరుగుతున్న రోజుల్లో నాగరిక సమాజంలో కూడా ఇలాంటి దురాచారాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయంటే అది పాలకుల తప్పిదమే. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌లో కూడా అందులోనూ ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో కూడా ఇలాంటి దురాచారాలు చోటుచేసుకోవడం శోచనీయం. మధ్యప్రదేశ్, రాజస్థాన్ ,గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలో మహిళలను అద్దెకిచ్చే సాంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. మధ్యప్రదేశ్‌లోని శివపురిలో ధడీచాప్రత పేరుతో ప్రత్యేకించి ఒక సంతను కూడా నిర్వహిస్తున్నారు. ఇక్కడ మహిళలను అద్దెకు తీసుకునేందుకు సుదూర ప్రాంతాల నుంచి కూడా పురుషులు వస్తుంటారు. 15వేల నుంచి మొదలైన అద్దె లక్షల వరకూ ఎగబాకుతున్నది. ఈ వ్యవస్థను సాంప్రదాయం అనాలా లేక దురాచారం అనాలో కూడా తెలియని విధంగా పురాతన మూర్ఖత్వ విధానాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా ఈ ఒప్పందాన్ని ఎప్పుడైనా సరే అద్దెకు వెళ్లిన మహిళ రద్దు చేసుకునేలా బాండ్‌పత్రాలు కూడా సిద్ధం చేస్తారు. ఈ సంతల్లో కన్యలకయితే మరింత ఎక్కువధర పలుకుతుంది. ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించే హక్కు ఆ మహిళలకు ఉంటుంది. అద్దెకు వెళ్లిన ఇంట్లో తనకు ఇబ్బందులు ఎదురయినా అసౌకర్యంగా ఉన్నా మరే ఇతర కారణం అయినా సరే ఆమె తన ఒప్పందాన్ని రదు చేసుకోవచ్చు. ఒప్పందంలో ఈ విషయం స్పష్టంగా పొందుపరుస్తారు. పెళ్లికి తగిన యువతి దొరకని వారు ఇంట్లోని వయో వృద్ధుల సంరక్షణకోసం కూడా మహిళలను ఇలా అద్దెకు తీసుకుంటారు. ఇలాంటి ఆచారమే రాజస్థాన్; గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని సామాజాకి వర్గాల్లో ఉంది.
రాజస్థాన్‌లో ఈ సాంప్రదా యాన్ని నటప్రత అని పిలుస్తారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నప్పటికీ ఎవ్వరూ ఫిర్యాదులుచేయరు. చేసినా వారికి ఏదోరకంగా పరిహారం రూపంలో ముట్టజెప్ప డమో లేక బెదిరించో నయాన్నోభయాన్నో గ్రామపెద్దలు ఉపసంహరించుకునేలా ఆతడిని ఒప్పిస్తారు. మహిళల కాంట్రాక్టుకాలం పూర్తం ఐతే రెన్యువల్ చేసుకోవచ్చు. ఎక్కువ అద్దెను కూడా చెల్లించవచ్చు. ఒకవేళ ఉపసంహరించు కోవాలంటే మహిళ ప్రత్యేక అఫిడవిట్ ఇవ్వాలి. మరొకరు ఎక్కువ సొమ్ములిస్తామంటే ఆ మహిళా మొదటి కాంట్రాక్టును రద్దుకూడా చేసుకోవచ్చు. పోలీసులకు ఈ దురాచారం అంతా తెలిసినా కూడా న్యాయపరంగా చట్టపరంగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన యువతులే ఈ దురాచారానికి బానిసలవుతున్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు కూడా ఈ దురాచారంలో కూరుకుపోతున్నారు. జార్ఖండ్, బీహార్, పశ్చిమబెంగాల్‌లనుంచి కూడా అక్రమ రవాణాతో వీరిని తెచ్చుకుంటున్నారు. గుజరాత్‌లో అయితే భరూచ్ జిల్లాలోని నేత్రంగ్ తాలూకాలో రెండేళ్లక్రితం ఇలాంటి సంఘటనే వెలుగులోకి వచ్చింది. మెహసానాలోని ఒక పటేల్‌కు నెలసరి ఎనిమిదివేల వంతున భార్యను అద్దెకు పంపించిన ఉదంతం వెలుగులోకి వచ్చింది.
ఇదేక్రమంలో మెహ సానా, పటాన్, రాజ్‌కోట్, గాంధీనగర్ ఇతర జిల్లాల్లో కూడా ఈ అద్దె వ్యవహారంలోబ్రోకర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. నేత్రంగ్, వాలియా, దేదిపాద, సక్‌బారా, రాజపిపాలా, జఘాదియా ప్రాంతాల్లోని వాసావా తెగకు చెందిన గిరిజన కుటుంబాలు ఎక్కువ వస్తున్నారు. ఈ బ్రోకర్లను అక్కడ చేతియాలుగా పిలుస్తారు. వారంతా బసకాంత, మెహసానా, అహ్మదాబాద్ జిల్లాల నుంచి వచ్చి పటేళ్లకు వీరి యువతులను అద్దెకిచ్చే ఒప్పందాలు తయారుచేస్తారు. ఠాకూర్, పటేళ్ల కుటుంబాలు ఈ యువతులను అద్దెకు తీసుకెళుతుంటాయి. బ్రోకర్లు పటేళ్లనుంచి రూ.65నుంచి 70వేలు ఛార్జి చేస్తే వాసావా కుటుంబాలకు 15వేలనుంచి 20వేలు చెల్లిస్తారు. గిరిజన ప్రాంతాల్లో అయితే రూ.500 నుంచి రూ.60వేలవరకూ ఇస్తారు. ఈ వ్యాపారంలో బ్రోకర్లే నెలకు రూ.1.5 లక్షల నుంచి రూ.2లక్షలు సంపాదిస్తున్నారని అంచనా. ఎవ్వరూ ఫిర్యాదులుచేసేందుకు ముందు కురావడంలేదని అందువల్లనే తామేమీ చేయ లేకపోతున్నామని అంకలేశ్వర్‌కు సంబంధించిన పోలీసులు చెపుతున్నారు. ఉత్తరగుజరాత్, సౌరాష్ట్రల్లోని మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ దురాచారం కొనసాగుతున్నట్లు మానవహక్కుల సంఘాలు ఘోషిస్తున్నాయి. రాజస్థాన్‌లోని పలుజిల్లాల్లో అమలులో ఉన్న ఈ నటప్రతపై జాతీయ మానవహక్కులసంఘం తీవ్రంగా పరిగణించింది. అరికట్టే చర్యలు చేపట్టాలని కేంద్ర మహిళాశిశు సంరక్షణ శాఖతోపాటు ఆనాలుగు రాష్ట్రాలను కోరింది.
రాజస్థాన్‌లోని ప్రతాప్‌గఢ్‌జిల్లాకు చెందిన ఒక వ్యక్తినుంచి ఫిర్యాదులు అందాయి. తన కుమార్తెను కిడ్నాప్ చేసారని ఫిర్యాదు చేయడంతో కేసు చేపట్టిన పోలీసులు అనేక విషయాలు వెలుగుచూసాయి. వీటిని తీవ్రంగా పరిగణించిన జాతీయ మానవ హక్కులసంఘం ఈ దురాచారం మహిళలను కించపరిచేదిగా ఉందని వెంటనే రద్దుచేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది.

## ఉ.కొరియా అధ్యక్షుడు చాలా స్మార్ట్..

# ఆయనతో భేటీ అవుతా: ట్రంప్



**వాషింగ్టన్, జనవరి 24:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్‌తో త్వరలో భేటీ అవుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. గతంలో కూడా వీరిద్దరూ సమావేశమైన విషయం విదితమే. ఇరు దేశాల చర్చలపై తాజాగా ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ స్పందిస్తూ.. 'తప్పకుండా అతడికి నేనంటే ఇష్టం' అని వ్యాఖ్యానించారు. కిమ్ చాలా స్మార్ట్ అని కొనియాడారు. దక్షిణ కొరియా, అమెరికా నుంచి ముప్పు పొంచి ఉందని ఉత్తర కొరియా ఇటీవల ఆరోపించిన నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సమకూర్చుకుంటున్నట్లు ప్యాంగ్‌యాంగ్ కొన్నాళ్ల క్రితం హెచ్చరించింది. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో పట్టువిడుపులతో వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా మరికొన్నిసార్లు చూసీ చూడనట్లు పోయారు. 2019లో వియత్నాంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. కానీ, అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తరకొరియా వెనక్కి తగ్గకపోవడంతో ఆ చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం పెరిగింది. తాజాగా అగ్రరాజ్యం విషయంలో కిమ్ వైఖరి మరింత కఠినంగా మారింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక కూడా ఎటువంటి వ్యక్తిగత దౌత్యాలు నడపకూడదని ఆయన నిర్ణయించారు.
ఉభయ కొరియాల మధ్య కొన్నాళ్లుగా ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. గతేడాది వరుసగా ప్యాంగ్‌యాంగ్ క్షిపణి పరీక్షలు చేయడం, చెత్త బెలూన్లు పంపడం వంటి కవ్వింపు చర్యలతో సియోల్‌తో సంబంధాలు పూర్తిగా దిగజారాయి. కొన్నాళ్ల క్రితం నాటి యుఎస్ విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ దక్షిణ కొరియాలో పర్యటించారు. అదే సమయంలో తూర్పు సముద్రంలోకి కిమ్ సేన బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.

## అమెరికన్లు సైతం మూల్యం చెల్లించుకోవాల్సిందే

### ట్రంప్ టారిఫ్ బెదరింపులపై కెనడా ప్రధాని ట్రూడో



**ఒట్టావో, జనవరి 24:** తమ దేశ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తే అమెరికాలోని వినియోగదారులే అధిక మొత్తం చెల్లించాల్సి ఉంటుందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో హెచ్చరించారు. ఫిబ్రవరి 1 నుంచి కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధించనున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రూడో మరోసారి దీనిపై స్పందించారు. 'జనవరి 20, ఫిబ్రవరి 1, ప్రేమికుల రోజు బహుమతిగా లేదా ఏప్రిల్ 1 ఇలా ట్రంప్ తన నిర్ణయంపై ఎప్పుడు ముందుకెళ్లినా తగినట్లు స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆయన నిర్ణయం అమలు చేస్తే అమెరికా వినియోగదారులే మూల్యాం చెల్లించాల్సి ఉంటుంది. ఈ చర్యలను మేము కోరుకోవడం లేదు ట్రంపే కావాలనుకుంటున్నారు. ఆర్థిక వృద్ధిని పెంచుతానంటూ ఆయన పేర్కొన్న నేపథ్యంలో మాతో వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. కానీ, ఆయన అందుకు విరుద్ధంగా వెళ్తున్నారు' అని ట్రూడో పేర్కొన్నారు. అమెరికాలోని 36 రాష్ట్రాలకు కెనడా అత్యధికంగా ఎగుమతులు చేస్తోంది. నిత్యం 3.6 బిలియన్ డాలర్ల విలువైన వసువులు సరిహద్దులు దాటుతున్నాయి. అగ్రరాజ్యంలో ఒకరోజు వినియోగించే చమురులో దాదాపు నాలుగోవంతు కెనడా నుంచే వస్తోంది. ఇక అగ్రరాజ్యం నుంచి స్టీలు, గాజు ఉత్పత్తులతో పాటు ఫ్లోరిడా ఆరెంజ్ జ్యూస్ కెనడా దిగుమతి చేసుకుంటోంది.

## ఖలేదా జియాకు పనిచేసాడనే నాకుమారుడిని ఈకేసులో ఇరికించారు

### సైఫ్ కేసులో నిందితుడి తండ్రి ఆరోపణలు



**కోల్‌కత్తా, జనవరి 24:** బాలివుడ్ నటుడు సైఫ్ ఆలీఖాన్‌పై కత్తిదాడిచేసిన నిందితుడు షరిఫుల్ ఇస్లామ్ షెహజాద్ బంగ్లాదేశీయుడన్నది రుజువయిన సంగతి తెలిసిందే. ఈకేసులో మరో ట్విస్ట్‌కూడా నెలకొంది. బంగ్లాదేశ్ నేషనల్‌పార్టీ కార్యకర్త అని ఆతడి తండ్రి వమ్మద్ రుహెల్ అమిన్ శుక్రవారం వెల్లడించాడు. ఒక ఆంగ్ల టివి ఆతడితో ఫోన్‌లో సంభాషించగా ఆమిన్ మాట్లాడుతూ తన కుమారుడిని అక్రమంగా కేసులో ఇరికించారన్నారు. షెహజాద్ మేఘాలయ సరిహద్దుల మీదుగా డాకీ నది దాటి బంగాల్‌లో కొంతకాలం బసచేసాడని తేలింది. ఆతర్వాత ఉద్యోగంకోసం ముంబయికి మకాం మార్చాడు. ఆనాటి అవామి లీగ్ ప్రధాని షేక్ హాసీనా వేధింపులనుంచి తట్టుకోలేకనే తనకుమారుడు షెహజాద్ భారత్‌కు పారిపోయాడని, బిఎన్‌పి తరపున మాజీ ప్రధాని ఖలిదాజియాకోసం పనిచేసారని అందుకే కక్షకట్టి వేధించారన్నాడు. ఇంక తనను బంగ్లాలో ఉండనివ్వరనే ఇండియాకు గత ఏడాది వెళ్లిపోయాడని, 16 ఏళ్ల పాటు బంగ్లాలో కొనసాగిన హాసీనా ప్రభుత్వంలో తనపై అనేక అక్రమకేసులు బనాయించారని, మొబైల్‌చోరీ కేసు కూడా నమోదయిందని, రాజకీయ వాతావరణం పూర్తిగా చెడిపోవడంతో తనకుమారుడు దేశం వీడి వెళ్లిపోయాడన్నారు. నిందితుడి నుంచి బంగ్లాదేశీ పత్రాలుకూడా స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. తనకుమారుడిని ఎంతో హింసించారని, ఎలాంటి నేరాలు లేకపోయినా ఇద్దరుమారులు కూడా బిఎన్‌పికి పనిచేసారన్నకక్షతోనే ఇలాచేసారని ఆరోపించారు. నాకుకూడా ఒక పదవి ఉందని తనపైనా ఎన్నో కేసులు పెట్టారని ఆరోపించాడు. థాణెలో పోలీసులు అరెస్టుచేసినట్లు చెపుతున్న వ్యక్తి తన కుమారుడు కాదని, సిసిటివిలో చూపిస్తున్న వ్యక్తి తన కుమారుడు కానేకాదన్నారు. ఆతని వయసు 30 ఏళ్లని ముందునుంచే తన కుమారుడికి పెద్దముఖం అని చెపుతూ సిసిటివిలో చూపించిన వ్యక్తి రెండువైపులా జుట్టు ఎంతో బారుగా పెంచుకున్నాడని అన్నారు. ఆతని జుట్టు కళ్లవరకూ వస్తుం దని అలాంటి జుట్టు తన కుమారుడికి లేదని అన్నారు. తన కుమారుడు జుట్టును ఎప్పుడూ పొడుగ్గా ఉంచుకోడని తనకుమారుడిని కావాలనే ఈ కసులో ఇరికించారని అన్నాడు. షెహజాది బంగ్లాదేశీ పౌరసత్వం కూడా ఇపుడు మహా రాష్ట్రలోని అధికార విపక్షాలమధ్య వాడివేడి వాగ్వాదాలను పెంచింది. మహారాష్ట్ర ఓడరేవుల మంత్రి నితిష్‌రాణె మాట్లాడుతూ సైఫ్ ఖాన్‌పై దాడినిజం కాదని, ఇదొక చెత్త సంఘటన అని అన్నారు. ఇదిలా ఉంటే పోలీస్ కస్టడీని పొడ ిగించారు. ఈనెల 29వరకూ పోలీస్ కస్టడీని పొడిగిస్తున్నట్లు మేజిస్ట్రేట్‌వెల్లడించారు. కీలక మైన ఆధారాలకోసం నిందితుడు విడిచిపెట్టిన దుస్తులకోసం కూడా ఆతడి కస్టడీ అవసరమిన భావిస్తున్నారు. షెహజాద్ తండ్రి లాగే ఆతడి న్యాయవాదికూడా అదే తరహాలో మాట్లాడుతూ తన క్లయింట్ అమాయకుడని వాదిస్తున్నారు. ఆతడిని ఈకేసులో బలిపశువును చేస్తున్నార న్నారు. అయితేపోలీసులు మాత్రం తానే ఈ పని చేసినట్లు షెహజాద్ అంగీకరించాడని చెపుతున్నారు. తన క్లయింట్‌తో బలవంతంగా నేరాంగీకారం చేయించారని న్యాయవాది ఆరోపించారు.

## అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన 23 మందికి

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ క్షమాభిక్ష!

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అబార్షన్లకు వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన 23 మందికి ఆయన క్షమాభిక్ష ప్రసాదించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని వైట్‌హౌస్ పేర్కొంది. 2020లో వాషింగ్టన్‌లోని ఓ ప్రసూతి ఆసుపత్రి వద్ద అబార్షన్లకు వ్యతిరేకంగా పలువురు చేపట్టిన నిరసనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. దీంతో అక్కడి సిబ్బందితో పాటు రోగులు భయభ్రాంతులకు గురయ్యారు. వీటికి నాయకత్వం వహించిన లారెన్ హ్యాండీతో సహా 23 మందిపై కేసు నమోదు చేశారు. ఆ తర్వాత దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. లారెన్ హ్యాండీ ఇంట్లో అయిదు పిండాలను అధికారులు కనుగొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆమెకు అయిదేళ్ల జైలు శిక్ష పడింది. తాజాగా వారందరికీ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించారు. నిరసనకారులపై విచారణ జరగకూడదు. వారికి క్షమాభిక్ష ప్రసాదించే ఉత్తర్వులపై సంతకం చేయడం గౌరవప్రదమైంది అని ట్రంప్ పేర్కొన్నారు. మార్చ్ ఫర్ లైఫ్ అంటూ అబార్షన్లకు వ్యతిరేకంగా నిర్వహించనున్న నిరసనలకు ముందు ఈ క్షమాపణ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.




## అధికారంలోకి వస్తే పూర్వాంచల్‌కి ప్రత్యేక మంత్రిత్వశాఖ

### ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్వాంచల్ ఓటర్లకు గాలం

**న్యూఢిల్లీ,జ నవరి 24:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పూర్వాంచల్ కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రత్యేక బడ్జెట్ కూడా ఏర్పాటుచేస్తామని ప్రకటించింది. ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీలోని ప్రపంచ స్థాయి మౌలికవనరులు అన్నింటిని వ్యర్థాలుగా మార్చివేసిందని కాంగ్రెస్‌నేతలు ఆరోపించారు. ఆప్ ప్రభుత్వం ఒక్క ఆరోగ్యరంగంలోనే 382 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని పేర్కొన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ బీహార్‌యూనిట్ అధ్యక్షుడు కేంద్రమాజీ మంత్రి అఖిలేష్‌ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీ అంతర్జాతీయ స్థాయి నగరంగా మారాల్సి ఉందని, పూర్వాచంలీలకు ఈ అభివృద్ధిలో కీలకపాత్ర ఉందని అన్నారు. అందుకోసమే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేకించి బడ్జెట్, ప్రత్యేకపూర్వాంచలి మంత్రిత్వశాఖను ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. అంతేకాకుండా వారికి ఆరోగ్యం, విద్యారంగాల్లో కూడా కీలకంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్, జర్కాండ్ రాష్ట్రాలనుంచి వచ్చి ఢిల్లీలో నివసిస్తున్నవారిని పూర్వాంచలి ప్రజలని పిలుస్తారు. ఎన్నికల్లో వీరి ఓట్లు అత్యంత కీలకం కానున్నాయి. అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములు వీరి ఓట్లే నిర్ణయిస్తాయన్నారు. ఇపుడు కాంగ్రెస్, బిజెపి, ఆప్ పార్టీలు ప్రస్తుత ఎన్నికల్లో వారిని హామీలతో ఊరిస్తున్నాయి.
కాంగ్రెస్ నేత సుప్ర పియా శ్రీనాతే మాట్లాడుతూ పూర్వాంచలిలు దేశంలోని నలుమూలలకు వెళ్లారని, వారు వెళ్లిన చోటల్లా అభివృద్ధిచేసారని అన్నారు. అయితే వారి హక్కులపరంగా మాత్రం వారికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ వారికి న్యాయంచేస్తుందని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి ఐదున పోలింగ్, ఎనిమిదవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది.

## టిడిఎస్ వల్ల ప్రాథమిక హక్కులకు భంగం

### హైకోర్టుకు అప్పీలు చేయాలన్న సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, జనవరి 24:** ఆదాయపు పన్ను చట్టం కింద పన్ను వసూలుకు అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఓ వ్యక్తి సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనివల్ల ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతోందని తన వ్యాజ్యంలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలంటూ పిటిషనర్‌కు సూచించింది. ప్రతిచోట అనుసరిస్తున్న టిడిఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ న్యాయవాది అశ్వినీ ఉపాధ్యాయ్ ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఆయన తరఫున మరో లాయర్ అశ్వినీ దూబే ఈ వ్యాజ్యాన్ని వేశారు.
టిడిఎస్ విధానం సమానత్వపు హక్కుతో పాటు అనేక ప్రాథమిక హక్కుల్ని ఉల్లంఘిస్తోందని పేర్కొన్నారు. ఎలాగైనా దీన్ని రద్దు చేయాలని కోరారు. దీనిపై వాదనలు విన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్‌కుమార్‌ల సారథ్యంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. లోపభూయిష్టంగా ఉన్న ఈ వ్యాజ్యాన్ని తాము విచారణకు స్వీకరించలేమని పేర్కొంది. టిడిఎస్ విధానం అన్ని దేశాల్లోనూ అమలవుతోందని గుర్తు చేసింది. కావాలంటే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు ధర్మాసనం సూచించింది.



## వ్యాపారంలో అక్రమాలకు పాల్పడ్డ భారతీయవ్యాపారికి అమెరికాలో జైలుశిక్ష

**వాషింగ్టన్, జనవరి 24:** అమెరికాలో అక్రమంగా బంగారం వ్యాపారం చేస్తూ ఓ భారతీయుడు అడ్డంగా బుక్కయ్యాడు. ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ దోషిషాకు 30 నెలల జైలుశిక్ష విధిస్తూ యూఎస్ కోర్టు తీర్పునిచ్చింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం ముంబయికి చెందిన మోనిష్‌కుమార్ న్యూయార్క్‌లో బంగారం వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలో రూ.200 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడ్డాడు. కస్టమ్స్ డ్యూటీని ఎగవేస్తూ 13.5 మిలియన్ డాలర్ల విలువైన నగలను దిగుమతి చేసుకున్నాడు. ఆ దేశం విధించే 5.5 శాతం సుంకాన్ని తప్పించుకునేందుకు లేబుళ్ల మార్చినట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. అలాగే వ్యాపారంలో భాగంగా 10.3 మిలియన్‌డాలర్ల అక్రమ లావాదేవీలు నిర్వహించాడని అతడిపై అభియోగాలు నమోదయ్యాయి. కోర్టు పత్రాల ప్రకారం 2019 నుంచి 2022 మధ్యకాలంలో తుర్కియే, భారత్ నుంచి అమెరికాకు సుంకాలు చెల్లించకుండా స్వర్ణాన్ని దిగుమతి చేసుకున్నాడు. షా కుట్రలో దక్షిణకొరియాకు చెందని భాగస్వాములు కూడా పాలు పంచుకున్నారు. ఈ అభియోగాలు నిరూపితం కావడంతో కోర్టు అతడికి 30 నెలల జైలుశిక్ష విధించింది.

# తెలంగాణకు అవసరమైన ఇళ్లను మంజూరు చేయండి



శుక్రవారం కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### జనాభాకు అనుగుణంగా రాష్ట్రానికి ప్రాధాన్యత అవసరం

### కేంద్ర పట్టణాభివృద్ధి, హౌసింగ్ శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా గడచిన పది సంవత్సరాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఒకరోజు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి పొంగులేటి ఆయనకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇద్దరు మంత్రులు కలిసి కరీంనగర్ వెళ్లారు. కరీంనగర్ నుంచి హైదరాబాద్ వచ్చిన తర్వాత జరిగిన సమావేశంలో కూడా మంత్రి పొంగులేటి హౌసింగ్ శాఖకు సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. గత ప్రభుత్వం గృహనిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. హౌసింగ్ విభాగాన్ని నిర్వీర్యం చేసింది. ఉద్యోగులను ఇతర శాఖలలో సర్దుబాటు చేసిందని తెలిపారు. ఈ పరిస్థితులలో ఏడాది క్రితం అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. ఇందుకోసం గృహ నిర్మాణ శాఖను పునరుద్దరించి, అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో అర్హత పొందిన ఇల్లు లేని వ్యక్తులు సుమారు 44 లక్షల వరకు ఉన్నారని వెల్లడించారు. లబ్దిదారుల అర్హత, జియో ట్యాగింగ్, వారి ప్రస్తుత నివాసం వంటి విషయాలను డాక్యుమెంటేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించాం. దీనితో ఇంటింటి సర్వే నిర్వహించాం. 360 డిగ్రీ టూల్‌తో డెస్క్ వెరిఫికేషన్ జరిగింది. తుది జాబితాల రూపకల్పన కోసం గ్రామ సభలు నిర్వహించాం. తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో వేగవంతమైన పట్టణీకరణ జరుగుతుంది. 26 జిల్లాలలోని 6867 గ్రామాలను ఇటీవల యూడిఎ కిందికి తీసుకు రావడం జరిగింది. వీటిని కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌లో చేర్చాలి అని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఫేజ్-1 ప్రకారం దేశ వ్యాప్తంగా రెండు కోట్ల ఇండ్లు మంజూరు కాగా తెలంగాణకు 1.58 లక్షల ఇండ్లు మాత్రమే మంజూరయ్యాయి. ఇది మొత్తం మంజూరులో 0.79 శాతం. భారత దేశ పట్టణ జనాభాలో తెలంగాణ 8 శాతం కలిగి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం మరో 24 లక్షల ఇండ్లను పొందడానికి అర్హత కలిగి ఉంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం (2.0) కింద కనీసం 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలి అని మంత్రి పొంగు లేటి కోరారు.

## చర్చనీయాంశంగా మారిన సిఎం, మేయర్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:**అవిశ్వాసం వార్తలు వస్తున్న నేపథ్యంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది. సింగపూర్,దావోస్ పర్యటనలు విజయవంతంగా ముగించుకొని భారీ పెట్టుబడులతో శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఆయన జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్న కొద్దిసేపటికే మేయర్ తన తండ్రి కే.కేశవరావు(ప్రభుత్వ సలహాదారు)ని వెంట తీసుకుని సిఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి రికార్డు స్థాయిలో రూ.1,78,950 కోట్లు పెట్టుబడులు తీసుకురావడంపై హర్షం వ్యక్తం చేసిన మేయర్... సిఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు తదితరులు కూడా సిఎంను కలిసి అభినందించారు. కాగా, ఇటీవలే జీహెచ్ఎంసీ మేయర్,డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాసం అని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సిఎం విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే మేయర్ వెళ్లి కలవడం రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా పదవి గండం భయంతోనే మేయర్ సిఎంను కలిసినట్లు తెలుస్తోంది.

## మిగిలిన స్పౌజ్ బదలీలు తక్షణమే చేపట్టాలి

### విద్యా శాఖ కార్యదర్శికి పిఆర్‌టియు-టిజి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:**రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలను వెంటనే చేపట్టాలి పీఆర్‌టీయూ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్లా శుక్రవారం సచివాలయంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణాను కలిసి విజ్ఞప్తి చేశారు. నూతనంగా విద్యాశాఖ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న యోగితారాణాను కలిసి ఇటీవల చేపట్టిన స్పౌజ్ బదిలీలకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఏ కారణం లేకుండా మిగతా స్పౌజ్‌ల బదిలీలు ఆపడం భావ్యం కాదన్నారు. ఉమ్మడి జిల్లాలలో ఖాళీలు ఉన్నప్పటికీ వారి బదిలీలు పరిగణలోకి తీసుకోకపోవడం సరైంది కాదన్నారు. కాబట్టి తప్పకుండా ఉమ్మడి జిల్లాల్లో ఎక్కడైతే ఖాళీలు ఉన్నాయో ఆ ఖాళీలలో మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలు వెంటనే చేపట్టాలని కోరారు. స్పందించిన విద్యా శాఖ కార్యదర్శి .. సాధారణంగా కాకుండా బాధితులుగా ఉన్న వారి పేర్లతో తన దృష్టికి తీసు కొస్తే తప్పకుండా న్యాయం చేసి.. వారికి కూడా బదిలీ చేయడానికి ప్రయత్ని స్తామని హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జి.హరగోపాల్

## ఛత్తీస్‌గఢ్‌లో తక్షణమే కగార్‌ను నిలిపివేయాలి

### ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరపాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 24, ప్రభాతవార్త:** ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న కగార్‌ను వెంటనే నిలిపివేయాలని, యేడాదిగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పలు పౌర హక్కుల సంఘాలు డిమాండ్ చేశాయి. దేశ సహజ వనరులను కార్పొరేట్లకు అప్పగించడానికి ఎంఒయులను కుదర్చుకొని కొనసాగిస్తున్న హత్యా కాండ లను వెంటనే నిలిపివేయాలని, ఎంఒయులను రద్దు చేయాలని నాయ కులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రొఫెసర్ జి.హరగోపాల్, తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, పియుసిఎల్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలకిషన్‌రావు, జయవింధ్యాల మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఆదివాసీ ఉద్యమకారులను పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి ఎన్‌కౌంటర్లుగా ప్రకటిస్తున్నారని, అందువల్లనే 300లకుపైగా ఎన్‌కౌంటర్ హత్యలన్నింటిని ప్రభుత్వ హత్యలుగానే పరిగణించాలని చెప్పారు.

## కిడ్నీ రాకెట్ కేసు సిఐడికి అప్పగింత

### వణికిపోయేలా చర్యలు: మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం పేపుతున్న కిడ్నీ రాకెట్ కేసు విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కేసులో ఎంతటి వారున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధపడింది. ఇకపై ఎవరూ ఇటువంటి చర్యలకు పాల్పకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవడానికి కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా కిడ్నీ రాకెట్ కేసును సీఐడీకి అప్పగించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా అధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా తీవ్రంగా పరిగణిస్తోందని... పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కిడ్నీ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్న మంత్రి సీరియస్‌గా అధికారులను ఆదేశించారు. దోషులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు ఉంటాయని..మరొకరు ఇలాంటి పని చేయాలంటే వణికిపోయేలా చర్యలుంటాయని మంత్రి స్పష్టం చేశారు. అయితే హైదరాబాద్‌లో సంచలనం రేపుతున్న అలకనంద ఆసుపత్రి అక్రమ కిడ్నీ రాకెట్ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలకనంద ఆస్పత్రి ఛైర్మన్‌తోపాటు, మరో వ్యక్తిని అరెస్టు చేసి జడ్జి ఎదుట హాజరుపరిచారు. మొత్తం 8 మంది పోలీసులు అదుపులో ఉన్నారు. ఈ రాకెట్ వెనకున్న వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలిస్తున్నారు.కిడ్నీ రాకెట్ కేసులో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతడి ద్వారా కొందరి పేర్లు, ఫోన్ నెంబర్లు సేకరించారు. దీని ఆధారంగా దర్యాప్తు ప్రారంభించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడీ శస్త్ర చికిత్సలు ఆరు నెలలుగా జరిగుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అలకానంద ఆస్పత్రిని అధికారులు సీజ్ చేశారు. తమిళనాడు, కర్ణాటకకు చెందిన ఇద్దరు దాతలు, ఇద్దరు గ్రహీతలు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి నుంచి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.

## డిఎంఇగా డాక్టర్ నరేంద్రకుమార్ నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మొదటి రెగ్యులర్ వైద్య విద్య డైరక్టర్(డీఎంఈ)గా డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా కొనసాగుతూనే అదనపు డీఎంఈగా కొనసాగుతున్నారు. పదోన్నతుల్లో భాగంగా ఆయనను డీఎంఈగా నియమించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన జూన్ 2, 2014 నుంచి ఇప్పటి వరకు కూడా ఇన్‌ఛార్జ్ డీఎంఈలు కొనసాగగా.. మొదటిసారి రెగ్యులర్ డీఎంఈగా డాక్టర్ నరేంద్ర కుమార్‌ను నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీఎంఈ(అకడమిక్)గా డాక్టర్ కె శివరామ్ ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ప్రస్తుతం జగిత్యాల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా, అకాడమిక్ ఇంచార్జ్ డైరెక్టర్‌గా శివప్రసాద్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో సుమారు 31 ఏళ్లపాటు వైద్యరంగంలో డాక్టర్ నరేంద్ర కుమార్ విశేష సేవలందిస్తున్నారు. పలు అరుదైన శస్త్రచికిత్సలు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. 2001లో ఉస్మానియా వైద్య కళాశాల ప్రొఫెసర్‌గా, పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ కాలేజ్, ఏపీ ఛాతీ ఆసుపత్రి, కాకతీయ మెడికల్ కాలేజ్‌లో చిన్నపిల్లల సర్జన్‌గానూ, ప్రొఫెసర్‌గా సేవలందించారు. 2021 డిసెంబర్‌లో డీఎంఈ అదనపు డైరక్టర్‌గా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులయ్యారు. తరువాత 2024 మార్చి 14న ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టారు.

## బిఆర్ఎస్ కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నాం

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణకు వస్తున్న పెట్టుబడుల కారణంగా బిఆర్ఎస్ నాయకులు కడుపులు మండుతుండటంతో కడుపుమంట తీర్చడానికి 'ఇనో' పంపుతున్నామని ఎమ్మెల్సీ బలమురి వెంకట్‌తెలిపారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ గేమ్ ఛేంజర్ లాగా రైజింగ్ తెలంగాణ బృందం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వచ్చారని కితాబు ఇచ్చారు.మేము అభివృద్ధి చేస్తుంటే బి ఆర్ ఎస్ వాళ్ళు తట్టుకోలేక పోతున్నారు అని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ వాళ్ళ కడుపు మంట తగ్గడం కోసం వారికి ఇనో ప్యాకెట్ లు పంపిస్తున్నాము అని చెప్పారు.. బి ఆర్ ఎస్ వాళ్ళు జీర్ణించుకునే తత్వం పెరగడం కోసం ఒక క్యాంపెయిన్ స్టార్ట్ చేస్తున్నాము తెలిపారు. కెసీఆర్, కేటీఆర్ కడుపు మంట తగ్గడం కోసం ఇనో ప్యాకెట్ లను వాళ్లకు కొరియర్ చేస్తున్న చెప్పారు.కాంగ్రెస్ కార్య కర్తలారా మీ వద్ద ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఇనో ప్యాకెట్‌లు పంపండి అని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి తట్టుకోలేకపోతున్న వారికి 'ఇనో'తో జీర్ణించుకుంటారు.అభివృద్ధి అడ్డుకోవాలని చూస్తే గుడ్డలు ఊడదీసి కొడతామని హెచ్చరించారు.

## నేటి నుంచి సంగారెడ్డిలో సిపిఎం 4వ రాష్ట్ర మహాసభలు

### సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ

### 26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ

### మహాసభల్లో నూతన కార్యదర్శిని ఎన్నుకోనున్న నాయకత్వం

**హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సీపీఐఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ మహాసభలు నేటి(శనివారం) నుంచి సంగారెడ్డి పట్టణంలో జరగనున్నాయి. మొదటి రోజు సంగారెడ్డి పట్టణంలో భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 26 నుంచి 28 వరకు ప్రతినిధుల సభ కొనసాగనుంది. ఈ మహాసభల్లో సీపీఎం నూతన రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకోనున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలు సంగారెడ్డి పట్టణంలో నేటి నుంచి 28 వరకు జరనున్నాయి. అందులో భాగంగా మొదటి రోజు 25న మధ్యాహ్నం 2 గంటలకు ప్రదర్శన, 3 గంటలకు బహిరంగ సభ జరగనున్నాయి. ముఖ్య అతిథులుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కరత్, బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాల్గొంటారు. సీపీఎం జాతీయ మహాసభలు ఏప్రిల్‌లో జరగనున్న నేపథ్యంలో ఆలోపుగా జిల్లా, రాష్ట్ర మహాసభలను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల మహాసభలు పూర్తయ్యాయి. నేటి నుంచి 28 వరకు నాలుగు రోజులపాటు రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. మూడు రోజుల (26, 27, 28) పాటు పార్టీ ప్రతినిధులతో సభలు కొనసాగనున్నాయి. చివరి రోజైన 28న పార్టీ నూతన రాష్ట్ర కమిటీ, కార్యదర్శివర్గం, రాష్ట్ర కార్యదర్శిని ఎన్ను కుంటారు. పార్టీ మహాసభకు హాజరైన ప్రతినిధులు రాష్ట్ర కమిటీ సభ్యులను ఎంపిక చేస్తే.. రాష్ట్ర కమిటీకి ఎన్నికైన సభ్యులు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులను ఎన్నుకుంటారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాష్ట్ర కార్యదర్శిని ఎన్నుకుంటారు.

## సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్ బోగస్: మన్నె క్రిశాంక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24:** సిఎం రేవంత్‌రెడ్డి దావోస్ టూర్‌ను బోగస్ టూర్‌గా మార్చారని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మండిపడ్డారు. గతంలో మాదిరిగానే సీఎం రేవంత్ దావోస్ పర్యటన అబద్ధాలతో గడిచిందని పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మన్నె క్రిశాంక్ మీడియాతో మాట్లాడారు. దావోస్ పెట్టుబడులపై రేవంత్‌రెడ్డి ప్రతి పక్షంలో ఉన్నపుడు ఓ మాట, అధికారంలో ఉన్నపుడు ఓ మాట మాట్లా డుతున్నారని మన్నె క్రిశాంక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్టుబడుల ద్వారా కంపెనీలకే లాభం తప్ప ప్రజలకు ఒరిగేదేమి లేదు అని రేవంత్ రెడ్డి గతం లో ఉన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కూడా దావోస్ పెట్టుబడులతో ఉప యోగం లేదన్నారు. ఇప్పుడు మాత్రం పెట్టుబడులపై సీఎం రేవంత్ ఊదర గొడుతున్నారు. దావోస్‌లో గత సంవత్సరంలో వచ్చిన పెట్టుబడులు రూ. 40 వేల కోట్లు అని ప్రభుత్వం ప్రకటించింది.అందులో ఇప్పటివరకు వచ్చి నవి ఏమీలేవు. అదానీ, జేఎస్‌డబ్ల్యూ, ఉబర్, గోడి ఇండియా లాంటి సంస్థ లు పెట్టుబడులకు సంబంధించి కుదుర్చుకున్న ఒప్పందాలు ఏవీవాస్తవ రూ పం దాల్చలేదు. భట్టివిక్రమార్క కూడా దావోస్ పెట్టుబడులు కేవలం ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ మాత్రమే అన్నారు అని మన్నె క్రిశాంక్ గుర్తు చేశారు.



ప్రజావాణికి భారీగా తరలి వచ్చిన దరఖాస్తుదారులు

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 8,603

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 24, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తుదారులు పోటెత్తారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో 8,603 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువ శాతం 8,100 దరఖాస్తులు ఇంది రమ్మ ఇళ్ల కోసమే వచ్చాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 252 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 51 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి సంబంధించి 5 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 85 దరఖాస్తులు అందినట్లు అధికా రులు తెలియజేసారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 8,100 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్య కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## వికారాబాద్‌కు ఇక మహర్దశ

### రూ.వెయ్యి కోట్లతో అనంతగిరి అభివృద్ధి

### హైదరాబాద్-మన్నెగూడతో పాటు.. వికారాబాద్, తాండూరు, జహీరాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డు

### నియోజకవర్గంలో 7 ఆర్‌ఒ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి

### మీడియా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జనవరి 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ అభివృద్ధిలో దూసుకు పో నుందని, వికారాబాద్ నియోజకవర్గానికి మహర్దశ పట్టనుందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టర్ కార్యా లయంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన ఆల్ ఇండియా ప్రిసైడింగ్ ఆఫీసర్స్ కాన్ఫరెన్సులో పాల్గొ న్నానని, రాష్ట్ర అభివృద్ధిపై చర్చించిన అంశాలను, అక్కడి అనుభూతులను, నియో జకవర్గ ప్రజలతో పంచుకునేందుకే ఈ సమావేశం నిర్వ హించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో వికారాబాద్ ఎవరూ ఊహించని అభివృద్ధి జరుగనుందని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనతో లక్షల కోట్ల పెట్టుబడులు విదేశీ కం పెనీలు పెట్టేందుకు ముందుకు రావడం సంతో షకరమన్నారు. తెలంగాణ ఊటీగా పేరొందిన వికా రాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిని అభివృద్ధి చేసేందుకు రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టేందుకు కంపెనీలు వచ్చాయన్నారు. అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని, మన్నె గూడ నుంచి వికారాబాద్ మీదుగా, తాండూరు, జహీరాబాద్ వరకు రూ.4,200 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు ప్రతిపాదనలు తయారు చేసి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వివరించినట్లు తెలిపారు. వికారాబాద్ పట్టణంతో పాటు, నియోజకవర్గంలో 7 ఆర్‌ఒ బ్రిడ్జి నిర్మాణాలకు కేంద్రం అనుమతితో చేపట్టనున్నట్లు తెలిపారు. స్పీకర్ స్థాయిలో ఉన్నందున రాజకీయంగా ఎక్కువగా మాట్లాడ రాదని, గత ఎన్నికల్లో ఓడిన మెతుకు ఆనంద్, స్థాయిని మరిచి సిఎం రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు చురకలు అంటించారు.

## సాటిలేని మేటికవితలు శివారెడ్డి మనసు పూచిన పూలు

### ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 24, ప్రభాతవార్త :** అద్భుతం .. సాటిలేని మేటి కవితలు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితలు అని ప్రభుత్వ ప్రణాళికా మండలి ఉపాధ్య క్షుడు డా. జి.చిన్నారెడ్డి అన్నారు. నాగ్రామం ఊరుకాదు నా ఊపిరి అని పుట్టిన ఆనాటి ఊరు బొంద్రాయి, అందులో వారి ఇల్లు నేడు దాని స్థితిని గురించి చాలా గొప్పగా రాసారని, వారి ఊరి గురించిన జ్ఞాపకాల కవితతోపాటు 48 కవితలు చాలా చక్కని అద్భుతమైనవని కొనియాడుతూ ఈ కవితలు ప్రతీఒక్కరూ తరచితరచి చదవాల్సిం దేనని స్పష్టం చేశారు. తెలం గాణలో మరిన్ని మంచి కార్యక్రమాలు, తెలుగు భాషాభివృద్ధికి చేయాలని వరప్రసాద రెడ్డిని కోరుతూ 80ఏళ్ల శివారెడ్డి నిండునూరేళ్ల ఆయు ఆరోగ్యాలతో జీవిం చాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. ఆచార్య ఎల్లూరి శివారెడ్డి తాను రచించిన కవితా సంపుటిని పద్మ భూషణ్ డా. కె.ఐ.వర ప్రసాదరెడ్డి, వసంత దంపతులకు అంకిత మివ్వడం ఆయన మనసు లో పూచిన పూలు అని అధ్యక్షోపన్యాసంలో డా. కె.వి.రమణాచారి చమత్కరించారు. రసమయి సంస్థ ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో శుక్రవారం రాత్రి ఆచార్య ఎల్లూరి శివారెడ్డి రచించిన మనసు పూచిన పూలు కవితా సంపుటి ని ఆవిష్కరించి శాంతా వసంతా ట్రస్ట్ అధ్యక్షుడు పద్మభూషణ్ డా. కె.ఈశ్వర వరప్రసాదరెడ్డి, వసంత దంపతులకు తొలిప్రతిని అందించి ఘనంగా సత్కరించి అంకితోత్సవం కావించి రచయితను, కృతి స్వీకర్తలను ఎంతగానో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.





మనసు పూచిన పూలును ఆవిష్కరిస్తున్న చిన్నారెడ్డి, రమణాచారి, శివారెడ్డి, రాము, వరప్రసాదరెడ్డి, చెన్నయ్య తదితరులు

## ఇంకా కొలిక్కిరాని రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య అదృశ్యం కేసు

### ఆధారాల సేకరణ జటిలం కావడంతో కొనసాగుతున్న సస్పెన్స్.. కొత్త టెక్నాలజీతో పోలీసు దర్యాప్తు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జనవరి 24, ప్రభాతవార్త:** ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనంగా మారిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి భార్య వెంకట మాధవి అనుమానాస్పద అదృశ్యం కేసు శుక్రవారం నాటికి కూడా ఓ కొలిక్కి రాలేదు. మాధవి కనిపించకుండా పోయిన విషయమై పోలీసులకు ఫిర్యాదు అంది వారం రోజులకు పైగా అవుతున్నప్పటికీ ఆమె ఆచూకీ గానీ ఆనవాలు గానీ తెలియడం లేదు. విచారణ నిమిత్తం పోలీసుల అదుపులో ఉన్నట్లుగా తెలుస్తున్న భర్త గురుమూర్తి తన భార్యను హత్య చేసి మృతదేహాన్ని నామరూపాల్లే చేశాడనేది అంతా నమ్ముతున్నప్పటికీ ఎలాంటి సాక్ష్యం లేకపోవడంతో కేసు మిష్టరీ ఇంకా వీడడం లేదు. మాధవి ఉదంతంపై సోషల్ మీడియాలో ప్రసార మాధ్యమాల్లో రకరకాలుగా వస్తున్నప్పటికీ పోలీసులు నోరు మెదపడం లేదు. మాధవి అదృశ్యం కేసుకు సంబంధించి విచారణ చేస్తున్నామని అంటున్నారే తప్ప మరే విషయాన్ని వెల్లడించడం లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన గురుమూర్తి భార్య మాధవి, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నగర శివార్లలోని జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీలో నివసిస్తున్న ప్రకాశం జిల్లాకు చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దారుణానికి పాల్పడినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతున్నా అతనిపై ఇంత వరకు ఎలాంటి కేసు నమోదు కాలేదన్నట్లు తెలుస్తున్నది. భార్య మాధవిని హత్య చేసి అతి కిరాతకంగా మృతదేహాన్ని ముక్కలు చేసి మాంసాన్ని, ఎముకలను వేరు చేసి ఉడక బెట్టి దంచి కాల్చి పొడి చేసి దానితో పాటు కొన్ని ఎముకలను బకెట్‌లో జిల్లెలగూడ చందన చెరువులో వేసినట్లుగా ప్రచారం జరిగినా ఈ కేసు మిష్టరీ మాత్రం వీడడం లేదు. పోలీసుల అదుపులో ఉన్న అనుమానితుడు గురుమూర్తి విచారణలో హత్య చేసిన విషయాన్ని, మృతదేహాన్ని ఆనవాలు లేకుండా చేసిన విధానాన్ని వెల్లడించడం వల్లే ఆ విషయాలు బయట పొక్కాయని తెలుస్తోంది. అయితే ఎలాంటి ఆధారాలు గానీ సాక్ష్యాలు గానీ సేకరణ సాధ్యం కాకపోవడంతో పోలీసులకు మాధవి అదృశ్యం/హత్య? కేసును ఓ కొలిక్కి తేలేకపోతున్నట్లు అర్థం అవుతున్నది. అటు గురుమూర్తి, మాధవిలు నివాసం ఉంటున్న ఇంట్లో గానీ ఇటు పొడి చేసిన మృతదేహం ఆనవాళ్లు, ఇతర ఎముకలను వేసినట్లుగా తెలుస్తున్న జిల్లెలగూడ చందన చెరువులో గానీ సోదాలు, గాలించినా దొరకకపోవడంతో పోలీసులకు ఏమీ పాలుపోవడం లేదని తెలుస్తోంది.



మాధవి చివరి సారిగా సిసి పుటేజీలో కనిపించింది తన ఇంట్లోకి వెళ్తున్న భవనం వద్దే

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కేసు దర్యాప్తు**

కాగా మాధవి అదృశ్యం కేసు మిష్టరీని ఛేదించడానికి పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆశ్రయి స్తున్న ట్లు తెలిసింది. శాస్త్రీయ విచారణ ద్వారా సాక్ష్యా లను, ఆధారాలను సేకరించడం వీలు కాకపోవడంతో పోలీసులు ఆ కోణం నుండి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. సిసి కెమెరాల పుటేజీలతో అనుమానితుడు గురుమూర్తి కదలికలను అదే విధంగా మాధవి తన ఇంట్లోకి చివరి సారిగా వెళ్ళి తిరిగి బయటకు రాని విషయమే తెలిసిందే తప్ప మరేది వెల్లడి కాలేదు. బకెట్‌తో గురుమూర్తి జిల్లెలగూడ చెరువు వద్దకు వచ్చిన దానిపై కూడా పోలీసులు విచారణ చేశారు. అయితే వీటి వల్ల అంతగా ప్రయోజనం లేకపోవడం కావాల్సిన అసలు సాక్ష్యం మాధవి ఆనవాళ్ళ కోసం నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు అర్థమవుతున్నది. ఈ నేపథ్యంలో టెక్నికల్ బృందాలు రంగంలో దిగి బ్లూ రేస్ సాంకేతికత ద్వారా దర్యాప్తు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని రాచకొండ పోలీస్ కమీషనర్ కూడా ప్రకటించారని తెలిసింది.

**కుటుంబ కలహాల వల్లే!?**

మొత్తం మీద కలకలం రేపిన ఈ సంఘటనకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులతో సహా అందరూ ఓ నిర్ధారణకు మాత్రం వచ్చారు. గురుమూర్తికి మాధవికి మధ్య స్వగ్రామానికి వెళ్లే విషయంలో, అక్కడ గతంలో జరిగిన ఘటనలపై స్పర్థలు రావడంతో గొడవలు జరిగినట్లు తెలుస్తున్నది. మాధవి విషయంలో అక్రమ సంబంధాలు అని జరిగిన ప్రచారాన్ని పోలీసులతో పాటు ఆమె బంధువులు, ఆమె గురించి తెలిసిన వారంతా తప్పుపడుతున్నట్లు తెలిసింది.

# టెట్ ప్రాథమిక కీ, అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్ విడుదల

## నేటి నుండి 27 వరకు అభ్యంతరాల స్వీకరణ

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత కోసం నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)2024-2కి సంబంధించిన పరీక్షల టెట్ ప్రాథమిక కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్ విడుదల చేశారు. నేటి(శనివారం) నుంచి 27 సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల అభ్యంతరాల స్వీకరించనున్నారు. రాష్ట్రంలో టెట్-2 పరీక్షలు ఈ నెల 2 నుంచి 20 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. టెట్ పరీక్షలకి రాష్ట్ర వ్యాప్తంగా 2,75,753 మంది దరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1కి 94,327 దరఖాస్తులు రాగా.. పేపర్-2కి 1,81,426 దరఖాస్తులు వచ్చాయి. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 11.30 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించారు. టెట్-2 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాల్లో 92 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 10 రోజులపాటు 20 సెషన్లలో పరీక్షలను పూర్తి చేశారు. పేపర్-1కి 73 శాతం మంది హాజరు కాగా.. పేపర్-2కి 74 శాతం మంది హాజరయ్యారు. 27 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఫైనల్ కీతోపాటు ఫలితాలను వెలువరించనున్నారు.

# నార్సింగిలో 'పశు సంక్రాంతి' జాతర

## రూ.4.50 లక్షల రికార్డు ధర పలికిన ముర్రే జాతి గేదెలు

## శుక్రవారం ఒక్కరోజే రూ.70 లక్షల గేదెల వ్యాపారం

## గేదెలతో భారీ ఊరేగింపు నిర్వహించిన వ్యాపారులు, రైతులు

హైదరాబాద్ (నార్సింగి), జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్ర రాజధాని హైద రాబాద్ మహానగర శివారు ప్రాంతంలోని గండిపేట మండలం నార్సింగి గ్రామంలో శుక్రవారం జరిగిన 'పశు సంక్రాంతి' పర్వదినం కన్నుల పండువగా సాగింది. వంద సంవత్సరాలకు ముందు నుంచే నార్సింగి లో ఈ పశువుల సంత కొనసాగుతూ వస్తోంది. ప్రతియేటా సంక్రాంతి పర్వదినం జరిగిన రెండో శుక్రవారం నార్సింగిలోని పశువుల సంత వందలాది పశువుల క్రయవిక్రయాలతో కిటకిటలాడుతుంటుంది. సంక్రాంతి పర్వదినం నాటికి పొలాల్లోని పంటంతా రైతులు కోసుకొని ఇళ్లకు తెచ్చు కుంటారు. అవసరాలకు సరిపడా ధాన్యాలను ఇళ్ల వద్దనే ఉంచుకొని మిగితా ధాన్యాలను విక్రయిస్తారు. ఇలా విక్రయించగా వచ్చిన ఆదా యంతో పశు స ంక్రాంతి రోజున పాడిచ్చే మేలురకమైన గేదెలు, ఆవు లను కొండం దశాబ్దాల నుంచి ఆనవాయితీగా వస్తుంది. ఈ నార్సింగి పశువుల సంత నుంచే నిజాం నవాబులకు పాల సరఫరా జరుగు తుండేదని పలువురు గ్రామ పెద్దలు తెలిపారు. ఆనాటి నుంచే నార్సింగిలో పశువుల సంతకు ప్రత్యేకత ఉండేదని స్థానికులు వివరించారు. దేశంలోనే ఈ పశు సంక్రాంతి పర్వదినం కేవలం రెండు ప్రాంతాల్లో నిర్వహిస్తారని, సంక్రాంతి పర్వదినం ముగిసిన తొలి శుక్రవారం మహా రాష్ట్రలోని షోలాపూర్లో, రెండో శుక్రవారం గండిపేట మండల పరిధి లోని నార్సింగిలో వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం నార్సింగికి మన రాష్ట్రంలోని రంగారెడ్డి, మహబూబ్నగర్, నల్గొండ, మెదక్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఒంగోలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిషా, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున గేదెలు వచ్చాయి. 700కుపైగా మేలు రకమైన గేదెలు నార్సింగిలో అమ్మకానికి వచ్చాయి.

**రూ.4.50 లక్షల రికార్డు ధర పలికిన ముర్రెజాతి గేదె**

ఈ సంవత్సరం నార్సింగి పశు సంక్రాంతి పర్వదినంలో ముర్రెజాతి గేదెను శేరిలింగంపల్లి నల్లగండ్ల ప్రాంతానికి చెందిన మాధవరెడ్డి, వెం కటరెడ్డి బ్రదర్స్ రూ.4.లక్షల50వేలకు కొన్నారు. ఈ గేదె రోజు 35 లీటర్ల వరకు పాలు ఇస్తుందని, ఉదయం 20 లీటర్లు సాయంత్రం 15 లీటర్ల పాలు ఇస్తుందని వ్యాపారి వివరించారు. అలాగే రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సంకెపల్లి గూడకు చెందిన రైతులు శేఖర్రెడ్డి, సాయి కృష్ణారెడ్డి



వ్యాపారులు, రైతులను ఆకట్టుకుంటున్న ధూలియా జాతి గేదెల దృశ్యం

ధూలియా జాతికే చెందిన మరో రెండు గేదెల రూ.2 లక్షల 5వేల చొప్పున కొన్నారు. ఇలా రూ.50 వేలు మొదలుకొని రూ. 80వేలు, రూ. లక్ష, రూ. లక్షన్నర, రూ.2లక్షలు, గరిష్ఠంగా రూ.4.50 లక్షల వరకు ఈ సంవత్సరం గేదెల అమ్మకాలు జరిగాయని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగోపాల్ వివరించారు.




మొక్కలు నాటుతున్న గవర్నర్ జిష్ణుదేవ్వర్మ, రిజినల్ పాస్పోర్టు ఆఫీసర్ జె.స్నేహజలు తదితరులు

# ఆర్ట్, కాలిగ్రఫీ ఎగ్జిబిషన్ను ప్రారంభించిన గవర్నర్

హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 24 ప్రభాత వార్త: సికింద్రాబాద్.. సికింద్రాబాద్ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ వర్మ ఆర్ట్, కాలిగ్రఫీ ఎగ్జిబిషన్ను ప్రారం భించారు. ఎగ్జిబిషన్ను గవర్నర్ జిష్ణు దేవ వర్మ తిలకించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని చాటేలా ఏర్పాటు చేసిన ఆర్ట్ కాలిగ్రఫీని ఆయన తిలకించి సంతోషం చేశారు. దాదాపు 60 చిత్రాలను ప్రదర్శనలో ఉంచినట్లు పేర్కొన్నారు. అనంతరం పాస్ పోర్ట్ కార్యాలయ ఆవరణలో గవర్నర్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రిజినల్ పాస్పోర్ట్ ఆఫీసర్ జె.స్నేహజలు పాల్గొన్నారు.

# శ్రీహరికోట నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో

శ్రీహరికోట, జనవరి 24: భారత అంతరిక్ష కార్యక్రమంలో మరో కీలక ఘట్టంగా, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి 100వ ప్రయోగానికి సిద్ధమైంది. జనవరి 29న ఉదయం 6.23 గంటలకు గుండంగా నిర్ణయించిన జీఎస్ఎల్వీ-ఎఫ్15 మిషన్ ద్వారా ఎన్వీఎస్ 02 ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టనుంది. ఇది భారత స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ నావిక్ అభివృద్ధికి దోహదపడుతుంది. జీఎస్ఎల్వీ-ఎఫ్15 మిషన్ జీఎస్ఎల్వీ యొక్క 17వ ప్రయాణం, స్వదేశీ క్రయోజెనిక్ దశను కలిగిన 11వ ప్రయోగం. ముఖ్యంగా, ఇది పూర్తి స్వదేశీ క్రయోజెనిక్ దశతో జరిగిన ఎనిమిదవ ఆపరేషనల్ ప్రయోగం, ఇది ఇస్రో సాంకేతిక నైపుణ్యాన్ని చాటిచెబుతోంది. శ్రీహరికోటలోని రెండో ప్రయోగ వేదిక నుంచి 3.4 మీటర్ల వెడల్పు కలిగిన లోహ ఫెయిరింగ్తో ఈ ప్రయోగం జరుగుతుంది. ఈ మిషన్ ప్రధాన లక్ష్యం ఎన్వీఎస్02 ఉపగ్రహాన్ని భూమి సమకాలిక బదిలీ కక్ష్యలో ప్రవేశపెట్టడం. స్వదేశీ నావిగేషన్ నావిక్ నావిక్ భారతదేశ స్వదేశీ ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. ఇది ఖచ్చితమైన స్థానం, వేగం, సమయం సేవలను అందించడానికి రూపొందించబడింది. ఇది భారతదేశం మరియు దాని పరిసర 1,500 కిలోమీటర్ల పరిధిని కవర్ చేస్తుంది. ఇది రెండు సేవలను అందిస్తుంది: స్టాండర్డ్ పొజిషనింగ్ సర్వీస్ 20 మీటర్లలోపు ఖచ్చితత్వంతో పనిచేస్తుంది. రెస్ట్రిక్టెడ్ సర్వీస్ ప్రత్యేక నావిగేషన్ సామర్థ్యాలను అందిస్తుంది. ఎన్వీఎస్02 నావిక్ రెండో తరం ఉపగ్రహం. ఇది ఐ2కె బస్ ప్లాట్ఫారమ్ను కలిగి ఉంది. దీని లిఫ్ ఆఫ్ మాస్ 2,250 కిలోగ్రాములు, 3 కిలోవాట్ల శక్తి నిర్వహణ సామర్థ్యం, ఎల్1, ఎల్5,ఎస్ బ్యాండ్లలో నావిగేషన్ పేలోడ్లు,సీ బ్యాండ్లో రేంజింగ్ పేలోడ్లు ఉన్నాయి. ఇది 111.75 ఇ స్థానంలో ఐఆర్ఎన్ఎస్ఎస్1ఇని భర్తీ చేస్తుంది. ఎన్వీఎస్ 02 ఉపగ్రహాన్ని బెంగళూరులోని యూ.ఆర్.



శాటిలైట్ సెంటర్ (యూఆర్ఎస్సి)లో రూపొందించి తయారుచేశారు. దీన్ని అంతరిక్ష పరిస్థితులలో పనితీరును నిర్ధారించడానికి థర్మో వాక్, డైనమిక్ టెస్టింగ్ సహా కఠినమైన పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్వీఎస్ ఉపగ్రహం స్వదేశీ అణు గడియారాలను కలిగి ఉండటం ద్వారా సమయం ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది. ఇది 2023 మే 29న ప్రయోగించిన ఎన్వీఎస్ 01 ఉపగ్రహం ఆధారంగా మరింత అభివృద్ధి చేయబడింది. ఈ జీఎస్ఎల్వీ-ఎఫ్15 ప్రయోగం ఇస్రో యొక్క 100వ ప్రయోగ విజయాన్ని మాత్రమే కాకుండా, స్వదేశీ అంతరిక్ష సాంకేతికతల అభివృద్ధి పట్ల భారత కట్టుబాటును కూడా ప్రతిబింబిస్తుంది.

# ఏసిబికి పట్టుబడిన షాఇనాయత్గంజ్ మాజీ ఇన్స్పెక్టర్

## మిస్సింగ్ కేసులో అనుమానితుడి పేరు తొలగించేందుకు 50 వేల రూపాయలు లంచం డిమాండ్

హైదరాబాద్, (గోషామహల్) జనవరి 24, ప్రభాతవార్త: నగర పోలీసు విభాగంలో మరో ఇన్స్పెక్టర్ లంచం కేసులో ఎసిబికి దొరికిపోయారు. మధ్య మండల పరిధి లోని షా..ఇనాయత్గంజ్ మాజీ ఇన్స్పెక్టర్ బాలు చౌహాన్ తాను ఆ పోలీసు స్టేషన్కు ఎస్హెచ్ఓగా పనిచేసిన సమయంలో నమోదైన ఓ మిస్సింగ్ కేసులో అనుమా నితుడుగా ఫున్న వ్యక్తి పేరును ఎఫ్ఐఆర్ నుంచి తొలగించడంతో పాటు అన్నమాన పోలీసు స్టేషన్కు పిలిపించకుండా ఫుండేందుకు



మాజీ ఇన్స్పెక్టర్ బాలు చౌహాన్

లక్షా 50 వేల రూపాయలను డి మాండ్ చేసి మొదటి విడతగా 50 వేల రూపాయలు తీసుకునేందుకు అంగీకరించాడు. మిగతా సొమ్ము కూడా చెల్లించాల త్వరలో ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కాగా ఈ కేసులో బాధితుడు ఇన్స్పెక్టర్ చౌహాన్ తనతో మాట్లాడిన వ్యవహారాన్ని ఆడియో రికార్డింగ్ చేశాడు. అనంతరం ఈ ఆడియో క్యాసెట్ ను ఎసిబికి అప్పగించి జరిగిన విషయాన్ని తెలిపాడు. దీంతో వెంటనే రంగంలో దిగిన ఎసిబి అధికారులు శుక్రవారం ఉదయం సైనిక్పురిలో వుండే ఇన్స్పెక్టర్ బాలు చౌహాన్ను అరెస్టు చేసి నేరుగా నాంపల్లి ఎసిబి కోర్టులో హాజరు పరిచి ఎసిబి కోర్టుల న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్గూడ జైలుకు రిమాండుకు తరలించారు. కాగా ఇన్స్పెక్టర్ బాలు చౌహాన్ ఇటీవలే షా..ఇనాయత్ గంజ్ పోలీసు స్టేషన్ నుంచి బదిలీ అయి కమిషనర్ కార్యాలయానికి అటాచ్ చేయబడ్డారు. రాష్ట్ర పోలీసు విభాగంలో బాధితుడు రికార్డు చేసిన ఆడియో క్యాసెట్ ఆధారంగా ఒక ఇన్స్పెక్టర్ను ఎసిబి అధికారులు అరెస్టు చేయడం ఇదే మొదటిసారి. ఈ కేసులో లంచం డబ్బు ఏమీ పట్టుబడక పోగా ఈ విషయం ఆడియో క్యాసెట్లో రికార్డయింది. ఈకేసును హైదరాబాద్ నగర ఎసిబి విభాగం విచారిస్తోంది.

# కార్ఖానా పోలీస్స్టేషన్ పరిధిలోని వ్యక్తి అదృశ్యం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి 24: కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలోని విక్రమ్ పురిలో నివాసం ఉండే బొల్లు రమేష్ అదృశ్యం అయ్యా రు. ఈనెల 18 వ తేదీ నుండి తన భర్త కనిపిం చడం లేదంటూ పోలీ సులకు భార్య ఫిర్యాదు చేసింది. బండ్లగూడకు చెందిన బు జాకో వ్యాపారవేత్త అబ్బాద్ ఖాద్రితో విభేదాలు ఉన్నట్లు భార్య ఫిర్యాదు చేసింది. ఖాద్రిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఖమ్మం పల్లంలో హత్య చేసి మృత దేహాన్ని పూడ్చి పెట్టినట్లు ఖాద్రి అంగీకరించినట్లు సమాచారం. ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.



# దావోస్లో తెలంగాణ ధమాకా!

## పెట్టుబడులపై చర్చించేందుకు బిఆర్ఎస్ సిద్ధమా ?!

## ఎమ్మెల్సీ, పిసిసిఅధ్యక్షుడు మహేష్కుమార్గౌడ్

హైదరాబాద్,జనవరి 24, ప్రభాతవార్త: పెట్టుబడులు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని దావోస్ వేదికగా మరోసారి రుజువైందని టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్కుమార్గౌడ్ అన్నారు. గాంధీభవన్లో విలేఖరులతో మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వచ్చిన పెట్టుబడులు పందలు రెట్లు సంవత్సరకాలం కాంగ్రెస్ హయాంలో వచ్చిందని,ఈ పెట్టుబడులపై చర్చించేందుకు బీఆర్ఎస్ సిద్ధమా ?! అని సవాల్ చేశారు. దావోస్లో తెలంగాణ పెవిలియన్ వద్ద పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ కంపెనీలు పెద్ద ఎత్తున వరస కట్టడం హర్షించదగ్గ విషయం అని స్పోత్కర్షలు చెప్పుకున్నారు.తెలంగాణలో భారీ ఎత్తున పెట్టుబడులకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రసిద్ధ ఐటీ, ఎనర్జీ, సోలార్, ఏయిర్స్పేస్, మౌలిక సదుపాయల కల్పన, ఫార్మా, హెల్త్కేర్ రంగానికి చెందిన కంపెనీలు దావోస్లో తెలంగాణ పెవిలియన్ వద్ద క్యూ కట్టి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం స్వాగతించదగ్గ అంశం అని ఆయన పేర్కొన్నారు.దావోస్ వేదికగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు రావడంతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ కూడా భూమ్ వచ్చే అవకాశాలున్నాయని ఆయన జోస్యం చెప్పారు.దావోస్లో 16 సంస్థలతో రూ.1,64,050 కోట్ల ఒప్పందాలు కుదరడంతో, రాష్ట్రంలో యువతకు 50 వేలకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి అని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ఇంత భారీగా పెట్టుబడులు రావడం ఇదే మొదటిసారి అని ఆయన వివరించారు.

# రాజీవ్గాంధీ టోర్నమెంట్లో విన్నర్స్గా హైదరాబాద్ జట్టు





విన్నర్స్కు షీల్డ్ ప్రదానం చేస్తున్న వి.హనుమంతరావు

హైదరాబాద్ (స్టేఫాద్), జనవరి 24 ప్రభాతవార్త: రాజ్యసభ మాజీ సభ్యుడు, సిఫ్ఎ చైర్మన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఎల్బి స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా రాజీవ్గాంధీ అండర్ 19, 20-20 లీగ్ క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో హైదరాబాద్ వర్సెస్ చెన్నై మధ్య జరిగింది. విన్నర్స్గా హైదరాబాద్ జట్టు, రన్నర్స్గా చెన్నై జట్టు నిలిచాయి. ఈ సందర్భంగా వి.హను మంతరావు విన్నర్స్కు, రన్నర్స్కు షీల్డ్ను బహుకరించారు. అనం తరం ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో సిఎం రేవంత్రెడ్డి క్రీడల విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం లేదన్నారు. అలాగే రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడానికి 33 జిల్లాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్స హించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం స్పోర్ట్స్ హబ్గా మారిందని, అలాగే మెడికల్ హబ్గా తయారవుతున్నదన్నారు. అంతకు ముందు ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి.మహేష్కుమార్గౌడ్ పాల్గొనగా అలాగే ఫెడరేషన్ ఆఫ్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శంభుల శ్రీకాంత్గౌడ్, ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములునాయక్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ఇంజినీరింగ్ శాఖల్లోని 650 సెలక్షన్ లిస్టు ప్రకటన

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: రాష్ట్రంలోని వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లోని వివిధ పోస్టులకి ఎంపికైన అభ్యర్థుల సెలక్షన్ లిస్టును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన 650 మంది సెలెక్టెడ్ లిస్టును కమిషన్ శుక్రవారం ప్రకటించింది. టీజీపీఎస్సీ సెప్టెంబర్ 12, 2022న వివిధ ఇంజినీరింగ్ శాఖల్లోని పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ నంబర్ 16-2022ను జారీ చేసింది. అందులో అసిస్టెంట్ ఇంజనీర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆఫీసర్ అండ్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్స్ పోస్టులు ఉన్నాయి. వాటికి సంబంధించిన పరీక్ష నిర్వహణ, అనంతరం నిర్వహించాల్సిన ప్రక్రియలను పూర్తి చేసిన కమిషన్ సెలెక్టెడ్ లిస్టును శుక్రవారం ప్రకటించింది. ఎంపికైన అభ్యర్థుల లిస్టును కమిషన్ వెబ్సైట్లో పొందుపరిచినట్లు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# మౌని అమావాస్యరోజు నో వివిపి జోన్!

## మహాకుంభ్లో అధికారుల ఆంక్షలు

మహాకుంభ్నగర్(యుపి), జనవరి 24: ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్లో కుంభమేళాలో భక్తులు రోజురోజుకూ పెరుగుతున్నారు. దేశవిదేశాలనుండి భక్తులు వెల్లువలా తరలివస్తున్నారు. గంగా, యమున, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమంలో పెద్ద ఎత్తున పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కాగా ఈనెల 29న మౌని అమావాస్య కావడంతో అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లుచేస్తున్నారు. ఇందులోభాగంగామౌని అమావాస్య రోజున ఆ ప్రదేశంలో వివిపి జోన్ ఉండదని ప్రముఖులకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండవని ప్రభుత్వం వెల్లడించింది. ప్రయాగ్రాజ్లోకి వాహనాలను అనుమతించేదిలేదని స్పష్టంచేసింది. ప్రజలభద్రత దృష్ట్యా ఈచర్యలు అనివార్యంగా తీసుకోవాల్సి వస్తుందని తెలిపింది. ఆ ఒక్కరోజే సుమారు 8నుండి పదికోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉంది. 12 కిలోమీటర్ల పొడవైన ఘాట్ను ఏర్పాటు చేసామని అధికారులు తెలిపారు. ట్రాఫిక్, జనం రద్దీని నియంత్రించేందుకు ప్రత్యే క సిబ్బందిని మోహ రింపజేస్తున్నారు. 144 ఏళ్ల తర్వాత గ్రహాల అరుదైన కలయిక ఏర్పడనున్న సందర్భంగా ప్రత్యేకత ఉండటంతో భారీ రద్దీ నెలకొనబోతోందని అధికారులు పేర్కొంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అఖిలభారతీయ అఖాడాపరిషద్, అఖాడాలకు ప్రత్యేక సూచనచేసింది. ఆరోజు అమృత్స్నాన్కు తరలిరానున్న 13 లక్షల అఖాడాలు తమకు కేటాయించిన సమయంలోనే త్రివేణి సంగమంలో



స్నానమాచరించేప్రక్రియను ముగించాలని కోరింది. దీనివల్ల ఇతర భక్తులకు అసౌకర్యం ఉండదని వివరించింది. జనవరి 29 మౌని అమావాస్య, ఫిబ్రవరి 3 వసంతపంచమి, ఫిబ్రవరి 12 మాఘపూర్ణిమ, ఫిబ్రవరి 26 మహాశివరాత్రి పర్వదినాల్లో భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నట్లు ప్రకటించింది.

# ఘంటా చక్రపాణి నియామకంపై సర్కార్కు హైకోర్టు నోటీసులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24: అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణి నియామకంపై సర్కారుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చక్రపాణిని వీసీగా నియ మించారని హైకోర్టులో హనుమకొండకు చెందిన అసోసియేట్ రిటైర్డ్ ప్రొఫెసర్ కుమారస్వామి పిటిషన్ దాఖలు చేశారు. చక్రపాణి పదవీవిరమణ ముగిసినా వీసీగా ఎలా నియమిస్తారని, వీసీగా చక్రపాణికి అర్హతలు లేవని, జీవో229ను రద్దు చేయాలని కోరుతూ పిటిషనర్ వాదించారు. ఈ పిటిషన్పై విచారణ చేపట్టిన హైకోర్టు వచ్చే నెల 11లోగా కౌంటర్ దాఖలు చేయాలంటూ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. జస్టిస్ కె.లక్ష్మణ్ పిటిషన్ను విచారించారు. చక్రపాణిని గత డిసెంబర్లో తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీగా నియమించింది.

# మాతృ భాష కంటి చూపంత విలువైనది

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి24:మన మాతృభాష మన కంటిచూపంత విలువైనదని, మన భావాలను మాతృభాషలోనే వ్యక్తం చేయాలని మాజీ రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఆయన శుక్రవారం గుజరాత్ యూనివర్సిటీ 73వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ తన తల్లిని, మాతృభూమిని, మాతృభాషను గౌరవించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని యువత బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఎందుకంటే ఎవరైనా సరే సత్తా ఉంటే అగ్రస్థానానికి చేరుకునేందుకు ప్రజాస్వామ్యం వీలుకల్పిస్తుందన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం తన యవ్వనంలో వార్తాపత్రికలు వేసేవారు. ప్రస్తుత ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ రైల్వే స్టేషన్లో టీ అమ్మేవారు. వారంతా కింది స్థాయి నుంచి ఎదిగినవారేనని, తమ కుటుంబాలలో సాధారణ ఉంటూ సాధించారని అన్నారు. తన కుటుంబంలో తానే తొలి పట్టభద్రుడినని వెంకయ్య నాయుడు వివరించారు.

# గ్రామ సభల్లో లబ్ధిదారుల జాబితా ఫైనల్ కాదు : డిప్యూటీ సీఎం విక్రమార్క

హైదరాబాద్, జనవరి 24, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాల కు అర్హులను గుర్తించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు రసాభాసగా మారాయి. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన జాబితాలో తమ పేర్లు లేవని పలువురు నేరుగా అధికారులతో వాగ్వాదానికి దిగుతు న్నారు. అర్హులకు బలంగా ఉన్న వారికే, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సంబంధించిన వారి పేర్లు మాత్రమే తుది జాబితాలో వస్తున్నాయంటూ వివిధ ప్రాంతాల్లో పలువురు ఆందోళనకు దిగుతున్నారు. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రామ సభల్లో అధికారులు ప్రకటిస్తున్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదన్నారు.

**ముగిసిన గ్రామ సభలు**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ/వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామ/వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

# పెన్నాకు గోదావరి నీళ్లు? రేవంత్ సర్కార్ ఏం చేస్తోంది?

## మాజీ మంత్రి హరీశ్రావు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 24: తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తుందని హరీశ్రావు మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. గోదావరి నీళ్లను పెన్నాకు తీసుకెళ్లేందుకు ఏపీ ప్రభుత్వం చేస్తోంది అని హరీశ్రావు తెలిపారు. గోదావరి నీళ్లను ఏపీకి తీసుకెళ్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది..? బనకచర్ల ఆపాలని ఏపీకి సీఎం రేవంత్ రెడ్డి కనీసం లేఖ కూడా రాయలేదని ఆరోపించారు. నాలుగు ప్రాజెక్టులకు నీళ్ల కేటాయింపులు పెం డింగ్లో ఉన్నాయని, ప్రాజెక్టులకు అనుమతుల సాధనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందన్నారు. బనకచర్లకు నిధుల కోసం చంద్రబాబు కేంద్రానికి లేఖలు రాశారు. చంద్రబాబు లేఖపై కేంద్రంలో దస్త్రం కదులుతోంది. చంద్రబాబు నవంబర్లో లేఖ రాస్తే సీఎం రేవంత్ ఏం చేశారు..? బనకచర్లపై సీఎం ముందుకెళ్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు.బనకచర్లతో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని, బనకచర్లపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అని హరీశ్రావు మండిపడ్డారు. కృష్ణా జలాల విషయంలో సెక్షన్ 3ని సాధించింది కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని హరీశ్రావు తెలిపారు. ఇప్పుడు సెక్షన్ 3పై ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఏపీ సుప్రీంకోర్టుకు వెళ్తే కనీసం కేవియట్ వేయరా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని అధికారులు సరిగ్గా మార్గదర్శకత్వం చేయట్లేదు. మంచి అడ్వకేట్లను పెట్టి సెక్షన్ 3 విషయంలో వాదించాలి కదా..? అని ప్రశ్నించారు. సాగునీటి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి విఫలమయ్యారు. మేడిగడ్డను పండబెట్టారు. పాలమూరును పక్కకు పెట్టారు. ఇప్పటికైనా నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే ప్రభుత్వం మెద్దు నిద్ర వీడాలి. అఖిలపక్షం వేస్తే సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని హరీశ్రావు స్పష్టం చేశారు.ఏపీ మాజీ సీఎస్ ఆదిత్యానాథ్ ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ విషయంలో రేవంత్ గురుదక్షిణ చెల్లించారేమో..? బనకచర్లను గండికొట్టేందుకు ఏపీ, కర్ణాటక యత్నాలు చేస్తున్నాయి.

# కర్పూరి ఠాకూర్ పేదల కోసం జీవితాన్ని అంకితం చేశారు: కిషన్రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి24: భారతరత్న కర్పూరి ఠాకూర్ పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. తర్వాత బీజేపీ2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బీహార్కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

# ‘8 వసంతాలు’ టీజర్ లాంచ్



మోస్ట్ సక్సెస్ ఫుల్ పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ బిగ్ స్టార్లతో హైబడ్జెట్ ఎంటర్‌టైనర్‌లను నిర్మించడమే కాకుండా కంటెంట్ రిచ్ మూవీలను రూపొందిస్తోంది. ఇంటర్నేషనల్ అవార్డులు గెలుచుకుని విమర్శ కుల ప్రశంసలు పొంది ‘మను’తో దర్శకుడిగా డెబ్యూ చేసి దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టితో కాన్సెప్ట్ బేస్డ్ మూవీ ‘8 వసంతాలు’ను నిర్మిస్తున్నారు. ఎంఎడి ఫేమ్ అనంతిక సనీల్‌కుమార్ ఈ మూవీలో హీరోయిన్. ఇందులో ఆమె శుద్ధి అయోధ్య పాత్రలో కనిపించనుంది. ఈచిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్‌తో ఇప్పటికే మంచి క్రియేట్ చేసింది. కొత్తగా విడుదలైన టీజర్ విడిపోవడం వల్ల కలిగే బాధలతో వున్న కన్న పసునూరిని అవంతిక ఓదార్చడంతో ప్రారంభమవుతుంది. అతని దుఃఖం లోతును ఆమె అర్థం చేసుకోలేదని చెప్పడంతో హను రెడ్డితో తన ఫస్ట్ లవ్‌ని రివిల్ చేస్తోంది. ‘ఎవరి తుపాన్ లు వారికి వుంటాయి లోపల. కొందరు బయట పడతారు, ఇంకొందరు ఎప్పటికీ పడరుఖి ఈ డైలాగ్ క్యారెక్టర్స్ బ్యాక్ డ్రాప్‌ని ఎమోషనల్ గా ప్రజెంట్ చేసింది. ఫణీంద్ర నర్సెట్టి రైటింగ్ కథనంలో పొయిటిక్ టచ్, రివర్స్ ఫ్లాష్‌బ్యాక్‌తో చేయడం టీజర్‌కు డెప్త్ యాడ్ చేసింది. అనంతిక సనీల్‌కుమార్ పాత్ర ఆకట్టుకుంటుంది, టీజర్ కన్న పసునూరి, హను రెడ్డి యొక్క కీలక పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. విశ్వనాథ్ రెడ్డి ఛాయాగ్రహణం విజువల్‌గా అద్భుతంగా వుంది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం ఎమోషనల్ డెప్త్‌ని కంప్లీట్ చేసింది. ఈ టీజర్ ఎమోషనల్ లేయర్స్‌కి స్టేజ్‌ని సెట్ చేసింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు హార్ట్ వార్మింగ్ మూవీగా రూపొందుతోంది. ఈ చిత్రానికి అరవింద్ మూలే ప్రొడక్షన్ డిజైనర్‌గా, శశాంక్ మాలి ఎడిటర్‌గా, బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. మేకర్స్ త్వరలో రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేయనున్నారు. నటీనటులు: అనంతిక సనీల్ కుమార్, హను రెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన, కన్నా, స్వరాజ్ రెబ్బాప్రగడ, సమీరా కిషోర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, బ్యానర్: మైత్రీ మూవీ మేకర్స్, సిఈవో: చెర్రీ, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్ డీఓపీ: విశ్వనాథ్ రెడ్డి. ప్రొడక్షన్ డిజైనర్: అరవింద్ మ్యూల్ ఎడిటర్: శశాంక్ మాలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బాబాసాయి కుమార్ మామిడిపల్లి యాక్షన్, కొరియో గ్రఫీ: వింగ్ చున్ అంజి.

# ‘సంక్రాంతికి వస్తున్నాం’ మీట్ ది ప్రెస్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ బాక్సాఫీస్ సంభవం క్యూ అండ్ ఏ ప్రెస్ మీట్‌ని నిర్వహించింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

**వెంకటేష్, సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌ని ఎలా ఎంజాయ్ చేస్తున్నారు?** వండర్ ఫుల్ హ్యాపీ ఫీలింగ్. సంక్రాంతికి హానెస్ట్‌గా ఓ ఫ్యామిలీ సినిమా ఇవ్వాలని అనుకున్నాం. కానీ ఆడియన్స్ సినిమాని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్ళారు. చాలా సపోర్ట్, ఎంకరేజ్మెంట్ ఇచ్చారు. హిట్ కాదు.. ట్రిపుల్ బ్లాక్ బ్లాక్ బస్టర్ అంటున్నారు. ఈ సినిమాకి ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్ యూ.

**వెంకటేష్, అనిల్ ఈ సినిమాకి ప్రమోషన్స్ ఐడియా చెప్పినపుడు ఎలా అనిపించింది?** ఈ సినిమా చేస్తున్నప్పుడు ఒక పాజిటివ్ ఎనర్జీ వుండేది. ఈ సినిమా జర్నీ ఒక మ్యాజికల్‌గా అనిపించింది. అన్నీ అద్భుతంగా కుదిరాయి. ఇదంతా డివైన్ ఎనర్జీగా భావిస్తున్నాను.

**అనిల్, సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ ఎలా అనిపించింది?** ఇంతమంది చూసి అప్రిషియేట్ చేయడం, రెవెన్యూ సైడ్ కూడా మేము ఊహించనదాని కంటే అద్భుతంగా రావడం చాలా ఆనందంగా వుంది. వచ్చిన ప్రతి రూపాయి ప్రేక్షకుడి నవ్వుతో రావడం చాలా హ్యాపీగా వుంది. సినిమాకి కాస్త దూరమైన ప్రేక్షకులు సినిమాకి రావడం ఆనందంగా వుంది. మా ఫ్రెండ్ వాళ్ళ అమ్మ ముప్ఫై ఏళ్ళుగా థియేటర్‌కి వెళ్ళలేదు. మొన్న ఈ సినిమా చూశారు. ఇది చాలా ఎమోషల్‌గా అనిపించింది. మామూలు సినీ గోయర్స్‌తో పాటు సినిమాకి దూరమైన ఓ రెండు శాతం ఆడియన్స్ కూడా వచ్చి చూడటం జరిగింది. అందుకే ఈ టెర్రిఫిక్ రెవెన్యూస్ అనుకుంటున్నాను. ఇది టెన్త్ డే. చాలా స్ట్రాంగ్‌గా ఆడుతోంది. ఇంకా చూడని వారు, మళ్ళీ చూడాలనుకునే వారు ఈ వారం కూడా మంచి రెవెన్యూ ఇస్తారని ఆశిస్తునాను. ఈ సక్సెస్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఫ్యామిలీ సినిమాలకి వున్న స్ట్రెంత్‌ని ఈ సినిమా మరోసారి నిరూపించింది.

**అనిల్ ఈ సినిమా విజయంలో భీమ్స్ మ్యూజిక్ కీలక పాత్ర పోషించింది.. నెక్స్ ఆయనతో జర్నీ ఎలా వుంటుంది?** భీమ్స్‌లో నాకు నచ్చే క్యాలిటీ దర్శకుడి కావాల్సిన మ్యూజిక్ ఇవ్వడం. ఈ పొంగల్‌తో భీమ్స్ టైం మొదలైయింది. నెక్స్ట్ పదేళ్ళు తనదే. తనతో నా జర్నీ వుంటుంది.

**వెంకటేష్ ఈ జర్నీలో అనిల్‌లో ఎలాంటి మార్పులు గమనించారు?** నేను తొలిసారి కలిసినప్పుడు అనిల్ ఓ రైటర్. తనలో అప్పుడే ఒక స్పార్క్ కనిపించింది. మా మధ్య మంచి రేపో వుంది. తనతో ఎప్పుడూ ఓ ఫ్రెండ్ లానే వుంటాను. మేము చాలా ఎంజాయ్ చేస్తూ వర్క్ చేస్తాం, అందుకే రిజల్ట్ ఇంత పాజిటివ్‌గా వుంటుంది. తను చాలా ఎనర్జిటిక్‌గా వుంటారు.

**భీమ్స్, అనిల్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** అనిల్ ఓ లైబ్రెరి. ఆయన దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను. చాలా చిన్న చిన్న పదాలని ఎంత అందంగా పట్టుకోవచ్చో తెలుసుకున్నాను. సంక్రాంతికి వస్తున్నాం ఓ అమ్మలాంటి జ్ఞాపకం. ఈ సినిమాతో ప్రతి గడపకు వెళ్ళగలిగాను. వెంకటేష్ కలిసుందాం రా పాటలని ప్రేక్షకులు ఎంత గుండెల్లో పెట్టుకు న్నారో ఈ సినిమా పాటలని కూడా అదే స్థాయిలో ఆస్వాదించారు. ప్రేక్షకుల ప్రేమకు ధన్యవాదాలు.

**వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మీ కాంబినేషన్ లో సౌందర్యని గుర్తు చేశారనే కాంప్లిమెంట్స్ వచ్చాయి.. మీకు ఎలా అనిపించిందా?** ఐశ్వర్య అద్భుతంగా పెర్ఫామ్ చేసింది. తనకి మంచి రోల్ దొరికింది. తను చాలా అనుభవం వున్న నటి. ఈ జోనర్ చేయడం



తనకి కొత్త. అనిల్ చాలా చక్కని పెర్ఫార్మెన్స్ రాబట్టుకున్నాడు.

**అనిల్, బుల్లి రాజు పాత్ర వైరల్ కావడం ఎలా అనిపించింది?** ఆ పాత్రని అందరూ చాలా పాజిటివ్‌గా తీసుకొని ఎంజాయ్ చేస్తున్నారు. సెకండ్ హాఫ్‌లో ఇంకొన్ని సీన్స్ వుంటే బావుండేదని అంటున్నారు.

# ‘లైలా’ సాంగ్ లాంచ్ ఈవెంట్

మాస్ కా దాస్ విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, రామ్ నారాయణ్, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ లైలా నుంచి యూత్ ఫుల్ నంబర్ ఇచ్చుకుందాం బేబీ లాంచ్ మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్ కమింగ్ యూత్‌ఫుల్ ఎంటర్ టైనర్ లైలా. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. మేకర్స్ సెకండ్ సింగిల్ ఇచ్చుకుందాం బేబీని లాంచ్ చేశారు. లియోన్ జేమ్స్ స్వరపరిచిన ఈ ట్రాక్ అప్ బీట్ మోడ్రన్ స్టయిల్ బ్లెండ్‌తో ఆకట్టుకుంది. ఈ పాటని ఆదిత్య ఆర్కే, ఎంఎం మానసి ఎనర్జిటిక్ వోకల్స్ ఆలపించారు. పూర్ణాచారి అందించిన సాహిత్యం లీడ్ పెయిర్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేసింది. యూత్ ఫుల్ ఎనర్జీతో సాంగ్ వైరల్‌గా మారింది. విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మల కెమిస్ట్రీ అదిరిపోయింది. బీచ్ బ్యాక్ డ్రాప్ పాట వైబ్‌ను మరింతగా పెంచుతోంది. ఆకాంక్ష శర్మ తన చార్మ్‌తో సన్నివేశానికి అదనపు గ్లామర్‌ను తెస్తుంది, విశ్వక్సేన్ చరిస్మాటిక్‌గా కనిపించాడు. ఫుట్ ట్యాపింగ్ నెంబర్ ఇచ్చుకుందాం బేబీ మ్యూజిక్, విజువల్స్ రెండింటిలోనూ కట్టిపడేసింది. ఫస్ట్ సింగిల్ సోను మోడల్ లాగానే, ఇచ్చుకుందాం బేబీ కూడా సూపర్ హిట్ అవుతుంది. ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే వాసుదేవ మూర్తి రాశారు, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న థియేటర్లలో విడుదల కానుంది. సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌లో మాస్ కా దాస్ విశ్వక్సేన్ మాట్లాడుతూ, అందరికీ నమస్తే. యాక్టర్‌గా నా విష్‌లో వున్న సినిమా లైలా. ఇలాంటి కథ క్యారెక్టర్ చేయాలని ఎప్పటినుంచో వుండే. డైరెక్టర్ రామ్ నారాయణ్ కథ చెప్పగానే నేను చేస్తానని చెప్పాను. ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన సాహు అన్న థాంక్ యూ. ఫిబ్రవరి 14న వస్తున్నాం. వాలెంటైన్స్ డేకి సింగిల్స్ తమకు ఎవరూ లేరని బాధపడుతుంటారు. ఈ వాలెంటైన్స్ డే కి మీకు లైలా వుంది. అమ్మాయిలు సింగిల్ అని అనుకుంటే మీకు సోను మోడల్ వున్నాడు. (నవ్వుతూ) నా కెరీర్‌లో యాక్షన్ టచ్ తో అవుట్ అండ్ అవుట్ కామెడీ ఫిల్మ్ ఇదే. న్యూ ఏజ్ ఫిలిం. మీరంతా ఎంజాయ్ చేస్తారు. ఫిబ్రవరి 14కి కలుద్దాం. అప్పటివరకూ ఇచ్చుకుందాం బేబీని ఎంజాయ్ చేయండి. ఇది అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఫిల్మ్. చాలా క్లీన్ ఫిల్మ్ తీశాం. లైలా మీకు నచ్చుతుంది. లైలా కోసం రెడీ అవ్వడానికి రెండేసి గంటలు పట్టేది. నిజంగా అమ్మాయిలకు హ్యాట్సప్ చెప్పాలి. ఫిబ్రవరి 1న రాయలసీయ మాస్ సాంగ్ ఓహో రత్తమ్మ రిలీజ్ చేస్తున్నాం. అది కూడా అదిరిపోయింది అన్నారు. డైరెక్టర్ రామ్ నారాయణ్ మాట్లాడుతూ, ఇలాంటి సబ్జెక్ట్ చేయడం ఒక ఛాలెంజ్. ఇలాంటి సబ్జెక్ట్‌ని ఒప్పుకున్నందుకు సాహుకి చాలా థాంక్స్. ఈ కథ ఇద్దరు ముగ్గురు హీరోలు చెప్పాను. లేడి గెటప్ వేయడం అంత ఈజీ కాదు. సినిమా అంటే పిచ్చి వున్నాడే చేయాలి. అలాంటి పిచ్చి వున్న విశ్వక్ నాకు దొరికారు. తనకు లైఫ్‌లాంగ్ రుణపడి వుంటాను. నా టీం అందరి టెక్నికల్ బ్రిలియన్స్ మీకు స్క్రీన్‌పై కనిపిస్తుందిఅన్నారు. నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ, రామ్ కథ చెప్పిన తర్వాత కొందరు హీరోలకు అప్రోచ్ అయ్యాను. లేడి క్యారెక్టర్‌ని చేయగలుగుతామా లేదా అనుకునే టైంలో విశ్వక్ ఇలాంటి క్యారెక్టర్ కోసం తను ఎదురుచూస్తున్నాని చెప్పి సినిమా కోసం చాలా కష్ట పడ్డారు. ఇది మంచి క్యారెక్టర్‌గా తన కెరీర్‌లో నిలిచిపోతుంది. యూత్ ట్యాలెంట్‌తో ఈ సినిమా కోసం పనిచేశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. లిరిక్ రైటర్ పూర్ణచారి మాట్లాడుతూ, ధమ్కిలో ఆల్ మోస్ట్ పడిపోయిందే పిల్లా సాంగ్ నేనే రాశాను, అది వంద మిలియన్స్ కొట్టింది. ఇప్పుడీ ఈ సాంగ్‌కి రెండు వందల మిలియన్స్‌కి మించి రావాలని కోరుకుంటున్నాను. ఈపాట రాసే అవకాశం ఇచ్చిన విశ్వక్‌కి, నిర్మాత సాహుకి, డైరెక్టర్ రామ్‌కి థాంక్‌యూ. ఈ సినిమాని పెద్దచేస్తారని కోరుకుంటున్నాను అన్నారు.



# ‘తండేల్’ నుంచి లవ్ సాంగ్ రిలీజ్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తండేల్. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. మొదటి రెండు పాటలు బుజ్జి తల్లి, నమో నమః శివాయకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత మేకర్స్ రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ హైలెస్సో హైలెస్సాను విడుదల చేశారు. హైలెస్సో హైలెస్సా సాంగ్ లాంగ్ డిస్టెన్స్ రిలేషన్స్ షిప్‌ని, ఎదురుచూపులని, నాగ చైతన్య, సాయి పల్లవి మధ్య ఉన్న అనురాగాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. వండర్ ఫుల్ మెలోడీస్‌ని కంపోజ్ చేయడంలో మాస్టర్ అయిన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్, హృదయాన్ని తాకే మరొక లవ్ మెలోడీని కంపోజ్ చేశారు. శ్రేయ ఘోషల్, నకాష్ అజీజ్ వోకల్స్ మెలోడీని మరింత ఎలివేట్ చేశాయి. శ్రీమణి లిరిక్స్ విడదీయరాని ప్రేమని చాలా గొప్ప ప్రెజెంట్ చేశాయి. సాయి పల్లవి, నాగ చైతన్య కెమిస్ట్రీ బ్యూటీఫుల్‌గా వుంది. నాగ చైతన్య రగ్గడ్ లుక్‌లో అదరగొట్టారు, సాయి పల్లవి ఎలిగెంట్‌గా తన క్లాసిక్ డ్యాన్స్ మూమెంట్స్‌తో కట్టిపడేసింది. ఈ ఇద్దరి జోడి అద్భుతంగా వుంది. అద్భుతమైన విజువల్స్, వోకల్స్, కంపోజిషన్‌తో ఈ పాట బ్లాక్ బస్టర్ లవ్ సాంగ్‌గా నిలిచింది.



టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు, శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా, శ్రీనాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. తండేల్ ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తారాగణం: నాగ చైతన్య, సాయి పల్లవి సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: చందూ మొండేటి, సమర్పణ: అల్లు అరవింద్ నిర్మాత: బన్నీ వాసు, బ్యానర్: గీతా ఆర్ట్స్ సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, డిఓపీ: శ్యామ్‌దత్ ఎడిటర్: నవీన్ నూలి, ఆర్ట్: శ్రీనాగేంద్ర తంగల, పీఆర్వో: వంశీ శేఖర్ మార్కెటింగ్:ఫస్ట్‌షో

# యానిమేషన్ స్టూడియో ప్రారంభించిన ‘ఫన్ మోజీ’ టీం

‘ఫన్ మోజీ’ అంటూ యూట్యూబ్‌లో అందరినీ నవ్వించే టీం ఇకపై సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించేందుకు రెడీ అయింది. మన్వంతర మోషన్ పిక్చర్స్ మీద కొత్త ప్రాజెక్టులను ప్రారంభించబోతోన్నారు. అంతే కాకుండా డెమీ గాడ్ క్రియేటివ్స్ అంటూ వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా ప్రారంభించనున్నారు. మన్వంతర మోషన్ పిక్చర్స్ అనే ఈ కొత్త ప్రొడక్షన్ హౌస్‌లో ఆల్రెడీ ఓ సినిమాను ప్రారంభించినట్టుగా టీం తెలిపింది. ఈ క్రమంలో ఫన్ మోజీ టీం మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్వహాకులు సుశాంత్ మహాన్, హారీష్, సంతోష్, సుధాకర్ రెడ్డి, సాత్విక్ మీడియాతో ముచ్చటించారు. సుశాంత్ మహాన్ మాట్లాడుతూ, ‘యూట్యూబ్‌లో మా ఫన్ మోజీకి మిలియన్ల సబ్ స్క్రైబర్లు, బిలియన్ల వ్యూస్ వచ్చాయి. మా అందరినీ ఎంతగానో ఆదరించారు. ఇక ఇప్పుడు మేం సినిమా ప్రొడక్షన్‌లోకి కూడా రాబోతోన్నాం. దాంతో పాటుగా వీఎఫ్ఎక్స్ సంస్థను కూడా లాంచ్ చేయబోతోన్నాం. ఆల్రెడీ మా వీఎఫ్ఎక్స్ సంస్థ డెమీ గాడ్ క్రియేటివ్స్ కిరణ్ అబ్బవరం దిల్ రూబా సినిమా కోసం పని చేస్తోంది. మేం ముగ్గరిగా ప్రారంభించిన ఈ సంస్థలో ఇప్పుడు 40 మందికి పైగా ఉన్నాం. యూట్యూబ్‌లో మా అందరినీ ఆదరించినట్టుగానే సినిమాల్లోనూ మా అందరినీ ఎంకరేజ్ చేయాలని కోరుతున్నాం. వీఎఫ్ఎక్స్ విషయంలో మన టాలీవుడ్ స్టాండర్డ్స్‌ని పెంచాలని అనుకుంటున్నాం. మున్ముందు ఇతర సంస్థలతోనూ కలిసి పని చేయాలని అనుకుంటున్నామ’ని అన్నారు.



# ఏప్రిల్ 10న ‘జాట్’ విడుదల

బాలీవుడ్ లెజెండ్ సన్నీ డియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ జాట్ విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై డైనమిక్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో సన్నీ డియోల్ ఇంటెన్స్ యాక్షన్‌ప్యాక్డ్ అవతార్‌లో కనిపించారు. భుజంపై భారీ తుపాకీతో ఫెరోషియస్ గా ముందుకు సాగుతున్నాడు. బ్యాక్ డ్రాప్ లో హెలికాప్టర్, కరెన్సీ నోట్లు గాలిలో ఎగురుతున్నాయి. స్టైల్, స్వాగర్‌ను ప్రజెంట్ చేసిన సన్నీ డియోల్ లుక్ అదిరిపోయింది, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రికార్డు స్థాయి టీజర్ విడుదల తర్వాత రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ తో ఫ్యాన్స్ లోసందడి నెలకొంది. పుష్ప 2 తో పాటు ప్రపంచవ్యాప్తంగా 12,500 స్క్రీన్లలో ప్రదర్శించబడిన ఈ టీజర్, ఈ సంవత్సరంలో మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామాగా నిలిచే స్టేజ్‌ని సెట్ చేసింది. ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. “జాట్” చిత్రానికి సంగీతం థమన్ ఎస్, రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. అనల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని హామీ ఇస్తున్నాయి. ఏప్రిల్ 10కి కౌంట్ డౌన్ ప్రారంభమవుతున్నందున, అభిమానులు అడ్రినలిన్‌తో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ కోసం ఎదురుచూస్తున్నారు. తారాగణం: సన్నీ డియోల్, రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, టిజి విశ్వ ప్రసాద్.



# పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో ‘వెంకటలచ్చిమి’

‘ఆర్ఎక్స్ 100’ సినిమాతో యూత్ గుండెల్లో సెగలు రేపి, ‘మంగళవారం’ మూవీతో మనసు దోచుకున్న బ్యూటీ పాయల్ రాజ్‌పుత్.. ఈ సారి పాన్ ఇండియా సినిమాతో రాబోతోంది. 6 భాషల్లో ‘వెంకటలచ్చిమి’గా ఎంట్రీ ఇవ్వబోతోంది. రాజా, ఎన్ఎస్ చౌదరి నిర్మాతలుగా, డైరెక్టర్ ముని దర్శకత్వంలో పాయల్ రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న ‘వెంకటలచ్చిమి’ మూవీ హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ముని మాట్లాడుతూ.. ‘వెంకటలచ్చిమి’గా కథ అనుకున్నప్పుడే పాయల్ రాజ్‌పుత్ సరిగ్గా సరిపోతారనిపించింది. పాన్ ఇండియా సినిమాగా తెలుగుతో పాటు హిందీ, పంజాబీ, కన్నడ, మలయాళం, తమిళం భాషల్లో తెరకెక్కిస్తున్నాం. ట్రైబల్ గర్ల్ యాక్షన్ రివైంజ్ స్టోరీతో కూడిన ఈ రివేంజ్ డ్రామా ఇండియన్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించడం ఖాయం” అని అన్నారు. హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ, ‘మంగళవారం’ సినిమా తర్వాత ఎన్నో కథలు విన్నాను. నచ్చక రిజెక్ట్ చేశాను. డైరెక్టర్ ముని గారు ‘వెంకటలచ్చిమి’ కథ చెప్పగానే చాలా నచ్చేసింది. ఈ సినిమా తర్వాత నా పేరు ‘వెంకటలచ్చిమి’గా స్థిరపడిపోతుందేమో అన్నంతగా బలమైన సబ్జెక్టు ఇది. నా కెరీర్‌కి నెక్స్ లెవల్‌గా ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నిలిచిపోతుందనే నమ్మకం ఉంది.” అని అన్నారు. యూత్ ఆడియన్స్‌కు హాట్ ఫేవరేట్ హీరోయిన్‌గా మారిపోయింది పాయల్ రాజ్‌పుత్. ఈసారి డిఫరెంట్ కాన్సెప్టు, ఛాలెంజింగ్ రోల్‌తో ఈ పాన్ ఇండియా సినిమా చేయడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ముని మ్యూజిక్ డైరెక్టర్: వికాస్ బడిశా, ప్రొడ్యూసర్: రాజా, ఎన్ఎస్ చౌదరి, పీఆర్వో: కడలిరాంబాబు, అశోక్ దయ్యాల.



## మిర్నా మీనన్ న్యూ లుక్



# ఎత్తైన పర్వత శిఖరాల్ని అధిరోహించి..



ఒక్క పర్వతం ఎక్కడానికే ఎంతో ధైర్యం కావాలి. అలాంటిది ఏడు ఖండాల్లోని ఏడు అత్యంత ఎత్తైన పర్వత శిఖరాల్ని అధిరోహించడమంటే మాటలా! అది కూడా పదిహేడేళ్లకే! ప్రపంచంలోనే ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచాడు కామ్య కార్తికేన్.

16 ఏళ్లకే ఎవరెస్ట్‌ని అధిష్టించింది కామ్య. అప్పటికి ప్రపంచంలో ఆ ఘనత సాధించిన రెండో పిన్న వయస్కురాలు. అదివరకే అయిదు ఖండాల్లోని అయిదు ఎత్తయిన పర్వతాల్ని అధిరోహించిందామె. ఏడు ఖండాల్లోని ఏడు ఎత్తైన పర్వతాల్ని అధిరోహించాలంటే తన లక్ష్యంలో చివరకు మిగిలింది అంటార్కిటికాలోని విన్సన్... దీన్ని కూడా తాజాగా నెలకొని ఉంది. ముంబయికి సమీపం లోని లోనా వాలాలో ఉంటుంది కామ్య కుటుం బం. తను అక్కడ నేవీ చిల్డ్రన్ స్కూల్లో పన్నెండో తరగతి చదువుతోంది. వీళ్లుండేది ఓ 20వ అంతస్థులో అయినా మెట్లదారిలోనే వెళ్తుంది తను. వెనక బ్యాగు కూడా ఉంటుంది. అలా రోజులో కనీసం పదిసార్లయినా చేస్తుంది. ట్రెక్కింగ్ దగ్గం పడినప్పుడు దీన్నే ప్రాక్టీసుగా అనిపిస్తుంది. ట్రెక్కింగ్ కోసం ఆమె పడే తపనకు ఇదో ఉదా హరణ. కావ్య తండ్రి కార్తికేయ నేవీలో కమాం డర్. ఆయనకు మొదట్నుంచీ పర్వతారోహణ అంటే ఆసక్తి. ఆయన చెప్పే వింతలూ, విశేషాలు వింటూ చిన్నప్పుడే తను అటు వైపు అడుగులు వేయనుంది. ఏడేళ్లప్పుడు మొదటిసారి తల్లితో కలిసి ఉత్తరాఖండ్లోని చంద్రశిల పర్వతంపైకి ట్రెక్కింగ్‌కి వెళ్లింది. ఆపై అనేక శిక్షణ కార్యక్రమాలకు హాజరయ్యారు. 13 ఏళ్లకే ఆఫ్రికాలోని కిలిమంజారోని అధిరోహించి తన 'మిషన్ సాహస్'ను మొదలు పెట్టిం ది. ఏడు ఎత్తయిన పర్వతాల్ని అధిరోహించడం, ఉత్తర, దక్షిణ ధ్రువాల దగ్గర స్కీయింగ్ చేయడమే దీని లక్ష్యం. ఈ ఏడు శిఖరాలను అధిరోహించినప్పుడు తండ్రి ఆమెతోపాటే ఉండటం విశేషం. ట్రెక్కింగ్ లో పడి చదువుని నిరక్ష్యం చేయ లేదు. క్లాస్ టాపర్లలో ఒకరిగా నిలుస్తోంది. భరత నాట్యంలో ప్రవేశం ఉంది. గిటార్ వాయిస్తుంది. మారథాన్ల లో పాల్గొంటుంది. స్కీ మోంటెనీరింగ్ క్రీడాకారిణి కూడా. ఖేలో ఇండియా పోటీల్లో గెలిచిన కావ్య వచ్చే నెల చైనాలో జరిగే వింటర్ ఏషియన్ గేమ్స్ లోనూ పాల్గొంటోంది. ఇదంతా ఎలా సాధ్య మంటే... నాన్న నేవీ క్రమశిక్షణ నాకూ అలవాటైంది. పర్వతారోహణకు ఎంతో శక్తిసామర్థ్యాలు అవసరం. ఖర్చు కూడా ఎక్కువే వాటన్నింటికంటే ముఖ్యమైన అంశం మన ఆలోచనల్లో ఉంటుంది. ఒకసారి నిరాశ ఆవహిస్తే అంతా అసాధ్యంలా తోస్తుంది. కానీ ఆ పరిస్థితి రానీయను. బాగా అలసిపోయినప్పుడు నా పాదాల్ని మాత్రమే చూసుకుంటూ ఒక పైన ఇంకోటి వేసుకుంటూ పైపైకి వెళ్తా, ఇంకేమీ ఆలోచించను. అలా శిఖరంపైకి చేరుకుంటా అని బదులిస్తుంది. □

# సినిమాలకి ఆర్కిటెక్‌గా గుర్తింపు..



**ఆర్కిటెక్చర్ చదివిన అమ్మాయి... అకస్మాత్తుగా సినిమాల్లోకి వెళతానంది. రిస్క్... వద్దన్నారంతా. కానీ ఆ రిస్క్ తీసుకోవడానికి గుమ్మడి లక్ష్మీ నైమిష భయపడలేదు. దాన్నో సవాలుగా స్వీకరించింది. కాబట్టి, హాలీవుడ్ నాట తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటుంది. ఈ తెలుగమ్మాయి గూర్చి తెలుసుకుందాం..**

తెరమీద బాధాకరమైన సన్నివేశం వస్తే ఏడవడం... పాటలను ఎంజాయ్ చేయడం... ఒకప్పుడు సగటు ప్రేక్షకురాలిగా నేనూ చేశా. ఈ రంగంలోకి రావాలన్న ఆలోచన వచ్చింది మాత్రం ఆర్కిటెక్చర్ చదివేటప్పుడే. మాది గుంటూరు, కానీ పెరిగిందంతా హైదరాబాద్‌లో. నాన్న వెంకట నరసింహారావు కన్స్ట్రక్షన్ వ్యాపారి అమ్మ కిరణ్మయి, బీఆర్క్ చివరి ఏడాదిలో మాకు 'సెట్ డిజైనింగ్' టాపిక్ ఉంది. ప్రాజెక్ట్ చేస్తున్నప్పుడు సినిమాలపై ఆసక్తి పెరిగింది. రిసెర్చ్ చేస్తే అమెరికాలో సంబంధిత కోర్సులున్నాయని తెలిసింది. టాప్ కాలేజీలకు దరఖాస్తు చేసుకున్నాదు.. నా నిర్ణయాన్ని ఇంట్లో చెప్పా. మొదటి రిస్క్.. వద్దు అనే అన్నాడు. కానీ ప్రముఖ సంస్థల్లో ఒకటైన 'అమెరికన్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్' (ఏఎఫ్)లో సీటొచ్చిందని తెలిశాక ప్రోత్సహిం చారు. నిజానికి ఎస్ఐఐలో సినిమా అనుభవం లేనివారిని త్వరగా తీసుకోరు. నా ఆర్కిటెక్చర్ నేపథ్యం, కాలేజీలో ఫెస్ట్ కోసం నేను చేసిన సెట్ నాకు సాయపడింది. కానీ నా తోటివాళ్లంతా అనుభవజ్ఞులు. నాకంతా కొత్తగా ఉంటే.. మిగిలినవాళ్లు పరిచయమున్న విషయాలే అన్నట్లు ఉండే వారు. వాళ్లతో పోటీపడాలంటే కష్టపడాలని అర్థమైంది. అందుకే ప్రత్యేక తరగతులకు హాజరు చేశారవ్వడం, ఫ్యాకల్టీకి అసిస్టెంట్‌గా చేయడం లాంటివన్నీ. నేర్చుకోవచ్చని సెట్ డిజైనింగ్ సంస్థల్లో కాఫీలూ అందించా, దీనికితోడు తరగతి లో చెప్పిన పాఠాలను వారంతా సినిమాగా తీసి చూపిం చాలి. దీన్ని కాలేజీలో అందరికీ చూపిస్తారు, రివ్యూలూ తీసుకుంటారు. చాలామందితో పనిచేయాలి. అలా చేసిన తొలిచిత్రం హారర్‌ది. ఇది నాకో సవాలే. రిసెర్చ్ చేసి పూర్తిచేశా, ప్రశంసలతోపాటు విమర్శలూ వచ్చాయి. ఇవేకాదు, డబ్బులు తీసుకోకుండా బయటి ప్రాజెక్టులూ చేశా. ఏడాదిపాటు విరామమే లేకుండా వచ్చిన ప్రతి ప్రాజెక్టునీ చేశా. అదే నాకు ఫీచర్‌ఫిల్మ్ 'తహనాన్' అకాశాన్ని తెచ్చిపెట్టింది.

**సెట్టని తెలిసి ఆశ్చర్యపోయారు..** తెర మీద నటించేది నట నటులే అయినా... వాళ్ల వ్యక్తిత్వం, హావభావాలు, వేసుకున్న దుస్తులు. ఇలా ప్రతిదానిమీద వాళ్లున్న ప్రదేశం ప్రభావం ఉంటుంది. దాన్ని సీన్‌కి తగ్గట్టుగా తీర్చి దిద్దడం నా పని. ఉదాహ రణకు హీరో పరిచయ సీన్... తను నీట్గా ఉండే వ్యక్తా... ఇంట్లో పెరిగాడా, హాస్టల్లోనా? కార్లు, ఆర్ట్... ఇలా తన ఆసక్తులు వంటి వన్నీ ఒకే ఫ్రేమ్‌లో అర్థమ య్యేలా చెప్పాలి. ప్రతి సన్నివేశంపై రంగుల ప్రభావమూ ఉంటుంది. పరిస్థితిని బట్టి వేటిని ఎంచుకోవాలి అనేదీ చూసు కోవాలి. అలాగే కథ వర్తమానమా... ఏళ్ల క్రితం నాటిదా... అయితే ఏ వస్తువులుండాలి... ఇలా అన్నీ చూసుకుంటూ సినిమాలకు మళ్లీ తగిన మార్పులు చేసుకోవాలి. రెండవ, సినిమాటో గ్రాఫర్‌తో ఎన్నో మీటింగ్‌లు అవుతాయి. 12 గంటలు సెట్లోనే గడిపిన రోజులూ ఉన్నాయి. 'తహనాన్' తాజాగా కల్వర్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ పీచర్ ఫిల్మ్ గా ఎంపి కైంది. చూసిన వాళ్లంతా దీనికోసం ఫిలిప్పీన్స్ వెళ్లారా అని అడిగారు. తీరా అది సెట్టని తెలిసి ఆశ్చర్యపోయారు. అప్పటివరకూ అవకాశాల కోసం నేను పరుగెత్తా. అప్ప ట్నుంచీ అవకాశాలు వెతు క్కుంటూ వస్తున్నాయి. డిస్నీ సంస్థతోనే కాదు... పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్ వంటి ప్రముఖు లతోనూ పనిచేశా. గతఏడాదే నా మాస్టర్స్ పూర్తయింది. ఇప్పటివరకూ 40కిపైగా షార్ట్ ఫిల్మ్, ఫీచర్ ఫిల్మ్స్, మ్యూజిక్ వీడియోలు చేశా. తెలుగులోనూ చేశా... అవి త్వరలో విడు దలవుతాయి. చిన్నప్పట్నుంచీ అమ్మా నాన్నలు ప్రపంచాన్ని చూడు... జీవితాల నుంచి నేర్చుకోమని ప్రోత్సహించేవారు. కాబట్టే, కొత్తదానిలో ప్రవేశించడానికి... నిరూపించుకోవడానికీ ఎప్పుడూ భయపడ లేదు. ఆ అవకాశం ఉన్న ఏ అమ్మాయైనా అనుకున్నది సాధించగలదు. నా వరకూ చేసే పని ఆనందాన్నివ్వాలి అనుకుంటాను. నేనీ పరిశ్రమలోకి రావడానికి కారణమైన తెలుగులోనూ మంచి సినిమాలకు పనిచేయాలన్నది నా కోరిక. □



ఆర్కిటెక్చర్ చేస్తానన్నమాట. చాలా పరిశోధన చేస్తాను. భారతీయ సినిమా అయితే ప్రాప్స్ దొంకవు. దీని కోసం ఇక్కడు న్న కుటుంబా లను కలిసి ఒప్పించి తెస్తా తహ నాన్ కోసం ఫిలిప్పీన్స్ వాళ్లతో స్నేహం చేశా. వాళ్ల ఇళ్లకి వెళ్లి సంప్రదాయం, ఇంటిని తీర్చిదిద్దే తీరు వంటివన్నీ రిసెర్చ్ చేశా. ఇల్లంతా డిజైన్ చేసిన కెమెరా ఒక కోణంలో చూస్తున్నప్పుడు

# త్రివర్ణ సోయగం

ఫ్యాషన్ ఫ్యాషన్



త్రివర్ణ పతాకాన్ని గర్వంగా ప్రదరిశంచే రోజున ఆ రంగులనే పోలి ఉండే దుస్తులను ధరిస్తే? ఆ ఆలోచన జనవరి 26 మరింత వేడుకగా మార్చుతోంది. తెలుపు, నారింజ ఆకుపచ్చ రంగుల కాంబినేషన్‌తో కూడిన మనదైన సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించరడానికి గణతంత్రదినోత్సవం సరైన అవకాశాన్ని అందిస్తుంది. చీరలు, లెహంగా, దుపట్టాలు, ఫ్రాక్‌లు, సల్వార్ సూట్‌లతో మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రదర్శిస్తూనే దేశాభివృద్ధి, విజయాలపై దృష్టిపెట్టాలనే స్ఫూర్తినీ మది నిండి నింపుతుంది. ట్రెండీ, స్టైలిష్ సౌకర్యవంతమైన సంప్రదాయ దుస్తులను గణతంత్రదినోత్సవ స్ఫూర్తిని నింపేలా ధరించవచ్చు.



# ఆకులతో తళతళ



ఇంటి పెరట్లో దొరికే ఆకులతోనే.. పళ్లను సులభంగా తళతళ లాడించేలా చేసుకోవచ్చని అంటున్నారు.

**వేపాకు :** వేప పుల్లలతో దంతధావనం.. పూర్వకాలం నుంచీ ఉన్నదే! ఆయుర్వేదంలోనూ దంతాల ఆరోగ్యానికి వేపాకులను ఉపయోగిస్తారు. వేపాకుల్లో ఉండే యాంటి బ్యాక్టీరియల్ మూలకాలు.. దంతాల్లోని బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. పళ్ల నొప్పి, వాపు నుంచీ ఉపశమనం కలిగిస్తాయి. వేపాకుల్ని నమలడం ద్వారా.. దంతాలు, చిగళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. దంతాల మీద పేరుకుపోయే పాచిని తొలగించ డంలోనూ వేపాకులు ముందుంటాయి.

**జామ ఆకు:** నోటి సంరక్షణలో ముందుండే యాంటి మైక్రోబియల్ లక్షణాలు.. జామ ఆకుల్లో పుష్కలంగా ఉంటాయి. పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు, నోటి దుర్వాసనతోపాటు పళ్లను తళతళా మెరిపించడంలోనూ ఇవి సాయపడతాయి. తాజా జామ ఆకులను శుభ్రంగా కడిగి.. తింటే చాలు. దంత సమస్యలన్నీ ఇట్టే తగ్గిపోతాయి.

**తులసి :** దాదాపు అందరి ఇళ్లలో తులసి మొక్కలు కనిపిస్తాయి. వీటి ఆకులు.. పోషకాల గనులు. తులసి ఆకుల్లోని యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. నోట్లో ఉండే బ్యాక్టీరియాను తరిమేస్తాయి. రోజూ బ్రష్ చేసిన తర్వాత తులసి ఆకుల్ని నమిలితే.. దంతాలు మరింత శుభ్రంగా మారతాయి. తులసి ఆకుల్ని క్రమం తప్పకుండా నమిలితే.. దంతాలపై పాచి వదిలిపోయి, తెల్లగా మెరిసిపోతాయి.

**పుదీనా:** సహజసిద్ధమైన మోత్ ఫ్రెషనర్‌గా.. 'పుదీనా'కు పేరు. ఇందులో యాంటి ఆక్సిడెంట్లు, పోషకాలు పుష్కలం. పుదీనా ఆకులను నమలడం వల్ల.. దంతాల పసుపు రంగు తగ్గుతుంది. పళ్లకు కొత్త మెరుపు వస్తుంది. రోజుకు ఒకట్రెండు నమిలినా.. దీర్ఘకాలంలో మంచి ఫలితం కనిపిస్తుంది. □

# ప్రైమరీ కాంప్లెక్స్-2

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**పోస్ట్ ప్రైమరీ కాంప్లెక్స్ : బవల్:** చిన్న ఒక అల్సర్ పెద్ద ప్రేగు చివరి భాగమైన ఇలియంలో వస్తుంది. మిసెంట్రిక్ లింప్ గ్రంథులు పెరుగుతాయి. రక్తం లేదా లింఫాటిక్స్ ద్వారా వ్యాపించినపుడు ట్యూబర్క్యులస్ పెరిటోనైటిస్ వస్తుంది.

**ట్యూబర్క్యులస్ మెసాజెటిస్ :** మిలియరీ టి.బి. ఉన్నప్పుడు మెదడు పొరలకు వచ్చే అవకాశముంది. ట్యూబర్క్యులోమా ఆఫ్ బ్రెయిన్ – ఒకటి లేదా రెండు కాని ఉండి మెల్లగా సైజ్ పెరుగుతుంది. **బోన్ టి.బి** – పిల్లల్లో రక్తం ద్వారా ఎముకలకి వ్యాపిస్తుంది. జాయింట్‌లోని సైనోవిల్ మైంబ్రేన్స్‌కు ఇన్ఫెక్షన్ చేరడం వల్ల జాయింట్స్ వంగకుండా నిల్కొనిపోతాయి.

**జెనిటోయూరినరీ టి.బి:** రక్తం ద్వారా ఇన్ఫెక్షన్‌కిడ్నీలోని గ్లోమరులైకి చేరి చిన్న కేవటీలు ఏర్పడతాయి. ఇవి యూరేటర్, మూత్రాశయంలో కూడా ఏర్పడుతాయి.

**వ్యాధి లక్షణాలు :** చాలామందిలో ఎటువంటి వ్యాధి లక్షణాలుండవు. వేరే పరీక్షలు చేసేటప్పుడు ఇది బైటపడుతుంది. సాధారణంగా ఇన్ఫెక్షన్ సోకిన 2–10వారాలకి ఇన్ఫెక్షన్ బైటపడుతుంది. పిల్లల్లో జ్వరం, బరువు తగ్గడం, పెరుగుదల లోపం ఉంటుంది. దీన్నే వెసింగ్ డిసీజ్ అంటారు. దగ్గు, చలి లింఫ్ గ్రంథుల వాపు, కఫంలో రక్తం పడడం, అలసట, నీరసం, ఆకలి తగ్గడం, రాత్రిళ్ళు అధిక చెమటలు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్ వంటి లక్షణాలుంటాయి. కొందరిలో ఎక్స్ట్రా పల్మోనరీ ట్యూబర్క్యులోసిస్ ఉంటుంది. గొంతు దగ్గర సర్వైకల్ లింఫ్‌నోడ్స్ ఉబ్బి ఉంటాయి.

**రిస్క్‌ఫ్యాక్టర్స్:** హెచ్‌ఐవి. డయాబెటిస్, కార్టికో స్టిరియడ్స్, కీమోథెరపీ మెడిసినన్న వాడేవారు జనసమర్థ్యం ఉన్న ప్రాంతాలు అపరిశుభ్రత, గాలి, వెలుతురు లేని ఇండ్లల్లో నివశించడం, వృత్తిపనివారు పోషకాహార లోపం, స్మోకింగ్, ఆల్కహాల్ అలవాట్లున్న వారిలో విదేశాల నుండి వచ్చినవారు, అనాథలు, క్షయ రోగులతో సన్నిహితంఆ ఉండేవారికి, నిరాశ్ర యులైన వారికి, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో రిస్క్ ఎక్కువ. **కాంప్లికేషన్స్ :** అక్యూట్ మలియరీ టి.బి. ఎటలెక్టసిస్, బ్రాంకేసిస్, మెనింజైటిస్, క్రానిక్ ఇన్ఫెక్షన్స్, లింఫ్‌నోడ్స్ వాపు, ప్లూరసీ, వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. **వ్యాధి నిర్ధారణ :** ఎక్స్ రేలో మంచి బిందువుల3ల్లగా ఇన్ఫెక్షన్ ఉంటుంది. రక్తపరీక్షలు, చర్మ పరీక్షలు, సిటి స్కాన్, లింప్‌నోడ్ బయాప్సీ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు. **చికిత్స :** సరైన ట్రీట్‌మెంట్ తీసుకోక పోతే టి.బి. మెనింజై టిస్ వస్తుంది. పుట్టిన 4–12 వారాల తర్వాత తల్లికి టి.బి. ఉన్నప్పుడు వస్తుంది.కాని పుట్టుకతో రాదు. అరుదుగా వస్తుంది. ఇది ప్రొగెసివ్ కండీషన్ అని చెప్పవచ్చు.

**హోమియో చికిత్స లెకో పోడియం:** ఛాతీభాగం ఎండినట్లు ఉండి ఆకలి ఉండదు. పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో సాయంత్రం దగ్గు ఎక్కువైన వారికిది మంచిది.

**శాంబూకస్:** ఊపిరి ఆడకుండ వచ్చే దగ్గు వల్ల పిల్లలు ఉక్కిరి బిక్కిరి అయి ఆకస్మి కంగా లేచి కూర్చుం టారు. రాత్రిళ్ళు నిస్త్రాణ కలిగంచే చెమటలున్న వారికి మంచి మందు. **స్పాంజియా :** జలుబుతో వచ్చే ఉబ్బ సందగ్గు, మాంస గ్రంధుల వాపు ఉండే క్షయవ్యాధి తత్వం ఉన్న పిల్లలకిది మంచి మందు.

**డ్రోసిరా :** ప్రైమరీ కాంప్లెక్స్ ఉన్న వారిలో లింఫ్ నరగంథులవాపు దగ్గు ఉండి తిన్న ఆహారం వాంతి అయ్యే వారికిది మంచి మందు ఇవేగాక బేసిలినమ్, పల్సటిల్లా, కాలీకార్బ్, సైలీ షియా ఫాసర్పరస్ మందు ల్ని వైద్య పర్యవేక్షణలో లక్షణాల్ని బట్టి వాడుకోవచ్చు. □



# సూప్‌లతో ఫ్లూ తగ్గుతుందా?



**చలికాలంలో గొంతుకు, పొట్టకు హాయిగా ఉంటుందని చాలామంది సూప్‌లను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. అయితే వేడివేడిగా కడుపులోకి జారే ఈ సూప్‌లు ఆరోగ్యానికి ఏమైనా మేలు చేస్తాయంటారా? అసలు సూప్‌లో ఏముంటుంది?**

చలికాలంలో సూప్‌లు తాగడం అన్నది కేవలం హాయినిచ్చే అంశమే కాదు, ఆరోగ్యాన్నీ అందిస్తుంది. వాతావరణం చల్లగా ఉండే ఈ సమయంలో జీవక్రియ మందగించి పెద్దగా ఆకలివేయదు. అలాంటప్పుడు సూప్ తాగడం ద్వారా సులభంగా పొట్ట నిండటంతోపాటు ఆకలి కూడా పెరుగుతుంది. దీనివల్ల మరింత ఆహారాన్ని తీసుకోగలం. వేడి వేడిగా ద్రవ రూపంలో ఉండే ఈ సూప్‌లు జీర్ణ వ్యవస్థను చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. అంతేకాదు, రకరకాల కూరగాయలతో చేసే ఈ ద్రవాలలో పీచులు ఎక్కువ. తిన్నది బాగా అరిగేందుకు, విసర్జక వ్యవస్థ పనితీరు మెరుగుపడేందుకు ఇవి సాయపడతాయి. విభిన్న రకాల ఆకుకూరలు, కూరగాయల మిశ్రమంగా తయారయ్యే సూప్‌లలో ప్రొటీన్, విటమిన్‌సి, డి, జింక్, బీటా కెరాటిన్‌లాంటి పోషకాలెన్నో ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శ్లేష్మం అధికంగా ఏర్పడకుండా సాయపడతాయి. జలుబులాంటి ఫ్లూలు అధికంగా వచ్చే సమయంలో వివిధ విటమిన్లు, మినరళ్లు, సూక్ష్మ పోషకాల సమాహారం అయిన సూప్‌లు తాగడం వల్ల వాటి నుంచి రక్షణ పొందొచ్చు. బోన్ బ్రాత్ ఆధారిత సూప్‌లు తాగడం వల్ల ఎముకలకు బలాన్నిచ్చే కాల్షియం, మెగ్నీషియంలాంటి ఖనిజ లవణాలు లభిస్తాయి. అలాగే సూప్‌లకు పనీర్, సోయాబీన్, శనగలు, పెసర్లు లాంటివి జోడించడం వల్ల అందులో ప్రొటీన్ కూడా చేరుతుంది. దీంతో ఇది శరీరానికి మరింత బలమైన ఆహారంగా మారుతుంది. ఆరోగ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి సూప్‌లు మంచి ఎంపిక. మొత్తంగా, చలికాలానికి సూప్‌లు ఆరోగ్యపు దుప్పటి లాంటివి. □

# హనుమ మంత్రం




ఇంద్రియాలను జయించినవాడు, బుద్ధి కుశలుడు, గొప్ప పరాక్రమవంతుడు, ప్రభుభక్తి పరాయణుడు.. ఇలా హనుమంతుడిని ఎంత ప్రశంసించినా తక్కువే దేవతా మూర్తుల్లో సర్వశక్తులకు సంకేతం అంజనీ పుత్రుడు, కార్య సాధకుడైన హనుమను భక్తితో ఆరాధిస్తే, ప్రతి పని సులభమవుతుంది. ఒక్కో దేవతా మూర్తి ఒక్కోదానికి ప్రసన్నుడవుతాడు. హనుమ అత్యంత త్వరగా ప్రసన్నమయ్యేది ప్రదక్షిణతోనే. భక్తితో ఆయనకు ప్రదక్షిణలు చేస్తే, అనుకున్న కార్యం సిద్ధించడానికి అభయమిస్తారు."సాధారణంగా ఆంజనేయ స్వామిని మంగళవారం ఆరాధిస్తారు. అయితే, అత్యంత పవిత్రమైన స్వామివారికి ప్రదక్షిణ చేస్తే ఎన్నో రెట్ల ఫలాన్ని ఇస్తుంది. పవనసుతుడికి ఏవిధంగా ప్రదక్షిణ చేయాలో పరాశరసంహిత వివరిస్తోంది. హనుమ ఆలయానికి వెళ్లి భక్తితో, 108 ప్రదక్షిణలు చేస్తే స్వామివారి అనుగ్రహానికి పెద్దపీట వేస్తారు. హనుమాన్ ప్రదక్షిణ చేసేటప్పుడు కొన్ని నియమాలను గుర్తు పెట్టుకోవాలి. ప్రదక్షిణ సమయం లో ఇతరులతో మాట్లాడకూడదు. మనసు నిండా భక్తితో ఆలయం చుట్టూ నెమ్మదిగా తిరుగుతూ చేయాలి. ప్రదక్షిణ చేసేటప్పుడు వేటితో పడితే వాటితో లెక్క పెట్టకూడదు. చాలా మంది పెన్నూ పేపర్, మిరియాలు, ఇతర ధాన్యపు గింజలను ఉపయోగిస్తారు. అవన్నీ నిషిద్ధం. ప్రదక్షిణలు చేసేటప్పుడు ముఖ్యంగా పూలతోనే వాటిని లెక్కించాలి. అందుకు ముందుగానే 108 పూలను లెక్కించి విడిగా పెట్టుకుని తీసుకెళ్లాలి. పూజ కార్యక్రమాల్లో ఉపయోగించే వక్కలను కూడా ప్రదక్షిణ లెక్కకు వాడటం శ్రేష్ఠం. హనుమ ఆలయానికి వెళ్లి స్వామివారికి అభిముఖంగా ధ్వజస్తంభం వద్ద నిలబడి నమస్కరించి...

**ఆంజనేయం మహావీరం బ్రహ్మవిష్ణు శివాత్మకమ్ !**
**తరుణార్క ప్రభం శాన్తం రామదూతం నమామ్యహమ్ !!**

అంటూ శ్లోకం చదువుతూ తిరిగి ధ్వజస్తంభం దగ్గరకు చేరుకోగానే పువ్వు/వక్కను వేరొక పాత్రలోకి వేయాలి. అలా 108, 54, 27, 11, 5, 3 మన శరీరం సహకరించిన మేరకు ప్రదక్షిణ చేయాలి. మూడు కూడా చేయలేని వారు ఒక మారు శ్లోకం చదువుతూ ప్రదక్షిణ చేయవచ్చు. మంగళవారాలు, ఇతర పర్వదినాలలో చేసే ప్రదక్షిణతో , హనుమజ్జయంతి రోజున చేసే ప్రదక్షిణ ఎన్నో రెట్ల ఫలితం ఇస్తుందని పెద్దల మాట. □

ఆధ్యాత్మికం

# మష్రూమ్ టోస్ట్



**కావలసిన పదార్థాలు**

మష్రూమ్స్ (పుట్టగొడుగులు): ఒక కప్పు, బ్రెడ్ స్లైసెస్: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి, క్యాప్సికమ్: ఒకటి, వెన్న: అర కప్పు, క్రీమ్ చీజ్: అర కప్పు, మిరియాల పొడి: అర టీస్పూన్, ఉప్పు: తగినంత, వెల్లుల్లి రెబ్బలు: నాలుగు.

**తయారీ విధానం** మష్రూమ్స్‌ను ముక్కలుగా చేసుకోవాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి ఒక టేబుల్ స్పూన్ వెన్న వేసి వేడయ్యాక సన్నగా తరిగిన వెల్లుల్లి, మష్రూమ్ ముక్కలు, క్యాప్సికమ్, ఉల్లిగడ్డ ముక్కలు వేసి వేయించాలి. అన్నీ బాగా వేగాక మిరియాల పొడి, ఉప్పు వేసి మరో రెండు నిమిషాలు వేయించి దించేయాలి. బ్రెడ్ స్లైస్‌పై క్రీమ్ చీజ్ రాసి మష్రూమ్ మిశ్రమం పరిచి పైనుంచి మరో స్లైస్ ఉంచాలి. స్టవ్‌మీద పాన్‌పెట్టి, అప్పటికే తయారు చేసి పెట్టుకున్న బ్రెడ్ స్లైసెస్‌ను రెండువైపులా వెన్న వేసి కాల్చుకుంటే మష్రూమ్ టోస్ట్ రెడీ. □

# రంజీలో స్టార్ క్రికెటర్లు ఫెయిల్

## సింగిల్ డిజిట్‌కే రోహిత్, గిల్, జైస్వాల్ ఔట్

### 10 పరుగులు చేయలేక చేతులెత్తేసిన ప్లేయర్లు



**న్యూఢిల్లీ:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, రిషబ్ పంత్, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, అయ్యర్ వీళ్లంతా టీమిండియాలో స్టార్ ప్లేయర్లు. భారత జట్టులో అందరూ బ్యాటింగ్‌లో సూపర్ స్టార్లే. పేరుకే స్టార్ ప్లేయర్లు కానీ రంజీ ట్రోఫీలో నిరూపించుకోవడంలో మాత్రం ఈ దిగ్గజాలంతా ఘోరంగా విఫలమయ్యారు. ఈ నెల 23 నుంచి ప్రారంభమై రంజీ ట్రోఫీ తొలి ఇన్నింగ్స్‌లో ఈ స్టార్‌లు కేవలం 10 పరుగుల మార్క్‌ను దాటలేక పెవిలియన్ బాట పట్టారు. ముంబై తరపున రంజీ ట్రోఫీ మ్యాచ్ ఆడేందుకు రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ వచ్చారు. రిషబ్ పంత్ ఢిల్లీ జట్టులో సభ్యుడు. కాగా, శుభ్‌మన్ గిల్ పంజాబ్ జట్టుతో రంజీ మ్యాచ్ ఆడుతున్నారు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్ తో మరోసారి నిరాశపరిచాడు. 10 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీలో ముంబయి తరపున ఆడుతున్న రోహిత్ కేవలం మూడు పరుగులే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ ఆరంభం నుంచే జమ్ముకశ్మీర్ బౌలర్లను ఎదుర్కొవడానికి ఇబ్బంది పడ్డాడు. దీంతో 19 బంతులు ఎదుర్కొని 3 పరుగులకే ఔట్ అయ్యాడు. గతేడాది రెడ్ బాల్ క్రికెట్‌లో రోహిత్ దారుణంగా విఫలమయ్యాడు. గత 15 టెస్టు ఇన్నింగ్స్‌ల్లో 10.93 సగటుతో 164 పరుగులు మాత్రమే చేశాడు. బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌ల్లో పేలవ ఫామ్ కనబరిచాడు. దీంతో తిరిగి ఫామ్‌ను అందుకునేందుకు దేశవాళీ క్రికెట్ వైపు మొగ్గు చూపాడు. దాదాపు 10 ఏళ్ల (3,365 రోజులు) తర్వాత ఈ రంజీ మ్యాచ్‌లో రోహిత్ ఆడుతున్నాడు. ఓపెనర్‌గా బ్యాటింగ్ దిగిన రోహిత్ శర్మ 19 బాల్స్ ఎదుర్కొని కేవలం 3పరుగులు మాత్రమే చేసి ఔట్ అయ్యాడు. ఇక పంజాబ్ తరపున రంజీ ఆడేందుకు వచ్చిన శుభ్‌మన్ గిల్ ఈ జట్టుకు కెప్టెన్‌గాకూడా వ్యవహరించాడు. కర్ణాటకపై జట్టుకు శుభారంభం అందించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ, అలా చేయడంలో విఫలమయ్యాడు. 10 పరుగులు కూడా రాలేదు. 8 బంతులు ఎదుర్కొన్న అతను 4 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇక రిషబ్ పంత్ పరిస్థితి గిల్ కంటే దారుణంగా ఉంది. ఢిల్లీ తరపున వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడిన పంత్ సౌరాష్ట్రపై ఘోరంగా విఫలమయ్యాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో అతను 10 బంతులు ఎదుర్కొన్నాడు. కానీ ఇందులో 10 పరుగులు చేయలేకపోయాడు. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ పంత్ 1 పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరుకున్నాడు. కాగా ఓపెనర్‌గా వచ్చిన యశస్వీ జైస్వాల్ మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో 5 మ్యాచ్‌ల్లో 43 సగటుతో 391 పరుగులు స్కోర్ చేశాడు. అందులో ఒక సెంచరీ, 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే జమ్ముకశ్మీర్ పైనా జైస్వాల్‌కు మంచి రికార్డులు ఉన్నాయి. కానీ, కానీ, అతను కూడా 10 పరుగుల మార్క్‌ను దాటలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో జైస్వాల్ 8 బంతుల్లో 5 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. టీమిండియా మరో స్టార్ ఆటగాడు శ్రేయాస్ అయ్యర్ కూడా ముంబై నుంచి ఆడుతున్నాడు. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో అతను ప్రత్యేక ప్రదర్శన ఏమీ చేయలేదు. 10 పరుగుల పరిమితిని దాటినందున శ్రేయాస్ మిగతా వారి కంటే భిన్నంగా ఉన్నాడు. 11 పరుగుల వద్ద శ్రేయాస్ అయ్యర్ ఔటయ్యాడు.



# మహిళల టోర్నీలో సహజ సంచలనం

## ప్రపంచ 134వ ర్యాంకర్‌పై విజయం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటిఎఫ్) డబ్ల్యూ 100 మహిళల టోర్నమెంట్లో భారత్ రెండో ర్యాంకర్, హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజ సంచలనం సృష్టిం చింది. మహిళల టోర్నమెంట్ సింగిల్స్‌లో రెండో రౌండ్‌లో ప్రపంచ 315వ ర్యాంకర్ సహజ 6-1, 3-6, 6-1తో ప్రపంచ 134వ ర్యాంకర్, నాలుగో సీడ్, రష్యాకు చెందిన మరియా తిమోఫీవాను బోల్తా కొట్టించి క్వార్టర్ ఫైనల్లోకి ప్రవే ప్రశించింది. రెండు గంటల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరు సార్లు బ్రేక్ చేసి, తన సర్వీస్‌ను నాలుగు సార్లు కోల్పోయింది. క్వార్టర్ ఫైనల్లో ఎనిమిదో సీడ్ చెక్ రిపబ్లిక్ సారా బెజ్లెక్‌తో సహజ తలపడుతుంది. మరోవైపు భారత నంబర్వన్ అంకిత రైనా పోరాటం ముగిసింది. రెండో రౌండ్‌లో అంకిత 1-6, 3-6తో జర్మనీకి చెందిన తాత్యానా మరియా చేతిలో ఓడిపోయింది.

# ఫైనల్స్‌కు సబలెంకా, కీస్

## ఆస్ట్రేలియన్ మహిళల సింగిల్స్ టైటిల్ పోరుకు అర్హత



**న్యూఢిల్లీ:** హ్యాట్రిక్ ఘనత సాధించేందుకు సబలెంకా, కెరీర్లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ సొంతం చేసుకునేందుకు మాడిసన్ కీస్ ఒక్క విజయం దూరంలో నిలిచారు. టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో బెలారస్ స్టార్ సబలెంకా వరుసగా మూడో ఏడాది ఫైనల్లోకి దూసుకెళ్లగా, అమెరికా ప్లేయర్ మాడిసన్ కీస్ తొలిసారి టైటిల్ పోరుకు అర్హత పొందింది. మెల్‌బోర్న్‌లో జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్స్‌లో టాప్ సీడ్ సబలెంకా 6-4, 6-2తో 11వ సీడ్, స్పెయిన్‌కు చెందిన పౌలా బదోసా పైనెగ్గగా, 19వ సీడ్ మాడిసన్ కీస్ 5-7, 6-1, 7-6 (10/8)తో రెండో సీడ్, ఐదు సార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్, పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ ను బోల్తా కొట్టించింది. ఇక ఈ నెల 25న ఫైనల్లో సబలెంకా, కీస్ అమీతుమీ తేల్చుకుంటారు. కాగా 2023, 2024లలో ఆస్ట్రేలియన్ ఓపెన్ చాంపియన్‌గా నిలిచిన సబలెంకాకు సెమీఫైనల్లో తన ప్రత్యర్థి బదోసా నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. 86 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సబలెంకా 32 విన్నర్స్ కొట్టి, బదోసా సర్వీస్‌ను నాలుగుసార్లు బ్రేక్ చేసింది. మరోవైపు బదోసా నాలుగు ఏస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. 15 అనవసర తప్పిదాలు చేసిన ఈ స్పెయిన్ ప్లేయర్ కేవలం ఒకసారి మాత్రమే సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసింది. స్వియాటెక్‌తో గంటల 35 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో కీస్ నిర్ణాయక మూడో సెట్‌లోని 12వ గేమ్‌లో మ్యాచ్ పాయింట్ కాపాడుకుంది. 6-5తో ఆధిక్యంలో నిలిచిన స్వియాటెక్ తన సర్వీస్‌లో 40-30తో విజయం అంచుల్లో నిలిచింది. అయితే స్వియాటెక్ వరుసగా మూడు తప్పిదాలు చేసి తన సర్వీస్‌ను కోల్పోయింది. దాంతో స్కోరు 6-6తో సమమైంది. ఫలితంగా విజేతను నిర్ణయించేందుకు ట్రైబ్రేక్ అనివార్యమైంది. తొలుత 10 పాయింట్లు సాధించిన వారికి విజయం ఖరారయ్యే ఆఖరి సెట్ ట్రైబ్రేక్‌లో రెండు సార్లు స్వియాటెక్ 5-3తో, 7-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ కీస్ పట్టుదల కోల్పోకుండా పోరాడి చివరకు 10-8తో ట్రైబ్రేక్‌లో నెగ్గి సెట్‌తో పాటు, మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. 2017లో యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ చేరి రన్నరప్‌గా నిలిచిన కీస్, రెండో గ్రాండ్‌స్లామ్ అవకాశంలోనైనా విజేతగా నిలుస్తుందో లేదో వేచి చూడాలి.



# ఇండొనేసియా మాస్టర్స్‌లో.. ముగిసిన భారత్ పోరు

## లక్ష్యసేన్, సాత్విక్, చిరాగ్ ఓటమి

**న్యూఢిల్లీ:** గత కొంతకాలంగా అంతర్జాతీయ వేదికలపై నిరాశపరుస్తున్న భారత షట్లర్లు మరోసారి తమ వైఫల్య ప్రదర్శనను కొనసాగించారు. ఇండోనేషియా మాస్టర్స్‌లో లక్ష్యసేన్‌తో పాటు సాత్విక్‌చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌లోనే ఓడటంతో ఈ టోర్నీలో భారత పోరాటం ముగిసింది. పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం 20-22, 21-23తో క్రెడెన్‌డెకపోల్ చేతిలో ఓడింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో క్వార్టర్స్ చేరిన తనీషాధ్రువ్ జంట 21-18, 15-21, 19-21తో పాంగ్ రొన్ హోసు యిన్ చెంగ్ చేతిలో చిత్తైంది. సింగిల్స్‌లో లక్ష్యసేన్ 16-21, 21-12, 21-13తో జపాన్‌కు చెందిన నిషిమొటో చేతిలో పరాభవం పాలయ్యాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషాపొన్నప్ప 21-13, 22-24, 18-21తో మలేషియాకు చెందిన పీ కీ గొమె జింగ్ ద్వయానికి తలవంచింది.

# భారత్ నంబర్ వన్‌గా గుకేశ్



**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) క్లాసికల్ ఫార్మాట్ లైవ్ ర్యాంకింగ్స్‌లో భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ ఒక స్థానం మెరుగుపర్చుకున్నాడు. తాజాగా లైవ్ ర్యాంకింగ్స్‌లో గుకేశ్ 2784 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకొని భారత నంబర్ వన్‌గా అవతరించాడు. కొన్నాళ్లుగా నాలుగో ర్యాంక్‌లో నిలిచి, భారత నంబర్ వన్‌గా ఉన్న తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేశి అర్జున్ 2779.5 రేటింగ్ పాయింట్లతో ఐదో స్థానానికి పడిపోయాడు. ప్రస్తుతం నెదర్లాండ్స్‌లో జరుగుతున్న టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నీలో గుకేశ్, అర్జున్, ప్రజ్ఞానంద పోటీపడుతున్నారు. ఐదో రౌండ్ తర్వాత ప్రజ్ఞానంద నాలుగు పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో కొనసాగుతుండగా, 3.5 పాయింట్లతో గుకేశ్ రెండోస్థానంలో ఉన్నాడు. 14 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 13 రౌండ్ల పాటు జరుగుతున్న ఈ టోర్నీలో అర్జున్ ఒక పాయింట్‌తో 13వ స్థానంలో ఉన్నాడు.

**వాణిజ్యం**

# జామ్ నగర్‌లో అతిపెద్ద డేటా సెంటర్

**న్యూఢిల్లీ, జనవరి 24:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను భారత్‌లో నిర్మించాలని చూస్తున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో దీన్ని ఏర్పాటు చేయాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కోసం ఎన్విడియా నుంచి అధునాతన ఎఐ చిప్‌లను కొనుగోలు చేయనుంది. ఈ డేటా సెంటర్ మూడు గిగావాట్స్ సామర్థ్యంతో ఏర్పాటు కావచ్చని అంచనాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా టెక్ దిగ్గజ సంస్థలైన మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, ఎఐ సేవల కోసం డేటా సెంటర్ సామర్థ్యాలను విస్తరించాలని చూస్తున్నాయి. దీని కోసం భారీగా ఖర్చు చేస్తున్నాయి. తాజాగా ఓపెన్ ఎఐ, సాఫ్ట్‌బ్యాంకు, ఒరాకిల్ సంయుక్తంగా ఓ భారీ కృత్రిమ మేధ ప్రాజెక్టుకు సిద్ధమైన సంగతి విదితమే. స్టార్‌గేట్ ప్రాజెక్ట్ కోసం 500 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టే ప్రణాళికలను కూడా ప్రకటించాయి. ఈ పరిమాణాల నేపథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని అంబానీ చూస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీని నిర్మాణ పనులు అనుకున్నట్లే ముందుకు సాగితే, ప్రస్తుతం ఈ విభాగంలో భారత్ సామర్థ్యాలు పెరుగుతాయి. దేశంలో మొత్తం సామర్థ్యం గిగావాట్ కంటే తక్కువే ఉంది. కొత్త ప్రాజెక్ట్‌తో ఇది మూడింతలు పెరగ వచ్చు. ఇది దేశానికి ప్రధాన మైలురాయి గా మారుతుంది. భారత్‌లో కృత్రిమ మేధ కంపూనయటింగ్ మౌలిక వసతులతో పాటు ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయడం కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్,ఎన్విడియా గతేడాది అక్టోబర్‌లో చర్చలు జరిపాయి. ఇందుకోసం భారీ స్థాయిలో పెట్టుబడులు పెడతామని స్పష్టం చేశాయి. భారత్‌లో ప్రతిఒక్కరికీ ఎఐని అందుబాటులోకి తీసుకు రావడమే తన లక్ష్యమని అంబానీ నాడు తెలిపారు. ఇప్పటికే రిలయన్స్ చమురు శుద్ధి, పెట్రోకెమికల్ కార్యకలాపాలకు వేదికగా ఉన్న జామ్‌నగర్ తాజాగా పునరు త్పాదక ఇంధనం, ఎఐ రంగంలో కీలక పాత్ర పోషించ నుంది.



# 90 గంటలు పనికి టిసిఎస్ సిఇఒ మద్దతు

**ముంబై, జనవరి 24:** సాధారణంగా చాలా విదేశాల్లో రోజుకు 9 గంటలు, వారానికి 5 రోజులు పని పద్ధతిని పాటిస్తున్నారు. ఇక మన దేశంలో రోజూ 8 గంటలు, వారానికి 6 రోజుల వర్క్ కల్చర్ ఉంది. మన దేశంలోని పలు ఐటి సంస్థలు విదేశీ వర్క్ విధానాన్ని పాటిస్తున్న విషయం విదితమే. అయితే ఇటీవల దేశంలోని యువత పని గంటలపై విస్తృతంగా చర్చ నడుస్తుంది. వారానికి 70 గంటలు పనిచేయాలని ఓ పెద్దాయన అంటే, వారానికి 90 గంటలు పని చేయాలని ఇంకొకరు అంటున్నారు. అయితే దేశంలోని దిగ్గజ కంపెనీల అధినేతలే ఈ విధమైన వ్యాఖ్యలు చేయడం యువతలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తుంది. భారతీయ యువత వారానికి 70 గంటలు పని చేయాలని, అప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ వ్యాఖ్యలు కాస్తా దేశవ్యాప్తంగా పెద్ద ప్రకంపనలే సృష్టించాయి. అయితే ఈ వివాదం ముగిసిపోక ముందే, దేశంలోని మరో దిగ్గజ సంస్థ ఎల్అండ్‌టి చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 70 కాదు 90 గంటలు పనిచేయాలని, ఆదివారాలు కూడా పనిచేయాలంటూ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్నే రేపాయి. అంతేకాకుండా ఇంట్లో కూర్చుని భార్యను ఎంత సేపు చూస్తారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివిధ వర్గాల నుంచి విమర్శలు రాగా, మరో వైపు కొందరు ఇండస్ట్రీ లీడర్లు సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. తాజాగా టిసిఎస్ సిఇఒ క్రితివాసన్ కూడా ఈ అంశంపై సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలను సమర్థిస్తూ తన అభిప్రాయాన్ని తెలియ చేశాడు. పని నీతిపై సుబ్రహ్మణ్యన్ వంటి అనుభవజ్ఞుల వ్యాఖ్యల 'స్పిరిట్'ని అర్థం చేసుకోవాలని అన్నారు. సుదీర్ఘ పని గంటల సూచనలను సంద ర్భోచితంగా తీసుకోవద్దని, ఇక్కడ ఎన్ని గంటలు పనిచేస్తున్నామనే విషయం తక్కువ ప్రాముఖ్యతను కలిగి ఉన్న అంశంగా ఆయన పేర్కొన్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిసాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్ల మద్దతు, గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో సూచీలు రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. చివర్లో అమ్మకాలు కొనసాగడంతో సూచీలు ఈ వారాన్ని నష్టాలో ముగించాయి. దీంతో రెండు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. చివరికి సెన్సెక్స్ 329.92 పాయింట్లు నష్టపోయి 76,190.46పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 113.15 పాయింట్లు నష్టపోయి 23,092.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.22పైసలు లాభపడి రూ.86.22 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, జొమాటో, టాటా మోటార్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్‌యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 78.60 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2780.70 డాలర్ల వద్ద కొనసాగింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.